ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు

# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

## OFFICIAL REPORT

మంగళవారం, సెప్టెంబర్ 18, 2001

11శా. స. 5 స. వాల్యూం -- I నంబరు -- 5

శకసంవత్సరము - 1923, భాద్ర -27

***TUESDAY, THE 18th SEPTEMBER, 2001***

11 L.A. 5 S. VOL-- I No. 5
**27 - BHADRA , 1923 - S.E.**

#

శాసనసభ సచివాలయము
పబ్లిక్ గార్డెన్స్
హైదరాబాదు - 500 004.

**LEGISLATURE SECRETARIAT**
PUBLIC GARDENS
**HYDERABAD**
500 004.

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | ః | శ్రీమతి కె. ప్రతిభా భారతి |
| ఉప సభాపతి | ః | |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | ః | శ్రీ ఎం .వి. కృష్ణారావు |
| | | శ్రీమతి బి. శోభానాగిరెడ్డి |
| | | శ్రీ పి. రాములు |
| | | శ్రీ సి. ముత్యంరెడ్డి |
| | | శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ |
| | | డా.ఆర్. రవీంద్రనాథ్ రెడ్డి |
| కార్యదర్శి | ః | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| సంయుక్త కార్యదర్శులు | ః | శ్రీ టి.వి. సత్యనారాయణ |
| | | శ్రీ ఎస్. వి. రామిరెడ్డి |
| ఉప కార్యదర్శులు | ః | శ్రీమతి వి. జయకుమారి |
| | | శ్రీ పి.కాశిరాజు |
| సహాయ కార్యదర్శులు | ః | శ్రీ కె. హరినారాయణ రావు |
| | | శ్రీ పి. వెంకటరామారావు |
| | | శ్రీ ఎం .ఎ.సిద్దిఖీ |
| | | శ్రీ ఎస్.ఆర్.సి. నర్సరాజు |
| | | శ్రీ బి. పద్మారెడ్డి |
| | | శ్రీ మహమ్మద్ దావూద్ అలీ |
| | | శ్రీ జి. ఎస్. గోపాలకృష్ణ |
| చీఫ్ రిపోర్టర్ | ః | శ్రీ ఎస్. రాజ సదారామ్ |

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
# అధికార నివేదిక

## ( ఐదవ సమావేశము : ఐదవ రోజు )
## మంగళవారము, సెప్టెంబర్ 18, 2001
## సభ ఉ. 8 గం.30 ని. లకు ప్రారంభమైనది
## ( గౌ. సభాపతి అధ్యక్షస్థానములో వున్నారు )

### విషయ సూచిక


1. సభా కార్య క్రమము
2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు
3. స్వల్ప వ్యవధి ప్రశ్నలు
4. సెలెక్ట్ కమిటీ నివేదిక సమర్పణకై గడువు పొడిగించుటకు ప్రతిపాదన

5. ప్రభుత్వ బిల్లులు

1. 2001, ఆంధ్రప్రదేశ్ పురపాలక శాసనాల(నాల్గవ సవరణ) బిల్లు
2. 2001, ఆంధ్రప్రదేశ్ స్థానిక ప్రాంతములోకి సరుకుల ప్రవేశంపై పన్ను బిల్లు
3. 2001, ఆంధ్రప్రదేశ్ విలాసాలపై పన్ను (సవరణ) బిల్లు
4. 2001, ఆంధ్రప్రదేశ్ అమ్మకం పన్ను (వివాదాల పరిష్కారం) బిల్లు
5. 2001, ఆంధ్రప్రదేశ్ పంచాయతీ రాజ్ (సవరణ) బిల్లు

(ప్రవేశ పెట్టబడినవి)

6. జీరో అవర్

7. అర్జీల సమర్పణ

8. లఘుచర్చ

హైదరాబాదు మరియు సికిందరాబాదు జంటనగరాలకు త్రాగునీటి సరఫరా గురించి

-------

## సభా కార్యక్రమము

శ్రీ డి . నాగేందర్ (ఆసిఫ్‌నగర్) : అధ్యక్షా, కాకర్ల సుబ్బారావు .....

శ్రీ ఎన్.రఘువీరారెడ్డి (మడకశిర) : నిమ్స్‌ను ముంచేస్తున్నారు. ....

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి (మలక్‌పేట) : అధ్యక్షా, ఆరో తారీఖున సెంట్రల్ కోర్టు హోటల్‌లో సైంటిస్టులు విషాహారం తిని హాస్పిటల్‌లో పడ్డారు. ఐఎస్ఐ ఏజెంట్లు, దేశ ద్రోహులు కొంత మంది మన సైంటిస్టులను చంపడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. ఇది చాల ఇంపార్టెటెంట్ ఇష్యూ . దీనిని వెంటనే చర్చకు చేపట్టాలని చెప్పి మేము వాయిదా తీర్మానం ఇచ్చాం . కాబట్టి వెంటనే దానిని టేకప్ చేయాలని మనవి చేస్తున్నాను. ఎందుకంటే ఈ రోజు ప్రపంచంలో చూస్తున్నాం ఉగ్రవాదులు ఏ రకంగా చేస్తున్నారో .

ఇంతవరకు ప్రభుత్వం నుండి ఎటువంటి స్పందన లేదు. దీని వెనుక ఎవరు ఉన్నారో తెలుసుకోవలసిన అవసరం ఉంది. ఇందులో కాన్సపరసీ ఉంది. బాధ్యులైన వారిపై ఇంతవరకు ఎందుకు మీరు చర్య తీసుకోలేదు. ఈ రోజున సైంటిస్టులకు రక్షణ లేకుండా పోయింది, మనుష్యులకు రక్షణ లేకుండా పోయింది. ఇందులో విదేశీ శక్తుల హస్తం ఉంది.

శ్రీ డి .నాగేందర్ : నిమ్స్‌లో కోట్లాది రూపాయాల దుర్వినియోగం జరిగింది.

SRI K.R.SURESH REDDY (Balkonda) : Lakhs and crores of rupees are being misused.

శ్రీ ఎన్.రఘువీరారెడ్డి : శవాల మీద పడి డబ్బు ఏరుకుంటున్నారు. కోట్లాది రూపాయలు దుర్వినియోగం అయింది. రెండు అడ్జర్న్‌మెంట్ మోషన్స్ అడ్మిట్ చేయండి మేడమ్ .

MADAM SPEAKER: Adjournment Motion given notice of by Dr.Y.S.Rajasekhara Reddy and others regarding misappropriation of funds at N.I.M.S. hospital and alloting of medical shop without following regular procedures leading to huge losses to the institution and also subsequent income tax raids on these people recovering crores of rupees has been disallowed.

శ్రీ కె.ఆర్.సురేష్‌రెడ్డి : అధ్యక్షా, ఒకవైపు బైపాస్ సర్జరీలకు డబ్బులేవంటున్నారు, మరో వైపు ఈ విధంగా డబ్బును దుర్వినియోగం చేస్తున్నారు. వీ వాంట్ ఇమ్మిడియేట్ డిస్కషన్.

MADAM SPEAKER:Adjournment Motion given notice of by Sri N.Indrasena Reddy and others regarding serving poisonous food by Central Court Hotel on 6-9-2001 for about 80 scientists of various defence and research institutions resulting in their ill-health and admission into various hospitals has been disallowed.

శ్రీ ఎన్.ఇంద్రసేనారెడ్డి : అధ్యక్షా, ఇందులో ఐఎస్ఐ ఏజెంట్స్ ఉన్నారు. కాబట్టి దీని గురించి చర్చించాలి.

MADAM SPEAKER: Please come in another form. I will definitely allow.

శ్రీ ఎన్.ఇంద్రసేనారెడ్డి : ఏ ఫార్మ్‌లో రమ్మంటారో చెప్పండి

MADAM SPEAKER: Come in another form. I will allow.

శ్రీ ఎన్.రఘువీరారెడ్డి : కాకర్ల సుబ్బారావు కోట్లాది రూపాయలు మింగుతూ ఉంటే మేము చూస్తూ ఇక్కడ కూర్చోవాలా? మమ్మల్ని గురించి జనం ఏమనుకొంటారు? ఇంత జరుగుతున్నా డిస్కస్ చేయకపోతే ఎట్లా?

శ్రీ డి. నాగేందర్ : గతంలోనే నేను ఈ అంశం మీద క్వశ్చన్ వేస్తే, ఇంతవరకు రిటన్ రిప్లయ్‌ను మాకు పంపించలేదు. విద్యాధరరావుగారికి పంపిస్తే, ఆయన రిటన్ రిప్లయ్ పంపించారు. అసలు ప్రభుత్వం ఉందా లేదా?

డా. వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి : అమ్మా స్పీకర్‌గారూ, రాష్ట్రంలో ఎక్కడా డబ్బు లేదంటున్నారు కాని, ఇక్కడేమో మెడికల్ షాప్‌లో దోచుకొని తింటున్నారు.....

మేడమ్ స్పీకర్ : రాజశేఖర్‌రెడ్డిగారూ .........

Dr.Y.S.RAJASEKHAR REDDY (Pulivendla) : I am not going into the details. ఇది చాల ఇంపార్టెటెంట్ సబ్జెక్టు . అన్ని పేపర్స్‌ల్లో వచ్చింది. మీడియాలో కూడ వచ్చింది. It is an undisputable fact. మీరు ఇంకొక ఫార్మ్‌లో రమ్మంటున్నారు. మేము వస్తాం . మాకేమి అభ్యంతరం లేదు. దయచేసి ఒకటి గమనించండి. ప్రతి రోజు రెండు త్రీనాట్ ఫోర్‌లు, రెండు కాలింగ్ అటెన్షన్‌లు , రెండు షార్ట్ నోటీసు క్వశ్చన్‌లు తప్పకుండా రావాలి ఇన్ అడిషన్ టు ది క్వశ్చన్స్. ఎక్కడ వస్తున్నాయి? ఒకవేళ షార్ట్ నోటీసు క్వశ్చన్స్‌కు సంబంధించి నోటీసు ప్రాపర్‌గా ఇవ్వలేదనో, టైమ్‌లో ఇవ్వలేదనో ప్రక్కన పెడితే సరే. కాని కనీసం ప్రతి రోజు కాలింగ్ అటెన్షన్‌లు రెండు, రెండు త్రీనాట్ ఫోర్లు అయినా ఖచ్చితంగా రావలసిన అవసరం ఉంది. మీరు దయచేసి అస్యూరెన్స్ ఇవ్వండి . ఇప్పుడున్న పరిస్థితుల్లో మరో మూడు 304 లు కంటె ఎక్కువ వస్తాయని మాకు నమ్మకం లేదు. కాబట్టి దీని మీద కాలింగ్ అటెన్షన్ వస్తే బాగుంటుంది. నిన్న మీరు హౌజ్‌లో లేరు. నిన్న ఆల్‌మోస్ట్ యునానిమస్‌గా అనుకొన్నారు-- 304ను ఏ పార్టీకి అవకాశం ఇస్తే, ఆ పార్టీ వారికే మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలని.........

MADAM SPEAKER: I heard it. దయచేసి కూర్చోండి. మీరు స్యాటిస్‌ఫై కాకపోతే నేను చెపుతాను. I will let you know.

డా.వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి : ఒకవేళ ఆ రోజున చర్చ పూర్తి కాకపోతే, మధ్యాహ్నం ఒకటిన్నర వరకు హౌజ్‌ను నడిపి, ఆ తరువాత లంచ్ బ్రేక్ ఇచ్చి, తిరిగి రెండున్నరకు కూర్చోందాం . నిమ్స్ గురించి we will come under calling attention. కాలింగ్ అటెన్షన్ చర్చకు రావాలి కదా !

మేడమ్ స్పీకర్ : స్టార్డ్ క్వశ్చన్స్ అయిన తరువాత, జీరో అవర్ ఉంటుంది. రోజుకు రెండు ఎస్.ఎన్.క్యూ.లు రావాలి. అయితే ఎస్.ఎన్.క్యూ రావడానికి గాను 8 రోజుల ముందు నోటీసు ఇవ్వాలి. ఆ విధంగా మైసూరారెడ్డిగారు ఒక క్వశ్చన్ ఇచ్చారు. ఈవేళ బహుశా మీరు అజెండాను చూసే ఉంటారు, రెండు ఎస్.ఎన్.క్యూలు పోస్ట్ చేయడమయింది. అలాగే, 304 గాని, రూల్ 74 గాని అన్ని పార్టీలకు సంబంధించిన శాసనసభ్యులందరూ కోఆపరేట్ చేస్తే మనం టైమ్ ప్రకారం ఎజెండాను పూర్తి చేసుకోగల్గుతాం . 304 క్రింద ఒక్క మెంబరే గంటన్నర టైమ్ తీసుకొంటే, ఒకటిన్నర లోపల ఏ విధంగా మొత్తం ఏజెండాను పూర్తి చేసుకోగల్గుతామో మీరు చెప్పండి. నేనేమి చెపుతున్నాను అంటే, జీరో అవర్ అయిన తరువాత, నా ఛాంబర్స్‌లోకి ఆల్ పార్టీ లీడర్స్‌ను పిలిచి, డిస్కస్ చేసుకొని, ఫైనలైజ్ చేసుకొని వీ విల్ కమ్. ఒ.కే.

## నక్షత్రపు గుర్తు గల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

## కాగ్నానదీ జలాలను మంచి నీటి అవసరాలకు ఉపయోగించుట

ప్రశ్న నంబరు 31 (2376)

సర్వశ్రీ కె.లక్ష్మణ్ (ముషీరాబాద్) , జి.రామకృష్ణారెడ్డి (పెద్దపల్లి) , ఆర్.రవీంద్రనాథ్‌రెడ్డి (అలంపూర్) , యం . నరసయ్య (మైదారం) -- గౌ. పెద్దతరహా, చిన్నతరహా సాగునీటి శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

(అ) వికారాబాదు మండలంలో పుట్టి ప్రవహించుచున్న కాగ్నా నదీ జలాలు దారిషర్ ప్రాంతాలవైపు వృధాగా పోతున్న విషయం వాస్తవమేనా?

(ఆ) సదరు జలాలను నగర మంచినీటి అవసరాల నిమిత్తం నిల్వ చేయవచ్చునని నిపుణులు సూచించిన విషయం కూడ వాస్తవమేనా?

(ఇ) అయినచో, ఈ విషయంలో ప్రభుత్వం తీసికొన్న చర్య ఏమి ?

**పెద్దతరహా, చిన్న తరహా సాగు నీటిశాఖ మంత్రి ( శ్రీ ఎం . వెంకటేశ్వరరావు ):**

(అ) లేదండీ

(ఆ)లేదండీ

(ఇ) ఈ ప్రశ్నకు తావు లేదు.

డా.కె .లక్ష్మణ్ : మేడమ్ స్పీకర్, మంత్రిగారు చాల చాకచక్యంగా అన్నిటికి 'నో ' అని చెప్పేసారు.

ఉ.8.40

అధ్యక్షా, వాస్తవంగా ఈ బచావత్ ట్రిబ్యునల్ ఆవార్డు ప్రకారం మన రాష్ట్రానికి కావలసిన 800 టిఎంసి నికర జలాలు . దానిలో భాగంగా వికారాబాదులో ఉన్న కాగ్నా నదిలో 11.5 టిఎంసి వాటర్‌లో ఆ అవార్డు ప్రకారం 6 టిఎంసి కర్ణాటక, 5.5 టిఎంసి మన రాష్ట్రానికి ఒప్పందం జరిగింది. ఈ రోజు హైదరాబాదు ప్రజలు ప్రధానమైన త్రాగు నీటి సమస్యతో సతమత మవుతున్నారు. సమస్య జటిలం అయిపోయింది. 1973లో రిటైర్డ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాసన్ గారి నేతృత్వంలో ఎక్స్‌పర్టు కమిటీని వేసి హైదరాబాదుకు శాశ్వతంగా మంచినీటి సమస్యను పరిష్కారం చేయడానికి కృష్ణా జలాలను తరలించడం తోబాటు కాగ్నా నదిలో 5.5 టిఎంసి జలాలను ఉపయోగంలోకి తేవాలన్నారు. ఇది హైదరాబాదుకు కేవలం 100 కిలోమీటర్ల దూరంలో ఉంది. ఆ విధంగా ఎక్స్‌పర్టు కమిటీ స్పష్టం చేయడం జరిగింది. అయినప్పటికీ ప్రభుత్వం ఏ కారణాల చేతనో డ్రింకింగ్ వాటర్‌కు ప్రయారిటీ ఉన్నప్పటికీ, అక్కడున్న పరిస్థితుల దృష్ట్యా ఇరిగేషనుకు 2 టిఎంసి కోటిపల్లి ప్రాజెక్టులో వాడుకున్నప్పటికీ, మిగతా 3.5 టిఎంసిల వాటర్‌ను హైదరాబాదుకు డ్రింకింగ్ వాటర్‌గా ప్రభుత్వం తీసుకురావాలి. 3.5 అంటే దాదాపు 50 ఎంజిడి . ప్రతి 20 ఎంజిడికి కోటి రూపాయలు ఖర్చు చేస్తున్న పరిస్థితులలో ముఖ్యమంత్రి గారు సభలో హామీ ఇచ్చారు. కాబట్టి మిగిలిన 3.5 టిఎంసి వాటర్‌ను హైదరాబాదుకు తీసుకురావడానికి ప్రభుత్వం ఎందుకు ప్రయత్నం చేయడం లేదు?

శ్రీ ఎం. వెంకటేశ్వరరావు :- అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పినట్లు కృష్ణా బచావత్ ఆవార్డు కింద మన రాష్ట్రంలో కె.సిక్స్ బేసిన్‌లో ప్రవహించే మేరకు 11.18 టిఎంసి నీరుందని, అందులో మనం 6 టిఎంసి వాడుకోవచ్చునని వారు చెప్పడం జరిగింది. ఆ ప్రకారం కోటిపల్లిలో 2 టిఎంసి పోగా మైనర్ ఇరిగేషను స్కీముకు 3.5 టిఎంసి ఇప్పటికే మనం వాడుతున్నాం. మిగిలింది వారు చెప్పినట్లు 0.4 టిఎంసి ఉంది. అంతే కాకుండా ఆ స్పాట్ 100 కిమీ దూరంలో ఉంది. 50 మీటర్సు మినిమం హైట్‌లో హైదరాబాదు ప్రాంతం ఉంది. ఇంకా తాండూరు వంటి చోట్ల లెవెల్ ఎక్కువ ఉండవచ్చు. ఈ పరిస్థితులలో డ్రింకింగ్ వాటర్ కావాలంటే లిఫ్ట్ స్కీము అవసరం అవుతుంది. పైగా 100 కిమీ దూరం ఉంది. ఎక్స్‌పర్టు కమిటీ వారు కాగ్నా నది కింద స్కీమ్సు గురించి సలహా ఇవ్వలేదు. గవర్నమెంట్‌లో గాని, మెట్రోపాలిటన్ వారి వద్ద గాని సలహా ఇచ్చినట్లు రిపోర్టులో లేదు. ఉన్న రిపోర్టు గతంలో ఉన్నంత వరకూ చెప్పాను. కృష్ణా నది నుంచి నీరు తేవాలని అన్నారు. 5.5 టిఎంసి తేవాలని వారు చెప్పారు. ఈరోజు డ్రింకింగ్ వాటర్ మీద డిస్కషన్ ఉంది. డీటెయిల్డుగా డిస్కస్ చేయవచ్చును.

డా. కె. లక్ష్మణ్ :– అధ్యక్షా, 2 టిఎంసి కోటిపల్లి ప్రాజెక్టులో పోగా మైనర్ ఇరిగేషనుకు 3.5 టిఎంసి ఎప్పటి నుంచి వాడుకలోకి తెచ్చారు? 1973లో శ్రీనివాసన్ కమిటీ రికమెండ్ చేసింది. చేశాక హైదరాబాదుకు ఉన్న ఇంపార్టెన్సును దృష్టిలో ఉంచుకుని 3.5 టిఎంసి ప్రాజెక్టును హైదరాబాదుకు ఎందుకు ప్రపోజ్ చేయలేదు? కృష్ణా నుంచి తేవాలన్నా లిఫ్ట్ స్కీమే. ఇక్కడైనా లిఫ్ట్ స్కీమే. పైగా వికారాబాదు ఇక్కడకు దగ్గరలో ఉంది. ఇరిగేషను కంటే కూడా డ్రింకింగ్ వాటరుకు ఫస్టు ప్రయారిటీ ఇవ్వాలి. ఎందుకు చేయడం లేదు? డ్రింకింగ్ వాటర్ ఇవ్వడానికి చిత్తశుద్ధి లేదా?

శ్రీ టి. దేవేందర్‌గౌడ్ :– మేడమ్ స్పీకర్, ఆంధ్రప్రదేశ్‌లో మా రంగారెడ్డి జిల్లాలోనే లోయెస్ట్ ఇరిగేషన్ జరుగుతోంది. ఉన్న వాటర్ అంతా ఉస్మాన్‌సాగర్, హుసేన్ సాగర్‌లకు కేచ్‌మెంట్ ఏరియాలు. ఇక 100 కిలోమీటర్ల దూరంలో ఉన్న కాగ్నా నుంచి కూడా తెమ్మంటే it is not at all a viable thing. ప్రతి వాటర్‌ను ఇక్కడకు తెచ్చేస్తే ఆ జిల్లా ప్రజలు ఏం కావాలి? వ్యవసాయం ఏం కావాలి? Anyhow, ఈరోజు కృష్ణా వాటర్ కోసం డిస్కషన్ ఉంది. You press for it. That is the permanent solution for the problem.

డా. కె. లక్ష్మణ్ :– అధ్యక్షా, ఏ జిల్లా వారు ఆ జిల్లా గురించి మాట్లాడుతున్నారు. నిజామాబాదు గురించి వెంకటేశ్వరరావు గారు, రంగారెడ్డి గురించి దేవేందర్‌గౌడు గారు మాట్లాడుతున్నారు.

శ్రీ ఎం. వెంకటేశ్వరరావు :– గౌరవ సభ్యుల ఆవేదనతో నేను ఏకీభవిస్తున్నాను. 0.4 టిఎంసి వాటర్ ఇంత డిస్టెన్సులో రావాలంటే, సీపేజీ ఉంటుంది. వారు అడిగినట్లు బచావత్ ఆవార్డులో ఇక్కడున్న ఇరిగేషను లెక్కలోకి తీసుకుని, కేచ్‌మెంటును, హార్వెస్టింగును లెక్కలోకి తీసుకుని, 3.51 టిఎంసి మైనర్ ఇరిగేషనుకు టైఅప్ అయింది. ఆ ఎక్స్‌టెంట్ మైనర్ ఇరిగేషను, కోటిపల్లి రెండూ కలిపి 5.5 టిఎంసి వారు ఆల్‌రెడీ యుటిలైజ్ చేస్తున్నట్లు రిపోర్టులో ఇచ్చారు. ఇక దీనిలో 0.4 టిఎంసి వరకూ ఉంది. ఏది ఏమయినప్పటికీ గౌరవ సభ్యులు చెప్పినట్లు, డీటెయిల్డు డిస్కషన్‌కు వెళ్లబోతున్నాము. పెరమనెంటు సొల్యూషను కావాలని అడగవచ్చు. కృష్ణా అయితే బెటర్. ప్రభుత్వం కూడా దీని మీదనే ఉంది.

## రక్షక సెల్స్‌ను ప్రవేశ పెట్టుట

ప్ర. నెం. 32 (2451)

సర్వశ్రీ కాగిత వెంకటరావు (మల్లేశ్వరం) , పి. రఘునాధరెడ్డి (నల్లమడ) , ఎస్. చంద్రమోహనరెడ్డి (సర్వేపల్లి) , సీతంశెట్టి వెంకటేశ్వరరావు (ఎల్లవరం) , శ్రీమతి హైమవతీదేవి, శోభ (శృంగవరపుకోట) , సర్వశ్రీ రమేష్ రాథోడ్ (ఖానాపూర్) , తాటి వెంకటేశ్వర్లు (బూర్గుంపూడి) -- గౌరవనీయులైన హోం శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా :

అ. ''రక్షక సెల్స్'' హైదరాబాదులో మంచి ఫలితాలను ఇస్తున్నందున, విశాఖపట్టణం, విజయవాడ, తిరుపతి పట్టణాలలో మొదటి దశలో ప్రవేశపెడుతున్న విషయం వాస్తవమేనా?,

ఆ. అయితే, వాటిని ఇతర ప్రాంతాలలో ప్రవేశపెట్టడానికి ఎంతకాలం పడుతుంది?

**హోం శాఖ మంత్రి ( శ్రీ టి. దేవేందర్‌గౌడ్)**

అ. అవునండీ.

ఆ. ఈ విషయం ప్రభుత్వ పరిశీలనలో ఉంది.

శ్రీమతి హైమవతీదేవి, శోభ :– అధ్యక్షా, ముఖ్యమైన పట్టణాలలో రాత్రిటైములో ఎటువంటి అక్రమాలు జరగకుండా ఈ సెల్సును ప్రవేశపెట్టడం మంచి ఉద్దేశం. అయితే ఇప్పుడు విశాఖపట్నం జిల్లాతో బాటు ఇంకా ఇతర జిల్లాలలో కూడా ఈ సెల్సుని ప్రవేశపెట్టే ఆలోచన ప్రభుత్వానికి ఉందా? అదే విధంగా స్టేట్ హైవేస్‌లో కూడా ఒక్కోసారి ప్రమాదాలు జరుగుతున్నాయి. ప్రమాదం జరిగినపుడు ఇన్‌టైములో సరైన వైద్య సదుపాయాలు లేక కొందరు ప్రాణాలు పోగొట్టుకునే అవకాశాలున్నాయి. కనుక అటువంటి పరిస్థితులలో స్టేట్ హైవేస్‌లో ఈ సెల్సును ఏర్పాటు చేయడం వల్ల ప్రయోజనం ఉంటుంది. కనుక ఆ విధంగా ఏర్పాటు చేసే ఆలోచన ప్రభుత్వానికి ఉందా?

శ్రీ టి. దేవేందర్‌గౌడ్ :– అధ్యక్షా, ఈ సిస్టం హైదరాబాదులో మొట్టమొదటిసారిగా పెట్టాము. 32 వెహికిల్సు, 64 మంది ఎస్ఐలు, 64 మంది హెడ్ కానిస్టేబుల్సు, 124 మంది పీసీలుతో స్పెషల్‌గా ట్రైయినింగు ఇచ్చి ఫస్ట్ ఎయిడ్, రెస్క్యూ ఆపరేషన్సు వంటి వాటిల్లో కూడా ప్రత్యేకమైన ట్రైనింగు ఇచ్చి ఒక సిస్టం ఇంట్రడ్యూస్ చేశాము. దీని మెయిన్ పర్పస్ పోలీస్ విజిబిలిటీ ఉండాలని ప్రవేశపెట్టడం జరిగింది. గౌరవ సభ్యురాలు అడిగినట్లు, ఇతర సిటీస్‌లో కూడా ఈ సిస్టంను ఇంట్రడ్యూస్ చేయాలని ప్రభుత్వానికి ఉంది. హైదరాబాదుతో బాటు విజయవాడ, విశాఖపట్నంలలో వెహికిల్సు ఇచ్చాము. స్పెషల్ ట్రైనింగ్ ఇచ్చి, విజిబిలిటీ ఉండాలనే పర్పస్‌తో పెట్టాము. ఎమర్జెన్సీలో సిటీలో సీజ్ చేసుకుని, నేరస్థులను పట్టుకోడానికి స్పెషల్ ట్రైనింగ్ ఇచ్చి, ఇమీడియెట్‌గా స్పాట్‌కు 5 – 10 నిమిషాలలో చేరడానికి పెట్టాము. ఇతర సిటీస్‌లో కూడా ఈ సిస్టం పెట్టాలనే ఉద్దేశం ఉంది.

ఉ. 8 . 50

## మూసీనది దగ్గర నందనవనం ప్రాజెక్టు

ప్రశ్న నెం . 33 (171)

సర్వశ్రీ డి నాగేందర్, చల్లా రామకృష్ణా రెడ్డి (కోయిలకుంట్ల) , ఎస్ చంద్రమోహన్ రెడ్డి, ఎన్ ఇంద్రసేనా రెడ్డి, టి వెంకటరమణా రెడ్డి (మెట్‌పల్లి) , ఆర్ రవీంద్రనాథ రెడ్డి, జి రామకృష్ణా రెడ్డి, అయ్యాజీ వేమ మానేపల్లి (నగరం) -- గౌరవనీయులైన మునిసిపలు పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ?

అ. మూసినది వద్ద నందనవనం ప్రాజెక్టును చేపట్టిన విషయం నిజమేనా ?

ఆ. అయితే, ప్రాజెక్టు పనుల ప్రగతి ఏ విధంగా ఉంది ?

ఇ. ఎప్పటిలోగా ఇది పూర్తి చేయబడుతుంది ?

**మునిసిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖమంత్రి ( శ్రీ ఎస్ ఎం డి. ఫరూఖ్ )**

అ. అవునండీ .

ఆ. అంబర్‌పేట కాజ్‌వే నుండి చాదర్‌ఘాట్ బ్రిడ్జి వరకు, పురానాపూల్ నుండి మొగల్ కా నాలా వరకు సెంట్రల్ వాటర్ ఛానల్, లింక్ రోడ్లను చేపట్టడమయింది .

ఇ. త్వరలో ప్రాజెక్టును పూర్తిచేయడానికి చర్య తీసుకోవడం జరుగుతున్నది .

శ్రీ డి నాగేందర్ : మేడమ్, హైదరాబాదు సిటీని ప్రముఖ పర్యాటక కేంద్రంగా తీర్చి దిద్దాలనే ఉద్దేశ్యం తో నందనవనం కార్యక్రమం మూసీరివర్ వద్ద సుమారు 4 సంవత్సరాల క్రితం ప్రారంభించారు . మంత్రిగారు ఇచ్చిన సమాధానంలో చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు . తమరి ద్వారా మంత్రి గారిని అడుగుతున్నారు ఈ నందనవనం ప్రాజెక్టును తాత్కాలికంగా నిలుపుదల చేయమని ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చినట్లుగా తెలుస్తున్నది, మీరు కంప్లీట్ చేస్తున్నారని చెబుతున్నారు . How is it possible? ఈ ప్రాజెక్టు క్రింద మూసీనదిలో సుమారు 14 కిలోమీటర్ల పొడవున ఈ కార్యక్రమం చేపట్టడం జరిగింది . ఎక్కడ నుండి ఎక్కడివరకు చేపట్టారు ? ఎంత ఖర్చు చేశారు ? కేంద్రప్రభుత్వం ద్వారా ఈ మూసీనది పొల్యూషన్‌ను కంట్రోల్ చేసేందుకు గాను ఈ మధ్యకాలంలో ప్రధానమంత్రి శ్రీ అటల్ బిహారీ వాజ్‌పాయిగారు, కేంద్ర పర్యావరణ శాఖ మంత్రి శ్రీ తంగబాలుగారి ఆధ్వర్యంలో పొల్యూషన్ బోర్డు వారు "Pollution of River Musi for Funding of NRCP" క్రింద ఒక సమావేశం ఏర్పాటుచేసిన విషయం వాస్తవమేనా ? అందులో ప్రాజెక్టుకు గాను రు 295 కోట్లు శాంక్షన్ చేసిన విషయం కూడా వాస్తవమేనా ? దీనిపై రాష్ట్రప్రభుత్వానికి ఉన్న సమాచారం ఏమిటి ? నందనవనం ప్రాజెక్టు క్రింద ఎంత డబ్బు ఖర్చుచేస్తున్నారు .

శ్రీ ఎన్ ఎం. డి. ఫరూఖ్ : మేడమ్ స్పీకర్, గౌరవసభ్యులు ప్రస్తావించిన నందనవనం ప్రాజెక్టు పనులు నిలుపుదల ప్రభుత్వం ఉత్తర్వులు ఇవ్వలేదు . పురానాపూల్ నుండి మొగల్ కా నాలా వరకు మూడున్నర కిలోమీటర్లు పొడవు, నూరు అడుగుల వెడల్పుతో ఈ రోడ్డు ఏర్పాటు చేశాము . దీనికి రు 1 కోటి 90 లక్షలు ఖర్చుచేసి పూర్తయిన వెంటనే ఎం సి హెచ్ వారికి అప్పగించడం కూడా జరిగింది . తదుపరి ఎం సి హెచ్ వారు సిసి రోడ్ ప్రపోజ్ చేయగా దానికి సుమారు మూడున్నర కోట్ల రూపాయలు కావలసి ఉంది . అంబర్ పేట, చాదర్‌ఘాట్ వయా ఇమ్లీబన్ రోడ్డు 3 . 6 కిలోమీటర్లు పొడవు గల రోడ్‌కు ప్రస్తుతానికి రు 1 కోటి 95 లక్షలు ఖర్చుచేశాము . ఇప్పటివరకు 2 . 15 కిలోమీటర్లు పూర్తయింది . ఇంకా 1 . 5 కిలోమీటర్లు పూర్తిచేయలేకపోయాము . దానికి ముఖ్య కారణం వాహిద్‌నగర్ నుండి చాదర్‌ఘాట్ వరకు భూ ఆక్రమణదారులు పర్మినెంట్ కట్టడాలు కట్టడం వలన దీనిని పూర్తిచేయలేక పోయామని గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను . నిన్న కాక మొన్న కేంద్రమంత్రి తంగబాలుగారు రావడం జరిగింది . పొల్యూషన్ కంట్రోల్‌బోర్డు వారు వారు రు 285 కోట్లతో ఒక ప్రపోజల్ సమర్పించారు . దానికి 70 శాతం కేంద్రప్రభుత్వం, 30 శాతం రాష్ట్రప్రభుత్వం భరించవలసి వుంది . దీనిని నేషనల్ రివర్ కన్జర్వేషన్ ప్లాన్ క్రింద ఏర్పాటుచేయడానికి ప్రయత్నం చేయడం జరుగుతుందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను .

శ్రీ చల్లా రామకృష్ణా రెడ్డి : మేడమ్ స్పీకర్, మూసీ నది వద్ద అంటే గండిపేట దగ్గరి బాపూఘాట్ వద్ద నుండి నాగోలు బ్రిడ్జివరకు విజయవాడ రోడ్డు 15 కిలోమీటర్లు ఉంది . ఇందులో నందనవనం ప్రాజెక్టు ఖచ్చితంగా ఏ లోకేషన్ నుండి ప్రారంభించారు ? ఎప్పుడు ప్రారంభించారు ? ఈ ప్రాజెక్టు కోసం ఎవరు ఎంత కేటాయించారు ? హుడా ఎంత కేటాయించారు మిగతా శాఖలు ఎంత కేటాయించారు ? ఇప్పటివరకు ఎంత ఖర్చు చేశారు ? ఈ వర్క్ ప్రోగ్రెస్‌లో ఉందా ? దీనిని నిలుపుదల చేశారని అంటున్నారు . భన్వర్‌లాల్ గారు కలక్టరుగా వున్నప్పుడు దీనిని టేకప్ చేశారు . రాజేష్ తివారీ గారు కలక్టరుగా వచ్చిన తరువాత టోటల్‌గా ఆపివేశారు . మీరు మూడు నాలుగు కోట్ల రూపాయల ఖర్చుతో మూసినదిపై నిర్మించిన సెంట్రల్‌ఛానెల్, మూసీ నదికి ఫ్లడ్స్ వస్తే ఏమయినా ఉపయోగపడుతుందా ? బాగా

ఆలోచన చేసి కరక్టుగా సమాధానం చెప్పండి . ఒకవేళ ప్రాజెక్టు నిలిపివేస్తే ఎందుకు నిలిపివేశారు ? దానికి ఆకారణం ఏమిటి ?

శ్రీ ఎన్ ఇంద్రసేనా రెడ్డి : అధ్యక్షా, నందనవనం ప్రాజెక్టు నాకున్న అవగాహన ప్రకారం మూసీ ప్రక్కనే వున స్లమ్ గానీ అనాథరెజ్డు ఆక్యుపేషన్స్ గానీ, పక్కా ఇండ్లు మూసీరివర్‌లో వస్తే వారి ని వేరే ప్రాంతానికి తరలించి ఆ స్థలాని చదునుచేసి సెంట్రల్ కాలువ త్రవ్వితే ఎండాకాలంలో నీళ్లు వచ్చినా సెల్ఫ్ వెలాసిటీ ఉంటుంది, వాసన, దోమలు ఉండవనే మంచి ఆలోచన ఎవరికో వచ్చింది . ఇంప్లిమెంటేషన్‌కు వస్తే 15 వందల ఇండ్లు మధ్యలో వున్నవారిని తీసి కర్మాన్‌ఘాట్ దగ్గరకు తరలించిన మాట వాస్తవమేనా ? తరలించిన తరువాత ఆ ఇండ్లు కూలగొ ట్టకుండా అక్కడేవారికి పట్టాలు ఇచ్చారా ? దానికి బాధ్యులు ఎవరు ? ఈ విషయం నేను మా ఎంపిగారు ముఖ్యమంత్రిగారి దృష్టికి తెచ్చాము . ప్రాజెక్టు దెబ్బతినకుండా ఉండాలంటే ఆ ఇండ్లు కూలగొట్టి వారికి వేరే చోట పట్టాలు ఇవ్వాలని చెప్పాము . దీనిని ఎందుకు ఇంప్లిమెంట్ చేయలేదు ? దీనికి బాధ్యులు ఎవరు ? మధ్యలో సెంట్రల్‌ఛానల్ కట్టిన తరువాత డబ్బు ఖర్చవుతుందని కంట్రాక్టరు, అధికారులు కుమ్మక్కై భూమి లోపల కట్టేబదులు భూమిపైన కట్టారు . చాదర్‌ఘాట్ దగ్గర మిగతా స్థలాలు మట్టితో పూడ్చివేయడం జరిగింది . ఈ విధమయిన పద్ధతి గవర్నమెంట్‌లో మొట్టమొదటగా చూస్తున్నాము . ఇది పూర్తిగా తప్పుడు ప్లానింగ్ అనే విషయం మీ దృష్టికి వచ్చిందా ? దీనిని ఇంప్లిమెంట్ చేసిన అధికారుల మీద ఎటువంటి చర్య తీసుకుంటున్నారు ? ఇప్పటికయినా మీ సెంట్రల్ ఛానల్ ఏదయితే కట్టారో అది టెక్నికల్‌గా కరక్టుగా వుందని భావిస్తున్నారా ? దీనికి మట్టి నింపడానికి కారణం ఏమిటి ? మూసీలో ఫ్లడ్‌ఫ్రీగా పోవడానికి అవకాశం కలిగించాలి . ఇంకొకవైపు మూసీకి ఎడమవైపు పూడ్చి కొందరు ఇండ్లు కడుతున్న విషయం వాస్తవం కాదా ? ఇది మీ దృష్టికి వచ్చిందా ? దీనిని ఎందుకు అరికట్టడంలేదో స్పష్టంగా చెప్పాలి . నాగోలు బ్రిడ్జివరకు ప్యారలల్ రోడ్డు వేస్తే దానిద్వారా విజయవాడ, వరంగల్‌కు హెవీ ట్రాఫిక్ పోవడానికి అవకాశం ఉండేది . 1985 లో కూలగొట్టి మరల ప్లానింగ్ చేసిన తరువాత ఈరోజు వరకు డబ్బు ఇవ్వడంలేదు, ఇంప్లిమెంట్ చేయడంలేదు . ఒకదానికి ఒకటి ఈ విధంగా లింక్ పెడుతున్నారు . ఇది ఇమీడియట్‌గా క్లియర్ చేయగలుగుతారా ? ఈ విషయంలో స్పష్టంగా చెప్పాలి .

శ్రీ ప్రేమ్‌సింగ్ రాథోడ్ (మహరాజ్‌గంజ్) : మేడమ్ స్పీకర్, ఈ మూసీనదికి .......

మేడమ్ స్పీకర్ : మీ లీడర్ తీసుకున్నారు కదా సమయం అంతా .... కర్టే నండీ మరల మీరే టైం మెయిన్‌టెయిన్ చేయాలని అంటారు . 9 . 30 లోపల క్వశ్చన్ అవర్ పూర్తికావాలి .

ఉ.9.00

శ్రీ ప్రేమ్‌సింగ్ రాథోర్ : అధ్యక్షా, నయాపూల్ దగ్గర స్టేట్ లైబ్రరీ వుంది .........
(కాంగ్రెస్ సభ్యుల నుంచి అంతరాయం).

شری پریم سنگھ راٹھوڑ- اسٹیٹ لائبریری جو نئے پل کے پاس ہے وہاں کی زمین بہت مہنگی ہے۔ موسی ندی کے پاس کی بھی زمین بہت مہنگی ہے۔ وہاں ہر پٹرول پمپ اور کار خانے وغیرہ ہیں۔

అక్కడ పెట్రోల్ బంకులు, టాడీ షాప్‌లు, కార్ఖానాలు, రద్దీ షాపులు పెట్టి ఎకరాలకు ఎకరాలను ఎన్‌క్రోచ్ చేసారు. ఆ విషయం గురించి అడిగినపుడు ఒకటే సమాధానం చెప్పారు కోర్టు కేసులు వున్నాయని. కోర్టు కేసులు వుంటే మా శాసన సభ్యులకు చెప్పండి. ఆ కోర్టు కేసుల గురించి మునిసిపల్ శాఖ ఏమైనా పర్స్యూ చేస్తున్నదా లేదా అనేది మంత్రిగారిని చెప్పమని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ డి.నాగేందర్ ః మేడమ్ స్పీకర్ ..........

శ్రీ ఎన్.ఎండి.ఫరూక్ ః నాగేందర్‌గారూ, నేను చెప్పిన తరువాత అడగండి. అన్నిటికీ కలిపి చెప్పమంటే కష్టమవుతుంది.

శ్రీ డి.నాగేందర్ ః మేడమ్ స్పీకర్, మంత్రిగారు రు.1.90 కోట్లు ఖర్చు పెట్టామని చెబుతున్నారు. ప్రభుత్వం రు.3.50 కోట్లు ఖర్చు పెట్టినట్లుగా మా దగ్గర పూర్తి సమాచారం వుంది. మీరు కేవలం రు.1.90 కోట్లు ఖర్చు చేసామని అన్నారు. మీరు సెంట్రల్ ఛానల్ కట్టారు. అయితే ప్రాపర్ ప్లానింగ్ లేకపోవడంవల్లనే కదా కోట్లాది రూపాయల ధనం దుర్వినియోగం అవుతోంది? మూసీ నదిని నందన వనం క్రింద తీర్చిదిద్దాలని ప్లాన్‌లో రు.600.00 కోట్లకు ఎస్టిమేషన్ వేసారు. జంటనగర వాసులకు మంచినీటికి కూడా రు.600.00 కోట్లే అవుతుంది. మూసీనదిని ఇన్ని వందల కోట్ల రూపాయలతో నందనవనంగా తీర్చి దిద్దడానికి మేము వ్యతిరేకులం కాదు, అది మంచి ప్రాజక్టే. దానిని మేము పూర్తిగా సపోర్ట్ చేస్తున్నాము. మా ఉద్దేశ్యమేమిటంటే, తప్పుడు ప్లానింగ్‌తో అధికారులు ఈ కార్యక్రమాన్ని చేపట్టి, రు.3.50 కోట్లు బిల్ ఆల్‌రెడీ చెల్లించడం జరిగింది. అటువంటి అధికారుల మీద మీరు ఏమి చర్య తీసుకున్నారు? ఈ ప్రాజక్ట్‌ను ఇంతకు ముందు రామకృష్ణారెడ్డిగారు చెప్పినట్లుగా, భన్వర్‌లాల్ కలెక్టర్‌గా వున్నపుడు వారికి ఇచ్చారు. ఇప్పుడు వాటర్ వర్క్స్‌వారికి ఇచ్చారు. వారి పరిస్థితి ఎలా వుందంటే, ..............

جناب ڈی ناگیندر۔ بھکاری سے بھیک مانگے تو کیا دیگا۔

................. మీరు వారికి తీసుకెళ్లి ఇస్తున్నారు. వారేమో బాన్‌కరప్ట్ పొజిషన్‌లో వున్నారు.

(ట్రెజరీ బెంచెస్ నుంచి అంతరాయం)

جناب ڈی ناگیندر۔ بھکاری سے بھیک مانگے تو کیا دیگا۔

నేను మాట్లాడింది అన్‌పార్లమెంటరీ అయితే నేను అపాలజీ చెబుతాను. అక్కడ వారు డబ్బులు లేవని మొత్తుకుంటున్నారు.

శ్రీ ఎన్.ఎండి.ఫరూక్ ః మేడమ్ స్పీకర్, నేను గౌరవ సభ్యులకు క్లియర్‌గా చెప్పాను. పురానాపూల్ నుంచి లంగర్ హౌజ్‌కు రు.1.90 కోట్లు, అంబర్‌పేట నుంచి చాదర్ ఘాట్ వరకు రు.1.90 కోట్లు ఖర్చు పెట్టడం జరిగింది. ఆ రెండూ కలిపి గౌరవ సభ్యులు చెప్పారు. గౌరవ సభ్యులు ఇంద్రసేనారెడ్డిగారు చెప్పినట్లుగా, వాస్తవంగా ఈ ప్రాజక్ట్‌ను అంబర్‌పేట నుంచి కాకుండా నాగోల్ నుంచి ఏర్పాటు చేయవలసిన అవసరం వుంది. ప్రపోజల్ కూడా నాగోల్ నుంచి వుంది. పురానాపూల్ బ్రిడ్జి వరకు కొంతవరకు కంప్లీట్ అయింది. దానిని నాగోల్ నుంచి కంప్లీట్ చేయడానికి రు.1.00 కోటి ఖర్చవుతుందని ఒక నివేదికను సమర్పించడం జరిగింది.

శ్రీ ఎన్.ఇంద్రసేనా రెడ్డి : చాదర్‌ఘాట్ వరకే కంప్లీట్ కాలేదు, పురానాపూల్ వరకు ఎక్కడ కంప్లీట్ అయింది?

శ్రీ ఎన్.ఎండి.ఫరూక్ : అంబర్‌పేటనుంచి ఇమ్లీబన్ మీదుగా చాదర్‌ఘాట్ వరకు కంప్లీట్ చెయ్యాలంటే, మధ్యలో ఇల్లీగల్ కన్‌స్ట్రక్షన్స్ జరుగుతున్నాయి. అక్కడ జరిగే అనాథరైజ్డ్ కన్‌స్ట్రక్షన్స్‌కు సంబంధించి చాలా కేసులు వున్నాయి. కాబట్టి మీ అందరూ సహకరిస్తేనే మేము పనులను కంప్లీట్ చేయగలము. మధ్యలో ఎందుకు అబ్‌స్ట్రక్షన్స్ వచ్చాయో మీకందరికీ తెలుసు. ఇది నాగోల్ వరకు కంప్లీట్ చేయవలసిన అవసరం వుంది. అదే విధంగా గౌరవ సభ్యులు తెలియజేసినట్లుగా మధ్యలో ఒక ఛానెల్ కట్టారు. దానికి రు.4.75 కోట్లు ఎస్టిమేషన్ వేసారు. అందులో రు.3.60 కోట్లు ఖర్చు పెట్టడం జరిగింది. ఇప్పటివరకు మూసీ నది పొడవునా కట్టడం జరిగింది. మూసీ నదీ పరీవాహక ప్రాంతం ఎక్కడైతే వుందో అక్కడే కట్టడం జరిగింది. దానికి రు.3.70 కోట్లు ఖర్చు పెట్టడం జరిగింది. ఇంకా దాదాపు 20 శాతం అంటే, సుమారు రు.40.00 లక్షలు ఖర్చు పెట్టవలసిన అవసరం ప్రభుత్వానికి వుందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ ఎన్.ఇంద్రసేనా రెడ్డి : నేను చాలా స్పష్టంగా అడిగాను. వారు ఏదైతే ఛానెల్ కట్టారో, టెక్నికల్‌గా is it feasible? చెప్పమనండి. తరువాత ఒక కమిటీని వేయండి. కమిటీని తీసుకెళ్లి నేను చూపిస్తాను. తలకాయలో మెదడున్న ఇంజనీర్ ఎవరూ దానిని అప్రూవ్ చేయరు. Let the Minister come forward with an enquiry. రు.5.00 కోట్లు ఖర్చు పెట్టారు. ఛానెల్ భూమి లోపల కడతారు కాని ఎక్కడైనా భూమి మీద కడతారా నీరు పోవడానికి? ఆ మాత్రం తెలియదా ఇంజనీర్లకు?

శ్రీ ఎన్.ఎండి. ఫరూక్ : గౌరవ సభ్యుల ఆవేదన నాకు అర్థమైంది. కాని ఇది డిజైన్ చేసినపుడు వారు శాసన సభ్యులుగా వున్నారు. 4 సంవత్సరాల క్రితం వర్క్ స్టార్ట్ అయింది. వారు ఆ రోజే ఆపి వుంటే ఇది ఇంతవరకూ వచ్చేది కాదు. ఇప్పుడు కంప్లీట్ అయిపోవచ్చింది.

శ్రీ ఎన్.ఇంద్రసేనా రెడ్డి : ఇంజనీర్లు నిద్రపోతున్నారా? లేక ప్రభుత్వం నిద్ర పోతోందా? మీరు చెప్పినట్లుగా నేను అప్పుడు శాసన సభ్యునిగా లేను. దీని మీద ఎంక్వైరీ వేయవలసిన అవసరం వుంది.

శ్రీ ఎన్.ఎండి. ఫరూక్ : 4 సంవత్సరాల క్రితం కట్టడం జరిగింది. అప్పుడు గౌరవ సభ్యులు శాసన సభ్యులుగా వున్నారు.

శ్రీ ఎన్.ఇంద్రసేనా రెడ్డి : నేను మళ్లీ ఆ వర్డ్ యూజ్ చేయవలసి వుంటుంది. తలకాయలో మెదడు వున్న ఇంజనీర్ ఎవరూ కూడా దానిని యాక్సెప్ట్ చెయ్యరు. మీరు మిగతా ఇంజనీర్లతో ఎంక్వైరీ చేయించండి.

శ్రీ ఎన్.ఎండి. ఫరూక్ : ఇప్పుడు ఏమి చెయ్యమంటారమ్మా? మీరు ఎంక్వైరీ చేయించమంటే ఎంక్వైరీ చేయిస్తాను.

MADAM SPEAKER: Do you want enquiry?

శ్రీ ఎన్.ఇంద్రసేనా రెడ్డి : ప్రశ్న వేస్తే తప్ప ఇది మీ దృష్టికి రాలేదా?

శ్రీ ఎన్.ఎండి. ఫరూక్ : ఇది 4 సంవత్సరాల క్రితం జరిగింది తప్ప ఇప్పుడు జరిగింది కాదు. అప్పుడు కలెక్టర్‌గారు చేసారు. ఇది ఎం.సి.హెచ్.కు సంబంధం లేదు, కులీ కుతుబ్ షా డిపార్ట్‌మెంట్‌కు సంబంధించింది.

శ్రీ ఎన్.ఇంద్రసేనా రెడ్డి : మంత్రిగారే ఒప్పుకున్నారు మేడమ్, ఎం.సి.హెచ్.కు సంబంధం లేదని, కులీకుతుబ్ షా డిపార్ట్‌మెంట్‌కు వస్తుందని. ఆ సబ్జెక్ట్ వారిది కాదా?

MADAM SPEAKER: Minister for Municipal Administration, do you want to say anything more on this? సభ్యులకు రిప్లయ్ ఇవ్వండి.

(ప్రతిపక్ష సభ్యులచే అంతరాయం)

శ్రీ ఎన్.ఎండి.ఫరూక్ : తమరు ఆదేశిస్తే నేను ఎంక్వైరీ చేయిస్తాను.

శ్రీ డి.నాగేందర్ : నేను ప్రొటెస్ట్ చేస్తాను.

మేడమ్ స్పీకర్ : మినిస్టర్ ఆన్సర్ చేస్తుంటే మీరు ఎట్లా ప్రొటెస్ట్ చేస్తారు? You don't want his answer.

SRI D.NAGENDER: What answer Madam Speaker? He is misleading the House. మేము అడగడానికి ముందరే మంత్రిగారు సరియైన సమాచారం తీసుకోవాలని చెప్పండి. అక్కడ నిధుల దుర్వినియోగం జరిగిందని చెబుతున్నాము.

మేడమ్ స్పీకర్ : మీరు ప్రొటెస్ట్ చేస్తామని అన్నారు కదా?

శ్రీ డి.నాగేందర్ : ప్రొటెస్ట్ ఎందుకు చేస్తున్నానో చెప్పాలి కదా? సిటీ ఎం.ఎల్.ఎ.లతో మీరు ఒక కమిటీని వేయండి. నిధులు దుర్వినియోగం అయ్యాయో లేదో అక్కడ చెబుతాను.

మేడమ్ స్పీకర్ : అది ప్రొటెస్టా?

శ్రీ డి.నాగేందర్ : నన్ను సబ్జెక్ట్ చెప్పనివ్వడం లేదు.......

మేడమ్ స్పీకర్ : ప్లీజ్ లిజెన్. మీకు సప్లిమెంటరీకి అవకాశం కావాలంటే నేను ఇస్తాను. అంతే కాని మీరు ఈ విధంగా ప్రొటెస్ట్ అని ఇష్టమొచ్చినట్లుగా మాట్లాడితే ఎట్లా?

శ్రీ డి.నాగేందర్ : మాకు మేము అడిగిన దానికి సరియైన సమాధానం రాకపోతే కూడా కూర్చోవాలా?

మేడమ్ స్పీకర్ : నేను అట్లా అనలేదు. మీరు ప్రొటెస్ట్ చేస్తానని అవకాశం తీసుకుని, తరువాత కమిటీ కావాలంటే ఎట్లా? It is not proper.

శ్రీ డి.నాగేందర్ : మేము క్వశ్చన్ వేసి 6 నెలలు అయింది.He has to be thorough with the subject. It is the responsibility of the Minister. You have to come to our rescue.

మేడమ్ స్పీకర్ ః ఎట్లా రమ్మంటారు? I am asking him to give his reply. Let him complete his answer.

ఉ.9.10

శ్రీ ఎన్.ఎమ్‌డి. ఫరూక్ః వారు చెప్పినట్లుగా ప్రాజెక్ట్ రిపోర్ట్‌ను అధికారులను పిలిపించి స్టడీ చేయించి, అందులో ఏమయినా అవకతవకలు ఉంటే ఎంక్వయిరీ చేయడం జరుగుతుందని తమద్వారా గౌరవసభ్యులకు తెలియచేస్తున్నాను.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డిః ఇందులో ఏమయినా అవకతవకలు జరిగితే ఎంక్వయిరీ చేయిస్తామని అంటున్నారు. మంత్రిగారు ఇందులో ఇరెగ్యులారిటీస్ ఏమీ లేవని అనిపిస్తే చెప్పమనండి. ఇరెగ్యులారిటీస్ ఏమీ లేవని చెప్పమనండి. నందనవనం పేరుతో కోట్లాది రూపాయలు పెట్టి ఇళ్లు ఎవరికి అలాట్ చేశారు?

శ్రీ ఎన్.ఎమ్‌డి. ఫరూక్ ః ఇది ఉపయోగంలోకి రాలేదు. అది వాస్తవాలు చెబుతున్నాను. నేను కాదనడం లేదు. ఎంక్వయిరీ కాలేదు. ....

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డిః ఇందులో ఎవరయితే బాధ్యులున్నారో వారిని సస్పెండ్ చేసి ఎంక్వయిరీ వేయమని అడుగుతున్నాను. కోట్లాది రూపాయల్లో ఒక్క రూపాయి కూడా దానిలో పనికి రాలేదు.

శ్రీ ఎన్.ఎమ్‌డి. ఫరూక్ః కావాలనుకుంటే సిటికి సంబంధించిన శాసనసభ్యులను, సంబంధిత అధికారులను పిలిపించి సమావేశం ఏర్పాటు చేస్తాము. వారు ఏ విధంగా గైడ్‌లైన్స్ ఇస్తే ఆ విధంగా చేయడానికి సంసిద్ధంగా ఉన్నాను.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డిః సిటిలోని యం.ఎల్.ఏలతో సమావేశం ఏర్పాటు చేస్తామని అన్నారు. మేము అంతా చూసిన తరువాత Are you going to suspend the concerned or are you going to take action against them if you feel that there is something wrong committed?

మేడమ్ స్పీకర్ః ప్రైమాఫెసి ఉంటే యాక్షన్ తీసుకుంటామని చెప్పారుకదా.

శ్రీ ఎన్.ఎమ్‌డి. ఫరూక్ః గౌరవసభ్యులు చెప్పినట్లు వారందరితో మాట్లాడిన తరువాత ఫిజికల్‌గా అక్కడికివెళ్లిన తరువాత ఏమయినా పొరపాట్లు వుంటే తప్పకుండా చర్య తీసుకుంటామని గౌరవసభ్యులకు తమ ద్వారా తెలియచేస్తున్నాను.

శ్రీ చల్లా రామకృష్ణారెడ్డిః స్పెసిఫిక్ క్వశ్చన్ వేస్తే జవాబు లేదు....

మేడమ్ స్పీకర్ః సిటి యం.ఎల్.ఏలతో సమావేశం ఏర్పాటు చేస్తామని చెప్పారు కదండీ.

MADAM SPEAKER: Question No.34(2476) is postponed at the request of the Member.

## ఆంధ్రప్రదేశ్  కల్లు గీత కార్మికుల సహకార ఆర్థిక మరియు సంక్షేమ సంఘం అందించిన ఆర్థిక సహాయం

ప్ర. నెంః 35(700)

సర్వశ్రీ  నోముల నరసింహయ్య (నక్రేకల్) , సున్నం రాజయ్య (భద్రాచలం) --  గౌరవనీయులైన మధ్యనిషేధం, ఆబ్కారీ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

అ) 1998 నుండి నేటివరకు ఆంధ్రప్రదేశ్ కల్లు గీత సహకార ఆర్థిక, సంక్షేమ సంఘం ఆర్థిక సహాయం అందచేసిన జిల్లావారీ కుటుంబాల వివరాలు?
ఆ)  దీనిని సక్రమంగా అమలు చేయడమయిందా?  అయితే వాటి వివరాలు ఏమిటి?
ఇ)  ప్రెసిడెంట్ సదరు సొసైటీ పాలక మండలి కారు, పెట్రోలు, టెలిఫోను, ప్రయాణ ఖర్చులకుగాను 1998 నుండి ఈ తేది వరకు ఖర్చు చేసిన మొత్తం ఎంత?

**మధ్య నిషేధం, అబ్కారి శాఖ మంత్రి  ( శ్రీ తుమ్మల నాగేశ్వరరావు )**

అ) 1.4.1998 నుండి  నేటి వరకు రాష్ట్రంలోని 22 జిల్లాలకు వర్తింపచేస్తూ రూ.5.37 కోట్ల విలువగల యూనిట్లతో, మొత్తం 1976 మంది ప్రయోజనదార్లకు సహాయాన్ని అందివ్వడమైనది.  ఆ వివరాలను 1వ అనుబంధంలో జత చేయడమయినది.
ఆ) ఈ పథకాలను సక్రమంగా మంజూరు చేయడమయింది.  రెండవ అనుబంధంలో ఈ పథకాల వివరాలను జత చేయడమయినది.
ఇ) 1.4.1998 నుండి 30.6.2000 వరకు ఛైర్మన్, డైరెక్టర్ల మండలి కారు, పెట్రోలు, డీసిల్, టెలిఫోన్లు, ప్రయాణ ఖర్చుల క్రింద చేసిన మొత్తం వ్యయం రూ.4,32,142 లు.

శ్రీ నోముల నర్సింహయ్యః  గౌరవ మంత్రిగారు చాలా చాకచక్యంగా అసలు విషయం మరుగునపెట్టి పైపైన చెప్పారు. బికు సమాధానం చెప్పారు.  ఈ పథకాలను సక్రమంగా మంజూరు చేయడం జరిగింది.  రెండవ అనుబంధంలో ఈ పథకాల వివరాలు జతపరచడం జరిగిందని అన్నారు.  నేను స్పెసిఫిక్‌గా అడిగేదేమంటే, ఇది సక్రమంగా అమలు చేయబడిందా?  నేను నంబర్ ఆఫ్ ఎగ్జాంపుల్స్ ఇవ్వమంటే ఇస్తాను.  గౌరవ మంత్రిగారిని కోరేదేమంటే, ఈ పథకానికి సంబంధించి గీత కార్మికులు చెట్టు నుండి పడిపోయి వికలాంగులు అయిన వారి, చనిపోయినవారి కుటుంబాలకు అప్పు ఇవ్వడానికి నిర్దేశించిందా, కాదా?  దయచేసి చెప్పమనండి.  ఇవి సక్రమంగా అమలుచేసే ఛైర్మన్‌గారే తన సొంత కుమారుడు రవికుమార్, శంకర్ తన బంధువుకు టైప్ చేయడం రానివారికి టైపు ఇన్‌స్టిట్యూట్, మిషన్ కుట్టడం రానివారికి మిషన్స్ ఈ విధంగా ఇచ్చారా, లేదా?  అది వారి దృష్టికి వచ్చిందా, లేదా?

10 శాతం డబ్బులు వసూలు చేసుకోడానికి ఆ ఛైర్మన్ ఒక పి.ఏ ని పెడితే అతను తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో తిరిగి తమ టర్మ్ అయిన తరువాత కూడా వసూలు చేసుకోమని వెంబడపడితే, వారు ఊరు వదిలి విదేశాలకు వెళ్లిపోయారు. ఇది నిజమా, కాదా? ఈ గీత కార్మికులు చాలా దయనీయమయిన స్థితిలోఉన్నారు. రెండున్నర సంవత్సరాలలో నాలుగున్నర లక్షల రూపాయలు ఖర్చు పెట్టారు. ఇది భావ్యమా? నాబార్డ్ నుండి అధిక వడ్డీలకు డబ్బు తీసుకువచ్చారు. కిరాతకమయిన పద్ధతిలో ప్రభుత్వం తయారయ్యింది. అసలు చేతి వృత్తులను రక్షించరా? ఈ విషయానికి సబంధించి ఏసిబి కేసు దర్యాప్తు జరిగిందా, లేదా, ఈ విషయాలను చెప్పమనండి.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు: కల్లు, గీత కార్మికులు చెట్టు మీద నుండి పడ్డవారికి, అంగవైకల్యం ఉన్నవారికి ఆర్థిక సహాయం కాదు. అందులో సభ్యులుగా ఉన్నవారికి ఆర్థిక పరమయిన విసులుబాటు కల్పించడానికి ఈ సంస్థ ఆర్థిక సహాయం కల్పిస్తోంది. కాబట్టి ట్యాపర్స్‌కి సంబంధించిన కుటుంబ సభ్యులు సొసైటీలోప్రస్తుతం ఉంటే, వారు దీనికి అర్హులని చెబుతున్నాను. గౌరవసభ్యులు 1998 నుండి సభ్యుల గురించి అడిగారు. ఆ సభ్యుల లిస్ట్ అన్ని పేర్లతోసహా గౌరవసభ్యులకు అందచేస్తాము. అంతకన్నా ముందున్నవారి పేర్లు నర్సింహయ్యగారు ఇచ్చి ఉన్నట్లయితే, వారిచ్చిన పేర్లు అర్హులా, కాదా లేనట్లయితే ఏమి చర్యలు తీసుకోవాలో వాటిని ప్రభుత్వం తప్పకుండా తీసుకుంటుంది.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి: మంత్రిగారు ఇచ్చిన సమాధానంలో రాష్ట్ర మొత్తం 23 జిల్లాల్లో 1976 మంది లబ్ధిదారులు ఉన్నారు. అనంతపురం జిల్లాలో కేవలం 8 మంది మాత్రమే ఉన్నారు. రు.5,37,00,000 లు ఇంతవరకూ లబ్ధిదారులకు ఇస్తే, రు.2,00,000 మాత్రమే అనంతపురం జిల్లాలో ఇచ్చారు. అప్లికేషన్స్ రాలేదా? లేకపోతే వచ్చిన అప్లికేషన్స్ అంతేనా. రాష్ట్రంలో ఈత, కల్లు అనంతపురం నుండి హైదరాబాద్‌కు ఎక్కువగా వస్తుంది. వారు చాలా ఇబ్బందులలో ఉన్నారు. అక్కడ వారికి ఎందుకు ఇంత తక్కువ మందికి ఇంత తక్కువ డబ్బు ఇచ్చారు. పెండింగ్‌లో ఉన్న అప్లికేషన్స్ వారికి ఎప్పుడు ఇస్తారు?

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు: అర్హులయిన అభ్యర్థుల ధరఖాస్తులను దృష్టిలో పెట్టుకొని చేశాము. ఇంకా పెండింగ్ అప్లికేషన్స్ ఉంటే ఈ సంవత్సరం ఇచ్చే దానిలో తప్పకుండా కవర్ చేస్తాము. ఎన్ని అప్లికేషన్స్ పెండింగ్‌లో ఉన్నాయో ఆ వివరాలు లేవు. తెలుసుకుని గౌరవసభ్యులకు అందచేస్తాను.

శ్రీ నోముల నర్సింహయ్య: గౌరవ మంత్రిగారు 97-98 మంజూరు అయిన దానిలో సీరియల్ నెం:13,21 లో ఆ ఛైర్మన్ కొడుకు పేర్లు ఉన్నాయి. ఏసిబి ఎంక్వయిరీ కోసం చాలా అప్లికేషన్స్ వచ్చాయి.నేను స్వయంగా దరఖాస్తు పెట్టాను. ఆ విషయంలో ఏసిబి దర్యాప్తు ప్రారంభం అయ్యిందని తెలిసింది. ఉందా, లేదా చెప్పమనండి, దాని గురించి చెప్పడం లేదు.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు: ఏసిబి రిపోర్ట్ ప్రభుత్వానికి అందలేదు.

శ్రీ నోముల నర్సింహయ్య: నాకు తెల్సినంతవరకూ నల్గొండ జిల్లాలో ఉన్న ఏసిబి ఆఫీస్‌కి సంబంధించి ఈ విషయం ఎంక్వయిరీకి వస్తే, అది ప్రభుత్వంలో భాగమా, కాదా? ఇంతకన్నా లజ్జాకరమయిన విషయం మరొకటి ఏమిటి? ఏసిబి నల్గొండ ఆఫీస్ వారిది కాదా? అక్కడ ఎంక్వయిరీ జరుగుతోంది.డిపార్ట్‌మెంట్‌కి సమాచారం రావాలి. ఎంక్వయిరీ జరిగి ఒకవేళ అందులో తప్పొప్పులు ఉండి డిపార్ట్‌మెంట్‌కి రెఫర్ చేస్తే తెలుస్తుంది.

మేడమ్ స్పీకర్‌: రిపోర్ట్ ఇంకా రాలేదని అంటున్నారు...

శ్రీ నోముల నర్సింహయ్య: వారు చెప్పారు. అన్నీ సక్రమంగా చెశామని అన్నారు. వారు సక్రమంగా చేసిన దానిలో రు.1,50,00,000లో రు.50,00,000 లు దేనికి ఉపయోగం కాకుండా పోయింది. నల్గొండ జిల్లాలో 600 మంది కాళ్లూ,చేతులూ విరిగి ఎక్స్‌గ్రేషియా కోసం ఎదురుచూస్తున్నారు. వారికి డబ్బులు ఇవ్వడానికి చేతులు రావడం లేదా?

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు: ఎక్స్ గ్రేషియా వేరు, ఆర్థిక సహాయం వేరు. సభ్యులు అడిగింది ఆర్థిక సహాయం . 1998లో సభ్యుల లిస్ట్ ఇస్తాను. వారు చెప్పిన పేర్లు 1998లో లేవు. అంతకుముందు ఇచ్చినవి ఏసిబి రిపోర్ట్‌లోఏమయినా తేలితే తప్పకుండా చర్య తీసుకుంటాను.

శ్రీ నోముల నర్సింహయ: ప్రభుత్వానికి సంబంధించి నేను షుమారుగా 29.1.2000 నాడు ఇచ్చిన కంప్లయింట్. దానిలో సీరియల్ నెంబర్.4. ఆ ఛైర్మన్ ఖడ్డ సత్తెయ్యగౌడ్ కొడుకు రవికుమార్‌ది.
ఉ.9.20

సీరియల్ నెం.5లో టైప్ మిషన్స్ నిమిత్తం రు. 42,000 లు ఇచ్చారు. ఆ రకంగా దుర్వినియోగం జరిగినట్లు ముఖ్యమంత్రి గార్కి, సంబంధిత మంత్రి గార్కి రిప్రజంటేషన్స్ ఇచ్చాము. దొంగలకు తాళంచేతులు ఇచియినట్లు వారికి పెద్ద పెద్ద పదవులు కూడా ఇస్తున్నారు. వీటిని నేను నిరసిస్తున్నాను.

మేడమ్ స్పీకర్ :- సభ్యులు ఇంతంత సేపు మాట్లాడితే ఎట్లా. మళ్లీ మీరంతా టైమ్ సేవ్ చేద్దామని అంటారు. అవకాశం ఇస్తే గంటల తరబడి మాట్లాడుతుంటారు.

శ్రీ నోముల నర్సింహయ్య :- అధ్యక్షా, ఈ రకంగా ప్రభుత్వం నిద్రపోతున్నట్లు నటిస్తోంది. గీత కార్మికులను నాశనం చేస్తోంది. మేము మా పార్టీ తరఫున వాకౌట్ చేస్తున్నాము.

( సి.పి.ఎమ్. పార్టీకి చెందిన గౌరవ సభ్యులు వాకౌట్ చేశారు )

## కృష్ణవేణి నదీ జలాల కాలుష్యం

ప్రశ్న నెం. 36 (2942)

శ్రీ చల్లా రామకృష్ణారెడ్డి -- గౌరవనీయులైన అటవీ, పర్యావరణ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారము తెలియజేస్తారా ?

అ) కృష్ణవేణి నది మలమూత్రాలతో కాలుష్యం అవుతున్న మాట ప్రభుత్వానికి తెలుసా ?
ఆ) మూడు లక్షలకు పైగా జనాభాగల విజయవాడ పాతనగరం నుండి చెత్తా చెదారం, మలమూత్రాలను కృష్ణానది ఏలూరు కాలువలోకి వదులుతున్నందున సదరు కాలువలోని కాలుష్యం ప్రమాదస్థాయికి చేరిన విషయం కూడా ప్రభుత్వానికి తెలుసా.

ఇ) అనేక గ్రామాలకు ప్రధాన నీటి వనరు అయిన సదరు కాలువ నీటిలో అనేక ప్రమాదకరమైన వ్యాధులను కలిగించి, వ్యాప్తిచేసే బ్యాక్టీరియా క్రిములు ఉన్నాయని కాలుష్య నియంత్రణ మండలి అధికారులు పలుమార్లు ప్రభుత్వానికి నివేదికల్ని సమర్పించిన మాట నిజమేనా ?

ఈ ) అయితే , లక్షలాది ప్రజల ఆరోగ్యాన్ని పరిరక్షించడం కోసం ప్రభుత్వం తీసుకునే తక్షణ చర్యలేమిటి ?

**అడవులు, పర్యావరణ, శాస్త్ర, సాంకేతిక విజ్ఞాన శాఖ మంత్రి (శ్రీ సిహెచ్. అయ్యన్నపాత్రుడు)**

అ) అవునండి.

ఆ) అవునండి.

ఇ)ఈ విషయమై ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి నుండి ఒక నివేదిక అందింది.

ఈ ) విజయవాడ మునిసిపలు కార్పోరేషను, మురుగునీటిని మళ్లించడానికి రూ. 4.80 కోట్ల వ్యయంతో ఒక ప్రణాళికను రూపొందించింది.

శ్రీ చల్లా రామకృష్ణారెడ్డి :- అధ్యక్షా, కృష్ణవేణి నది మలమూత్రాలతో కాలుష్యం అవుతున్న మాట ప్రభుత్వానికి తెలుసా? అంటే అవునండి అని మంత్రిగారు ఒప్పుకొన్నారు. మూడు లక్షల పై చిలుకు జనాభా ఉన్న విజయవాడ టౌన్ నుంచి వచ్చే చెత్తా చదారం, వేస్ట్ వాటర్ 144 మిలియన్ లీటర్స్ ఉంటుంది. అందులో 27 మిలియన్ లీటర్ల నీరు ఏలూరు కాలువ లోకి మళ్లిస్తున్నారు. మరో 27 మిలియన్ లీటర్ల నీటిని ట్రీట్‌మెంట్ ప్లాంట్‌కి తరలిస్తున్నారు. మిగిలిన నీటిని బుడమేరుకి పంప్ చేస్తున్నారు. ఈ ఏలూరు కాలువకు కాలుష్యం నీటిని తరలించడం వల్ల ఏలూరు పట్టణ వాసులు, కాలువ వెంటన ఉన్న ప్రజలు ఆ నీటినే త్రాగుతున్నారు. దీనిని మంత్రి గారు ఒప్పుకొన్నారా ? లేదా ? కాలుష్య నియంత్రణ మండలి వారు ఈ నీటిలో ఈ కోలైన్, ఎఫ్ కోలైన్ మరియు ఇష్టరీషియా అనే అత్యంత ప్రమాదకరమైన బ్యాక్టీరియా ఉందని రిపోర్టు ఇచ్చారు. దీని వల్ల అతిసార, క్షయ, నిమోనియా, యూరినరి ఇన్‌ఫెక్షన్స్, దురద, కురుపులు, సుఖ వ్యాదులు వస్తున్నాయి. ఇటువంటి వ్యాదులకు గ్రామాల ప్రజలు గురౌతుంటే ఎప్పుడో నివేదిక అందజేస్తే, అది వచ్చే వరకు చర్యలు తీసుకోకుండా ఉంటాననడంలో ప్రభుత్వ ఉద్దేశ్యమేమిటి ?

శ్రీ గద్దె బాబూరావు :- అధ్యక్షా, విజయవాడ టౌన్ నుండి ఏలూరు, బందరు, రయిస్ అనే మూడు కాలువలు వెళుతున్నాయి. వీటి ద్వారా మురుగునీటిని డైవర్ట్ చేస్తున్నారు. ఈ కాలువల ద్వారా వెళ్లిన నీరు కృష్ణా జిల్లా దిగువన ఉన్న గ్రామాలకు మంచినీటి చెరువుల్లోకి వెళుతున్న మాట వాస్తవము. డ్రింకింగ్ వాటర్ స్కీమ్ లేని గ్రామాల వారు ఈ నీటినే మంచినీరుగా త్రాగుతున్నారు. దీని ఎఫెక్ట్ ఉండకుండా ఉండేందుకు తామరాకు, కలమాకు పెంచి త్రాగుతున్నారు. ఈ మూడు కాలువలకు సంబంధించి ట్రీట్‌మెంట్ ప్లాంట్‌ని ఏర్పాటు చేసి నీటిని శుభ్రము చేసే ఏర్పాట్లు చేస్తారా అని అడుగుతున్నాను.

శ్రీ సిహెచ్. అయ్యన్న పాత్రుడు :- అధ్యక్షా, విజయవాడ మునిసిపల్ కార్పోరేషన్ పరిధిలో సమారు 8లక్షల50వేల మంది జనాభా ఉన్న మాట వాస్తవమే. విజయవాడ మునిసిపాలిటీ నుంచి సుమారు 124 ఎమ్.ఎల్.డి సీవేజీ డిస్‌ఛార్జీ ఔతున్న మాట వాస్తవం. దీంట్లో 22 ఎమ్.ఎల్.డి. సీవేజీ ఏలూరు కాలువలో కలుస్తున్నది. ఇది పరిశీలించి ఆంధ్రప్రదేశ్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు వారు ఒక నివేదికను ప్రభుత్వానికి సమర్పించడం జరిగింది. ఆ నివేదిక అందిన వెంటనే కెనాల్‌కి డెవర్ట్ చేయడానికి 4కోట్ల80లక్షల రూపాయలతో ఒక ప్రణాళిక తయారు చేసి కార్పోరేషన్‌కి సహాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ ప్రభుత్వానికి నివేదిక సమర్పించడం జరిగింది. ఆ నివేదికపై చర్చించి ఆ సంబంధిత సొమ్ముని ఏ విధంగా పూలప్ చేయాలా, ఏ విధంగా టైఅప్ చేయాలా అని ఆలోచించి వెంటనే డైవర్ట్ చేయడానికి ప్రభుత్వము సిద్ధముగా ఉందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ చల్లా రామకృష్ణారెడ్డి :- అధ్యక్షా, 124 మిలియన్ లీటర్ల మురుగునీటిని విజయవాడ నుండి డిస్‌ఛార్జీ చేస్తూ, మీరు కేవలం 27 మిలియన్ లీటర్లను మాత్రమే ట్రీట్‌మెంట్ చేస్తున్నారు. మిగతా 97 మిలియన్ లీటర్లను ట్రీట్‌మెంట్ చేయకుండా వదిలేస్తున్నారు. విజయవాడ నుండి ఏదైతే డిస్‌ఛార్జీ అవుతోందో, దాన్నంతటిని మీరు ట్రీట్‌మెంట్ చేస్తారా ? మీరు ఎన్ని ట్రీట్‌మెంట్ ప్లాంటులను ఏర్పాటు చేస్తున్నారు ? మీరు వాటర్‌ని ట్రీట్‌మెంట్ చేసిన తరువాత ఆ నీటిని ఏలూరు కాలవకి వదులుతున్నారు. దానిని ఏలురూకి కాకుండా బైపాస్ చేసి బుడమేరులో కలిపితే అది అక్కడ నుండి కొల్లేరుకి వెళ్లి సముద్రములో కలుస్తుంది. ఈ ప్రతిపాదన ఏదైనా మీ వద్ద ఉందా ? స్పెసిఫిక్‌గా చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ సిహెచ్. అయ్యన్న పాత్రుడు :- అధ్యక్షా, టోటల్ డిస్‌ఛార్జీ 124 ఎమ్.ఎల్.డి. అందు ఏలురు కెనాల్ ద్వారా 22 ఎమ్.ఎల్.డి., 15 ఎమ్.ఎల్‌డి. కృష్ణా రివర్‌లో మరో 15 ఎమ్.ఎల్‌డి., బందరు ఛానల్ ద్వారానూ డిస్‌ఛార్జీ అవుతోంది. వీటిని ట్రీట్‌మెంట్ చేయడానికి గాను రూ. 4.80 లక్షలతో ప్రతిపాదన చేయడం జరిగింది. విజయవాడ పట్టణంలో మొత్తం 5 ట్రీట్‌మెంట్ ప్లాంట్లుకి ప్రపోజల్స్ రావడం జరిగింది. అందులో ఒకటి ప్రభుత్వ పరంగా కంప్లీట్ చేశాము. రెండవది హడ్కో లోన్ రూ. 25 కోట్లతో కంప్లీట్ చేయడానికి ఏర్పాటు చేయడం జరిగింది. మిగతా మూడు ట్రీట్‌మెంట్ ప్లాంట్‌లను నిధులు సమకూర్చుకొని , పూర్తిచేయాలనే ఆలోచనతో ప్రభుత్వం ఉందని తెలియజేస్తున్నాను.

MADAM SPEAKER: Now it is 9.30 a.m. Now onwards single supplementaries.

Question No.37 (2565) is postponed at the request of the member.

## అటవీ ప్రాంతాలలో ఔషధ వనాలు

ప్రశ్న నెం. 38 (2597)

శ్రీ రెడ్డి సత్యనారాయణ (మాడుగుల) -- గౌరవనీయులైన అడవులు, పర్యావరణ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా :

(అ) రాష్ట్రంలోని అటవీ ప్రాంతములో ఔషధ మొక్కలను పెంచడానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలేమి ?
(ఆ) అయితే, వాటి వివరాలేమిటి ?

**శ్రీ సిహెచ్. అయ్యన్న పాత్రుడు**

(అ)(ఆ) సమాధానాన్ని సభా సమక్షంలో వుంచడమయింది. (అనుబంధము – 3)

శ్రీ రెడ్డి సత్యనారాయణ :- అధ్యక్షా, ప్రశ్న చాలా ముఖ్యమైనది. ప్రాచీన ఔషధ మొక్కలపై మనం ఆధారపడి ఉన్నము. వన సంరక్షణ సమితులున్న ప్రతి చోటా వీటిని పెడితే లబ్దిదారులకు బాగా ఉపయోగకరం గా ఉంటుంది. ప్రభుత్వానికి ఎక్కువగా ఆదాయం వచ్చి, ఫారెన్ ఎక్స్ఛేంజ్ కూడా వచ్చే అవకాశం ఉంటుంది. దీని విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకొంటున్న చర్యలు ఏమిటి ? ఔషధ మొక్కలను పెంచేట్లు చేస్తే రైతులకు ఎక్కువ ఆదాయం లభిస్తుంది. కాబట్టి, వీటి మార్కెటింగ్‌కి

సౌకర్యాలేమైనా కల్పిస్తున్నారా ? కష్టపడి రైతులు ఔషధ మొక్కలను పెంచినప్పటికి, మార్కెటింగ్ సౌకర్యాలు లేకపోతే ధర రాక రైతులు ఇబ్బంది పడాల్సి వస్తుంది.
ఉ.9.30

దీని మీద రీసెర్చ్ చేయవలసిన అవసరం వుంది కాబట్టి అది చేయడానికి చర్యలు తీసుకోవాలి. ఎందుకంటే ప్రాచీన కాలం నుంచి కూడా భారత దేశంలో మనం చూస్తున్నాము డబ్బులు లేని వారు చాలా మంది వున్నారు కానీ, జబ్బులు లేని వారు లేరు. దానిని మనం వెరిఫై చేసుకోవాలి. అందుచేత ముఖ్యమైన ఈ విషయమై మంత్రిగారు పూర్తి సమాధానం యివ్వాలని తమ ద్వారా నేను కోరుతున్నాను.

డా. జి.ఉమ (తెనాలి) :- రెస్పెక్టెడ్ మేడమ్, శ్రీశైలం అడవులలో వున్నటువంటి దేవాలయ భూములలో కూడా ఈ ఔషధ మొక్కల డాటా కలెక్టు చేస్తున్నారు. ఆ ఫారెస్టు అధికారి మొక్కలు పరిరక్షణ జరగని పరిస్థితి, అలాగే మొక్కలను ట్రాన్స్‌ఫర్ చేయడం వంటి ముఖ్యమయిన విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిందా? అక్కడ వున్న విలువైన సంపదను పరిరక్షించడానికి ప్రభుత్వం చేపడుతున్న చర్యలు ఏమిటి అన్న విషయాలను తెలుప వలసిందిగా తమ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ సిహెచ్. అయ్యన్న పాత్రుడు :- అధ్యక్షా, ఈ ఔషధ మొక్కల సాగు విషయంలో ప్రభుత్వం శ్రద్ధ తీసుకుని భారీ ఎత్తున కార్యక్రమాలను చేపట్టాలన్న ఆలోచన చేస్తున్నది. ప్రస్తుతం మన రాష్ట్రంలో ప్రైవేటు ల్యాండ్స్‌లో కాకుండా ఫారెస్టు ఏరియాలలో 150 హెక్టార్లలో ఈ ఔషధ మొక్కల పెంపకం టేకప్ చేయడం జరిగింది . అదే విధంగా ఈ సంవత్సరం, రాబోయే సంవత్సరంలో అశ్వగంధ, చెన్న, కలబంద, పిప్పళ్లు, నాభి కలబంద, కస్తూరి కలబంద, జాప్ర, వస మొదలగు ఔషధాల మొక్కలు సుమారు 500 హెక్టార్ల భూమిలో సాగు చేయడానికి కేంద్రాన్ని ఆర్థిక సహాయం చేయమని కోరడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం స్పందించి రూ.75.62 లక్షలు మంజూరు చేయడం జరిగింది. దానిలో రూ.2 లక్షలు అడ్వాన్స్ యివ్వడం జరిగింది. ఈ ఔషధ సాగును ఎక్కువ ఫారెస్టు భూములు గల ఆదిలాబాద్, ఖమ్మం, విశాఖపట్నం జిల్లాలలో చేపట్టడం కోసం ప్రభుత్వం నిర్ణయ తీసుకోవడం జరిగిందని తెలియజేస్తున్నాను.

అంతేకాకుండా గౌరవ సభ్యులు అడిగినట్లు ఔషధ మొక్కలు మన రాష్ట్రంలో ఎన్ని రకాలు వున్నాయో వాటిని గుర్తించడానికి 23 టీములను ఏర్పాటు చేశాము. ఆ టీములు ఫారెస్టులో అన్వేషణ సాగించి మన రాష్ట్రంలో సుమారు 420 రకాల మొక్కలు వున్నాయని నివేదికను సమర్పించడం జరిగింది. అదే విధంగా ఈ బృందం వారు తయారు చేసిన డాటాతో 3 వర్క్‌షాప్స్ కండక్ట్ చేసి అందులో విషయాలను చర్చించి , ఆ చర్చల ప్రకారం , డాటా ప్రకారం ఒక్కొక్క జిల్లాలో ఏ విధమైన మొక్కలు లభిస్తున్నాయో అని పరిశీలన చేయడం జరుగుతోంది. అంతేకాకుండా ప్రభుత్వ పరంగా 6,700 వన సంరక్షణ సమితులలో ఒకటి రెండు హెక్టార్స్ ల్యాండులో ఈ ఔషధ మొక్కలను పెంచడానికి నిర్ణయం తీసుకోవడం జరిగింది. సుమారు 12 వేల హెక్టార్లలో మొక్కలను పెంచడం కోసం అన్ని ఏర్పాట్లు చేయడం జరిగింది. నర్సరీలను కూడా ఏర్పాటు చేశారు. వన సంరక్షణ సమితులకు మొక్కలు సరఫరా చేయడానికి ప్రభుత్వం ఈ స్కీమును టేకప్ చేశారు.

అలాగే ఈ మొక్కలను యిచ్చిన కేంద్రాలలో మార్కెటింగు ఏవిధంగా చేయాలి, ఎక్కడ చేయడం బాగుంటుంది అన్న విషయాలను స్టడీ చేయడం కోసం జి.సి.సి. కి బాధ్యత అప్పగించడం జరిగింది. దీనిని గురించి మంచి ధర ఎక్కడ ఏ విధంగా వస్తుందన్న సర్వే చేస్తున్నారు. ఆ సర్వే రిపోర్టు వచ్చిన తరువాత జి.సి.సి. ద్వారా మార్కెటింగ్ చేసి ప్రత్యేకమయినటువంటి స్కీములను కూడా ప్రభుత్వం టేకప్ చేయడం జరుగుతుందని తెలియజేస్తున్నాను. ఈ విషయమై ముఖ్యమంత్రి గారు కూడా ఈ మధ్య ఒక మీటింగు కండక్ట్ చేశారు. వారి ఆధ్వర్యంలోనే ట్రాన్స్‌పోర్ట్ ఏర్పాట్లకు అనుమతి యిచ్చారు. ఆ ఏర్పాట్లు ఏ విధంగా

చేయాలన్న గైడ్ లైన్స్ కూడా యివ్వడం జరిగింది. ఔష ధ పెంపకాలను ముమ్మరంగా చేయడం కోసం అన్ని చర్యలూ తీసుకుంటున్నారు.

MADAM SPEAKER : Question No. 39(1935) is postponed at the request of the Member. Question No. 40(2638) is also postponed at the request of the Member.

## బద్వేల్ నియోజకవర్గంలో త్రాగు నీటిలో ఫ్లోరిన్

స్వల్ప వ్యవధి ప్రశ్న : 40-ఎ (3551-హెచ్)

శ్రీమతి కె.విజయమ్మ (బద్వేల్) -- గౌరవనీయులైన పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) గత మూడు సంవత్సరాల నుండి బద్వేలు నియోజక వర్గంలో త్రాగు నీటిలో ఫ్లోరిను వున్న విషయం నిజమేనా?
ఆ) అయితే, ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి?

**పంచాయతీరాజ్ , గ్రామీణాభివృద్ధి శాఖా మంత్రి (శ్రీ పి. శ్రీనివాస రెడ్డి )**

అ) అవునండీ, బద్వేలు నియోజక వర్గంలోని కొంత భాగాలలో ఫ్లోరిన్ సమస్య వున్నది.
ఆ) ఫ్లోరిన్‌కు గురైన 22 జనావాసాలకు పిడబ్ల్యుఎస్ పథకాల ద్వారా ప్రత్యామ్నాయంగా ఫ్లోరైడ్‌లేనినీటిని సమకూర్చడమయింది.

## వైద్య విధాన పరిషత్తు ఆసుపత్రులలో మౌలిక సదుపాయాలను, సిబ్బందిని సమకూర్చుట

స్వల్ప వ్యవధి ప్ర. నెం .40-బి(3553-హెచ్)

శ్రీ ఎమ్. ధర్మారావు (హన్మకొండ) -- గౌరవనీయులైన వైద్య ఆరోగ్య శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌లోని ప్రత్యేకించి హనుమ కొండ నియోజక వర్గం హసన్‌పర్తిలోని వైద్య విధాన పరిషత్ ఆసుపత్రికి మౌలిక సదుపాయాలను, సిబ్బందిని సమకూరుస్తున్నదా?

వైద్య ఆరోగ్య శాఖా మంత్రి ( డా. ఎస్. అరుణ )

అ) అవునండి. ప్రభుత్వం రాష్ట్రంలోని ఆంధ్రప్రదేశ్ వైద్య విధాన పరిషత్ ఆసుపత్రులకు మౌలిక సదుపాయాలను , సిబ్బందిని సమకూరుస్తున్నది. హసనపర్తిలో ఒక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వున్నది . హసన పర్తిలో ఆంధ్రప్రదేశ్ వైద్య విధాన పరిషత్ ఆసుపత్రి ఏదీ లేదు.

శ్రీ ఎమ్. ధర్మారావు :- అధ్యక్షా, మా హనుమకొండ నియోజక వర్గం, హసన్‌పర్తి మండల కేంద్రంలో 30 పడకల ఆసుపత్రిని నిర్మించి మూడు సంవత్సరాలు పూర్తి అయింది. ఈ మండలం సుమారు 50 గ్రామాల ప్రజలకు మండల కేంద్రం . ఇక్కడ ఆసుపత్రి నిర్మాణం అయింది. కానీ ఇంతవరకు దీనిని ఓపెన్ చేయలేదు. ఓపెనింగ్ కోసం రూ. 2 లక్షలు వెచ్చించారు. ఆసుపత్రికి అవసరమైన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, డాక్టర్స్, ఇతర సిబ్బంది ఎవరూ లేరు. ఇప్పుడు ఆసుపత్రి ప్రాంతంలో పశువులు కాపురం చేస్తున్నాయి. మరి అక్కడ 50 గ్రామాల ప్రజలకు వైద్య సదుపాయాలు లేక యిబ్బంది పడుతున్నారు. కనుక ఆసుపత్రికి అవసరమైన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ , మరియు డాక్టరు, తదితర సిబ్బందిని ఎప్పటిలోగా ఏర్పాటు చేస్తారో తెలియజేయవలసిందిగా కోరుతున్నాను.

డా. ఎస్. అరుణ :- మేడమ్ స్పీకర్, ధర్మారావు గారి నియోజకర వర్గం హనుమకొండ లో యాక్చ్యువల్‌గా మొత్తం 5 హాస్పటల్స్ వున్నాయి. దీనిలో ఒకటి ఆయన నియోజక వర్గంలోని టి.బి. హాస్పటల్, హనుమకొండ; హనుమకొండ గవర్నమెంట్ మెటర్నిటీహాస్పటల్; గవర్నమెంట్ హాస్పటల్ ఎట్ కాజీపేట్; పి.హెచ్.సి, కదిపికొండ; మరోటి పి.హెచ్.సి హసన్ పర్తి. పాలసీ డెసిషన్ ప్రకారం ఈ హసన్ పర్తికి పి.హెచ్.సి యివ్వడం జరుగుతోంది. మొత్తం 294 నియోజకవర్గాలలో కొన్ని చోట్ల రిఫరెల్ హాస్పటల్సు లేవు.

ఉ.9-40

అధ్యక్షా, ముందుగా ఏ నియోజకవర్గంలో రిఫరల్ హస్పటల్సులేవో వాటిని తీసుకోవడం జరుగుతోంది. ఈ పిహెచ్‌సి నిర్మించడం జరిగింది రిపేర్సుకు కొంత మనీ ఇవ్వడం జరిగింది. వారికి కావలసినటువంటి వైద్య సిబ్బందిని కొంతవరకు డెప్యూట్ చేసి వారిని ఇవ్వడం జరిగింది. దీనిని ఎపివివిపికి హ్యాండ్‌ఓవర్ చేయడం జరగలేదు.

శ్రీ ఎం ధర్మారావు: అధ్యక్షా, మంత్రిగారు హనుమకొండ నియోజకవర్గంలో 5 హాస్పటల్సు ఉన్నాయని చెప్పి అంటున్నారు. జిల్లా కేంద్రం కాబట్టి యావత్ జిల్లాకు పేషెంట్సుకు సంబంధించిన హాస్పటల్సు అవి. టీచింగ్ హాస్పటల్సు, లేదా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సబ్ సెంటర్సు ఉన్నాయి. ప్రధానంగా హసన్‌పర్తి కేంద్రంలో గత మూడు సంవత్సరాల క్రితం నిర్మాణమై ప్రారంభోత్సవానికి నోచుకోకుండా స్టాఫ్ లేకుండా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లేకుండా దేనికోసం ఈ ఆసుపత్రి నిర్మాణం చేసినట్లు? 50 సబ్‌రమన్ ఏరియా ప్రజలకు అందుబాటులో వుండి సదుపాయల కోసం ఈ యొక్క నిర్మాణం చేపట్టడం జరిగింది. ఈ రోజు వరకు ప్రారంభోత్సవం చేయకుండా దానికి డిప్యూటేషన్ ద్వారా అక్కడ డాక్టర్సును ఇస్తామని చెబుతున్నారు. నిర్దిష్టంగా ఎప్పుడు లోపల డాక్టర్సును ఏర్పాటు చేస్తారు? ఎప్పుటి లోపల ప్రారంభోత్సవం జరుగుతుంది? ఎప్పుడు లోపల కావలసిన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఏర్పాటు చేస్తారని మీ ద్వారా వారిని కోరుతున్నాను.

డా. ఎస్. అరుణ: అధ్యక్షా, 30 పడకలగల ఆసుపత్రిగా కన్వర్టు చేసి బిల్డింగ్సు కట్టారని చెబుతున్నారు. ముందుగా రిఫరల్ ఆసుపత్రులు లేని అటువంటి నియోజకవర్గాలలో ప్రయారిటీ ఇవ్వడం జరుగుతుంది. మొత్తం 294 నియోజకవర్గాలలో 40 నియోజకవర్గాలలో రిఫరల్ ఆసుపత్రులు లేని పరిస్థితి ఉన్నది. వారి నియోజకవర్గంలో మూడు రిఫరల్ ఆసుపత్రులు ఉన్నాయి. 40 నియోజకవర్గాలలో రిఫరల్ ఆసుపత్రులకు నోచుకోకుండా చాలా ఇబ్బందులు పడుతున్నారు. వాటికి ప్రయారిటీ ఇస్తావచ్చాము. కాని వారు చెప్పినట్టుగా తప్పనిసరిగా అతి తొందరలోనే స్టాఫ్‌ను రిఎంప్లాయిమెంటు చేసి కొంతవరకు మెరుగైన సేవలు ఇవ్వగలమని కాని పూర్తిగా దానిని ఎపివివిపికి హ్యాండ్ఓవర్ చేయడం మాత్రం చాలా కష్టం అవుతుంది . వారి నియోజకవర్గంలో రెండు మెటర్నిటీ అసుపత్రులు, ఒక టి.బి. ఆసుపత్రి ఉన్నది. మెటర్నటీ ఆసుపత్రులు, టి. బి. ఆసుపత్రి ఇంప్రూవ్ చేయడానికి కోట్ల రూపాయిలు వరంగల్‌లో ఖర్చు పెట్టినాము. వాటిని ఇంప్రూవ్ చేస్తున్నామని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను.

శ్రీ ఎం ధర్మారావు: అధ్యక్షా, మంత్రిగారి సమాధానంలో పూర్తి సమాచారం రావడం లేదు. 30 పడకలగల ఆసుపత్రిగా డిజైన్ చేసి నిర్మాణం చేశారు . సబరబన్ ఏరియాస్ నుంచి వేల మంది ప్రజలు రోజు సిటీకి వచ్చి టీచింగ్ ఆసుపత్రులలో ఎంతవరకు ఫెసిలిటీస్ ఉన్నాయి. ఇప్పుడు ఉన్నటువంటి టి .బి., మెటర్నిటీ, ఎం .జి.ఎం . ఆసుపత్రులలో అనేక మంది చొరబడుతున్నారు. అక్కడ అవకాశాలు లేవు . ట్రీట్‌మెంటు సరిగ్గా జరగడం లేదు. కాబట్టి 30 పడకలుగల ఆసుపత్రి నిర్మాణం చేశారు. కాబట్టి వృధా పోకుండా వెంటనే దానికి కావలసిన స్టాఫ్ ప్యాటరన్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఏర్పాటు చేయవలసిందిగా మీ ద్వారా కోరుతున్నాను.

డా.ఎస్. అరుణ: అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పినవి తప్పకుండా ఆలోచించి మంచి డాక్టర్సును వేయడానికి అతి తొందరలోనే చర్య తీసుకోవడం జరుగుతోంది.

MADAM SPEAKER : Question Hour is over. Now, Tea-Break for 15 minutes.

( The House then adjourned at 9-46 AM for Tea-Break )

---

**THE HOUSE REASSEMBLED AT 10.25 A.M.**
**(HON'BLE SPEAKER IN THE CHAIR)**

## సెలెక్ట్ కమిటీ నివేదిక సమర్పణకై గడువును పొడిగించుటకై ప్రతిపాదన

SRI P.SRINIVAS REDDY: Madam Speaker, I beg to move :

" That the time for presentation of the Report of the Select Committee on the Andhra Pradesh Water, Land and Trees Bill, 2001 be extended upto 31st March, 2002. "

MADAM SPEAKER: Motion moved.

DR.Y.S.RAJASEKHAR REDDY: This is a very important Bill. Why this delay is taking place? ఊరకనే టైమ్ ఎక్స్‌టెండ్ చేసుకుంటూ పోతామంటే ఎట్లా? కొంచెం ఎక్స్‌ప్లెయిన్ చేయమని చెప్పండి. సెలెక్ట్ కమిటి రిపోర్ట్ సబ్‌మిట్ చేయటంలో ఎందుకు డిలే అవుతుంది? టైమ్ ఎక్స్‌టెండ్ చేయటానికి కారణం ఏమిటి? ఇది చాలా ఇంపార్టెంట్ బిల్లు. సెలెక్ట్ కమిటి మీటింగ్స్ జరపటంలో ఏమి ఇబ్బందైనది?

శ్రీ వై. రామకృష్ణుడు: గత శాసనసభలో ఈ బిల్లు ప్రవేశపెట్టటం జరిగింది. సభ్యులందరి కోరికమేరకు అప్పుడు దీనిని సెలెక్ట్ కమిటీకి పంపించటం జరిగింది. ఆరోజు ఈ సబ్జక్ట్ ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్ డీల్ చేస్తుండింది. కనుక మొదట దీనికి ఫారెస్ట్ మినిష్టర్‌గారిని ఛైర్మన్‌గా తమరు అపాయింట్ చేయటం జరిగింది. అయితే మధ్యలో ఈ సబ్జక్ట్ రూరల్ డెవలప్‌మెంట్ క్రిందకు వస్తుందని, వాటర్, ల్యాండ్, ట్రీస్‌కు సంబంధించిన బిల్లు కాబట్టి దీనిని రూరల్ డెవలప్‌మెంట్‌వారు దీనిని డీల్ చేస్తే బాగుంటుందనే ఉద్దేశ్యంతో దీనిని రూరల్ డెవలప్‌మెంట్‌కు ట్రాన్స్‌ఫర్ చేయటం జరిగింది. మన శాసనసభ రూల్స్ ప్రకారం సబ్జక్ట్ ఏ మినిష్టర్‌కు సంబంధించినది అయితే ఆ మినిష్టర్ ఛైర్మన్‌గా ఉంటారు. కనుక ఫారెస్ట్ మినిష్టర్‌గారికి బదులు పంచాయితీరాజ్ మినిష్టర్‌గారిని ఛైర్మన్‌గా అపాయింట్‌చేయమని తమరిని రిక్వెస్ట్ చేయటం జరిగింది. తమరు ఆవిధంగా అపాయింట్ చేశారు. ఛైర్మన్‌ను మార్చటం వలన డిలే జరిగింది. అయితే ఈ విషయంలో తమరి వద్దనుండి అనుమతి తీసుకోవటం జరిగింది. వీలైనంత త్వరలో ఈ శాసనసభలో రిపోర్ట్ సబ్‌మిట్‌చేస్తాము.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి: ఇంకొకసారి ఎక్స్‌టెండ్ కాకుండా చూడండి.

SRI Y. RAMAKRISHNUDU: We are also in a hurry. Infact, the Government is persuading that the Bill should be passed immediately by the Assembly because already Ordinance has been issued and it is in existence.

శ్రీ పి. శ్రీనివాసరెడ్డి: ఇది ప్రాముఖ్యత కలిగిన బిల్లు అని భావించినందునే స్వల్పకాలంలో రెండుసార్లు సమావేశమవటం జరిగింది. సభ్యుల సూచనలు తీసుకున్నాము. మరల 21వ తేదీన మూడవ సమావేశం ఏర్పాటుచేశాము.

MADAM SPEAKER: The question is :

" That the time for presentation of the Report of the Select Committee on the Andhra Pradesh Water, Land and Trees Bill, 2001 be extended upto 31st March, 2002. "

(PAUSE)

The motion was adopted and the time for presentation of the Report of the Select Committee was extended.

ఉ.10.30

MADAM SPEAKER: Now, as a mark of solidarity with the UN's resolve to end terrorism and to condole the death of thousands of people in the aerial attacks in America last week, the House will observe two minutes silence.

(All the Hon'ble Members stood in their seats and observed silence.)

## ప్రభుత్వ బిల్లులు

### 1. 2001, ఆంధ్రప్రదేశ్ పురపాలక శాసనాల(నాల్గవ సవరణ) బిల్లు

SRI N.MD. FAROOK : Madam, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Municipal Laws (Fourth Amendment) Bill,2001."

MADAM SPEAKER: Motion moved. Now, the question is:

"That leave be granted to introduce the Andhra pradesh Municipal Laws (Fourth Amendment) Bill,2001."

(PAUSE)

The Motion was adopted and the Bill was introduced.

### 2. 2001, ఆంధ్రప్రదేశ్ స్థానిక ప్రాంతములోకి సరుకుల ప్రవేశంపై పన్ను బిల్లు

SMT. J. LAKSHMI PADMAVATHI: Madam, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Tax on Goods into Local Areas Bill, 2001."

MADAM SPEAKER: Motion moved. Now, the question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Tax on Goods into Local Areas Bill, 2001."

(PAUSE)

The Motion was adopted and the Bill was introduced

### 3. 2001, ఆంధ్రప్రదేశ్ విలాసాలపై పన్ను (సవరణ) బిల్లు

SMT. J. LAKSHMI PADMAVATHI : Madam, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Tax on Luxuries (Amendment) Bill, 2001."

MADAM SPEAKER: Motion moved. Now, the question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Tax on Luxuries (Amendment) Bill, 2001."

(PAUSE)

The Motion was adopted and the Bill was introduced.

## 4. 2001, ఆంధ్రప్రదేశ్ అమ్మకం పన్ను (వివాదాల పరిష్కారం) బిల్లు

SMT. J. LAKSHMI PADMAVATHI : Madam, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Sales Tax (Settlement of Disputes) Bill, 2001."

MADAM SPEAKER: Motion moved. Now, the question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Sales Tax (Settlement of Disputes) Bill, 2001."

(PAUSE)

The Motion was adopted and the Bill was introduced.

## 5. 2001, ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ (సవరణ) బిల్లు

SRI P. SRINIVS REDDY : Madam, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Panchayat Raj(Amendment)Bill, 2001."

MADAM SPEAKER: Motion moved. Now, the question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Panchayat Raj(Amendment)Bill, 2001."

(PAUSE)

The Motion was adopted and the Bill was introduced.

## జీరో అవర్

శ్రీ వనమ వెంకటేశ్వరరావు (కొత్తగూడెం) : అధ్యక్షా, సింగరేణి సంస్థలో ఈమధ్య రాష్ట్ర ప్రభుత్వం క్రొత్తగా నియామకాలు చేయతలపెట్టింది. అంతే కాకుండా ఆరు బొగ్గు బావులను ప్రైవేటు వ్యక్తులకు అప్పగించటానికి ప్రభుత్వం నిర్ణయించటం జరిగింది. ఈ సింగరేణి సంస్థ తెలంగాణా జిల్లాల్లో ఉన్న అతి పెద్ద సంస్థ. దాదాపు లక్షా నాలుగువేలమంది కార్మికులు దీనిలో పనిచేస్తున్నారు. గత కొన్ని సంవత్సరాలుగా ఈ సంస్థ లాభాల దిశలో నడుస్తున్నది. కార్మికులు ఎంతో కష్టపడి నల్లబంగారం అయిన బొగ్గును వెలికితీసి రాష్ట్రంలోని అనేక పరిశ్రమలకు ఈ బొగ్గును సరఫరా చేయటం జరుగుతోంది. లాభాలతో నడుస్తున్న ఈ సంస్థను ప్రైవేటు వ్యక్తులకు అప్పగించేటువంటి నిర్ణయం తీసుకోవటం ఎంతో శోచనీయం. 6 బొగ్గు బావులలో తెలంగాణా జిల్లాల్లోని ఖమ్మం జిల్లాలో మూడు ఉన్నాయి. అవి సత్తుపల్లి, చర్ల, కొత్తూరులలో ఉన్నాయి. అదేవిధంగా ఆదిలాబాద్ జిల్లా, కరీంనగర్ జిల్లాల్లో మిగిలిన బావులు ఉన్నాయి. అవన్నీ ఓపెన్ కాస్ట్ మైన్స్. ఈ ఓపెన్ కాస్ట్ మైన్స్ అన్నీ కూడా లాభాలు ఇచ్చేవని అందరికీ తెలిసినదే. అటువంటి లాభాలతో నడుస్తున్న ఈ బొగ్గు బావులను ప్రైవేటు వ్యక్తులకు అప్పగించే కార్యక్రమం తీసుకోవటంవల్ల కార్మికులకు అన్యాయం జరుగుతోంది. అంతేకాకుండా రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి కార్మికులతో అగ్రి మెంట్ చేసుకుని హామీ ఇవ్వటం జరిగింది. బొగ్గుబావులలో ఏవిధమైన నియామకాలు జరిపినా డిపెండెంట్ ఎంప్లాయిస్‌కు వి.ఆర్.ఎస్. తీసుకున్నవారికి ఇస్తామని చెప్పటం జరిగింది. ఆవిధంగా సింగరేణి సంస్థ ప్రకటించింది. ముఖ్యమంత్రిగారు కొత్తగూడెం వచ్చినప్పుడు కూడా అటువంటి హామీ ఇస్తూ సంస్థను ప్రైవేటు వ్యక్తులకు అప్పగించే పరిస్థితి లేదని చెప్పటం జరిగింది. కాని, దానికి విరుద్ధంగా ఇప్పుడు ప్రైవేటు వ్యక్తులకు అప్పగించే ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఆరు బొగ్గు బావుల్లో నియామకాలు జరపడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. దానికి ఆందోళన చెందిన కార్మికులు 76 రోజులుగాధర్నాలు, నిరసనలు ఆందోళనలు, నిరాహార దీక్షలు చేస్తున్నారు. ఇది అన్యాయం, అక్రమం. డిపెండెంట్ ఎంప్లాయిస్‌కు, వి.ఆర్.ఎస్.తీసుకున్నవారికి ఉద్యోగాలు ఇచ్చేదాంట్లో ప్రాధాన్యత ఇవ్వాలి. తెలంగాణా ప్రాంతంలోని నాలుగు జిల్లాలకు చెందిన ప్రజలకు అన్యాయం జరుగుతోంది. ఈ అన్యాయం జరగకుండా ముఖ్యమంత్రిగారు చూడాలి.

శ్రీ ఎం. వెంకటేశ్వరరావు: అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పిన విషయాన్ని నోట్‌చేసుకోవటం జరిగింది. పవర్ మినిష్టర్‌గారి దృష్టికి తీసుకెళ్లి తగిన చర్య తీసుకోమని కోరటం జరుగుతుంది.

శ్రీ అయ్యాజీ వేమ మానేపల్లి : అధ్యక్షా, రేపు అనగా 19-9-2001 అర్థరాత్రినుండి కొబ్బరి వర్తకులు, కొబ్బరి వ్యాపారులు సమ్మె చేస్తామని నోటీసు ఇవ్వటం జరిగింది. గతంలో నాలుగు శాతం ఉన్న సేల్స్ టాక్స్‌ను ఒక శాతానికి తగ్గిస్తూ ప్రభుత్వం జి.ఓ. ఇచ్చింది. దానిని కనీసం రెండు శాతం తగ్గించాలని కొబ్బరి వ్యాపారులు ప్రభుత్వాన్ని అభ్యర్థించటం జరిగింది. కాని ప్రభుత్వం స్పందించనందుకు నిరసనగా రేపటి నుండి సమ్మె చేస్తామని నోటీసు ఇవ్వటం జరిగింది. ఈ కొబ్బరి వర్తకుల ఉత్పత్తులను నాఫెడ్, ఆయిల్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేయటం వలన వారికి మద్దతు ధర లభించేది ఇప్పుడు ఆ కొనుగోళ్లు నిలిపివేయడం వలన వారి ఉత్పత్తులకు మద్దతు ధర లభించక ఎంతో నష్టపోతున్నారు.అందువల్ల వారి ఉత్పత్తులకు మద్దతు ధర లభంచేలా చర్యలు తీసుకోవలసిందిగా వారు కోరుతున్నారు. కాబట్టి దయచేసి ఆర్థిక శాఖ మంత్రి గారు, వాణిజ్య పన్నుల శాఖ మంత్రి గారు ముఖ్యమంత్రిగారు స్పందించి వారి డిమాండ్లను పరిష్కరించవలసినదిగా కోరుతున్నారు.

ఉ 10.40

శ్రీమతి జె. లక్ష్మీ పద్మావతిః మేడమ్ స్పీకర్, గౌరవ శాసన సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాను. దాని గురించి ఆలోచించి చెబుతామని తెలియజేస్తున్నాను.

جناب ممتاز احمد خان - وقف بورڈ کا الیکشن ہوکر ساڑھے تین مہینہ کا عرصہ ہوچکا - وقف بورڈ میں کئی مسائل زیر التواء میں پڑے ہوئے ھیں - گورنمنٹ صرف چار ارکان کی نامزدگی کرنے کیلئے ساڑھے تین مہینہ کا وقت ضائع کئے ھیں - آج تک بھی چار ارکان کو نامزد نہیں کئے ھیں - جس کی وجہ سے وقف بورڈ میں کوئی کام نہیں ہورہا ہے - کئی فائیلس زیرالتواء میں پڑے ہوئے ھیں - حکومت کو جو چار ارکان کو نامزد کرنا ہے اسمیں ایک شعیہ، ایک ڈپٹی سکریٹری رینک کا آفیسر اور دو اسکالرس شامل ہیں - حکومت ان چار ارکان کو نامزد کرنے کیلئے ٹال مٹول سے کام لے رہی ہے - وقف بورڈ کا جو سکریٹری / چیف ایکزیکیٹو آفیسر تھے وہ اہم فائلوں کی یکسوی نہیں کرسک رہا ہے - لہذا وقف بورڈ میں ہی یہ فیصلے ہوسکتے ہیں - مائنارٹیز ویلفر ڈپارٹمنٹ کا سکریٹری وقف کے concept سے ہی واقف نہیں ہے - اس لئے وہ بھی زیرے التواء فائلوں کو یکسوئی نہیں کرسکتا - میں حکومت سے مطالبہ کرتا ہوں کہ فوری وقف بورڈ کی تشکیل عمل میں لائیں - ڈسٹرکٹ وقف کمیٹی جو اضلاع میں بنائی جاتی ہے اس کمیٹی میں حکومت اپنے پارٹی کے لوگوں کو ممبرس بنا رہی ہے - جیسے عادل آباد ضلع میں ایک ضلع وقف کمیٹی بنائی گئی اسمیں اپنے پارٹی کے لوگوں کو ممبرس بنائی ہے - ایسا کرنا وقف ایکٹ کے خلاف ہے - میں پھر ایک بار حکومت سے مطالبہ کرتا ہوں کہ فوری وقف بورڈ کی تشکیل عمل میں لائی جائے -

جناب این محمد فارق - ممتاز احمد خان صاحب نے ابھی جو کہا ہے میں اس کو نوٹ کرلیا ہوں - اسمبلی سیشن کے ختم ہوتے ہی 4 روز کے اندر چار ارکان کی نامزدگی کی جائے گی اور اس کے بعد وقف بورڈ کی تشکیل عمل میں آجائیگی -

---

శ్రీ నోముల నర్సింహయ్యః అధ్యక్షా, గౌరవ రెవెన్యూ మినిష్టర్‌గారు, అదేవిధంగా గౌరవ ముఖ్యమంత్రి గారు కూడా సభలో వున్నారు. వాళ్ల అటెన్షన్‌ను డ్రా చేస్తున్నాను. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు రెవెన్యూ ఉద్యోగులంతా సమ్మె చేస్తున్నటువంటి పరిస్థితి వుంది.

(ఎంఐఎం పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

అధ్యక్షా, హౌస్ ఆర్డర్‌లో లేదు.

మేడమ్ స్పీకర్ః గౌరవ సభ్యులంతా సహకరిస్తే హౌస్ ఆర్డర్‌లో వుంటుంది.

శ్రీ నోముల నర్సింహయ్యః అధ్యక్షా, ప్రత్యేకించి రాష్ట్ర వ్యాప్తంగా రెవెన్యూ ఉద్యోగులు చేస్తున్నటువంటి సమ్మె తీరు పరిశీలిస్తే దాదాపు ప్రభుత్వం అన్నీ ఒప్పుకున్నట్లుగా అర్థం అవుతోంది. అయితే ప్రభుత్వం సమ్మె కాలానికి సంబంధించిన జీతం విషయంలో మాత్రం వెనకా ముందాడుతున్నట్టుంది. శాసనసభ సమావేశ కాలాన్ని కుదించినప్పటికీ కూడా కరవుపైన మనం ఇక్కడ చర్చ చేస్తున్నాం . గతంలో మన గౌరవ ముఖ్యమంత్రిగారు ఆర్థిక శాఖా మంత్రిగా వున్నపుడు ఈ రకమైన సమ్మె జరిగినపుడు సమ్మె కాలానికి సంబంధించి జీతాన్ని సర్దుబాటు చేసిన పరిస్థితి వుంది. కరవు పరిస్థితులను ఎదుర్కోవాలనే ఖచ్చితమైన అభిప్రాయంతో మనమంతా వున్నాం . కరవుకు సంబంధించి చేపట్టే కార్యక్రమాలలో రెవెన్యూ ఉద్యోగుల పాత్ర

ఎంతగానో వుంటుంది. కావున వారి జీతాలతో పొంతన లేకుండా వారి సమ్మెను విరమింప జేయవలసిన అవసరం వున్నది. ప్రభుత్వం ఇప్పటికీ రెవెన్యూ ఉద్యోగులతో అన్ని రకాలుగా చర్చలు చేస్తోంది. రెవెన్యూ ఉద్యోగులు సమ్మెలో వుండడం వల్ల కరవు బాధితులైన ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కావున గతంలో మాదిరిగా సమ్మె కాలానికి సంబంధించి జీతాలను సర్దుబాటు చేసి రెవెన్యూ ఉద్యోగులను సమ్మె విరమింప జేసేందుకు త్వరిత గతిన చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

SRI P. ASHOK GAJAPATHI RAJU: Madam, I have noted down what the Hon'ble Member has said.

శ్రీ సిహెచ్. కృష్ణమూర్తి (తిరుపతి) : అధ్యక్షా, తిరుపతి పట్టణంలో తీవ్రమైన నీటి ఎద్దడి వుంది. తిరుమలకు వస్తున్న యాత్రికుల కోసం తిరుపతి నుంచి వాటర్‌ను ఇస్తున్నారు. తెలుగు గంగ నుంచి వచ్చే నీరు ఇక కేవలం ముప్పై రోజులు మాత్రమే ఉంటుంది. తిరుమలలో పనిచేసే ఉద్యోగులు అధిక సంఖ్యలో తిరుపతి పట్టణంలో నివసిస్తున్నారు. తిరుపతి ప్రజలు త్రాగునీట కోసం నానా ఇబ్బందులు పడుతున్నారు. కావున ఇరిగేషన్ మినిస్టర్‌గారు ఏదో ఒకటి చేసి కండలేరు నుంచి తీవ్ర నీటి ఎద్దడి వున్న తిరుపతి పట్టణానికి నీటిని తీసుకురావాలని కోరుతున్నాను. తిరుమల తిరుపతి దేవస్థానంలో పని చేసే ఉద్యోగులు రోజూ తిరుమలకు వెళ్లి తిరిగి సాయంత్రం తిరుపతి కి వస్తారు. తిరుపతిలో గతంలోకాని, 50 సంవత్సరాల నుంచి ఇటువంటి తీవ్ర నీటి ఎద్దడి పరిస్థితి కనిపించలేదు. కావున ఇరిగేషన్ మినిస్టర్‌గారు ఇంటర్‌ఫీయర్ అయి కండలేరు నుంచి లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా తిరుపతి ప్రజలకు నీరు అందించి ఆదుకోవాలని కోరుతున్నాను. అదేవిధంగా బ్యాలెన్స్ వర్క్సును వెంటనే చేపట్టి, నీటి ఎద్దడికి సంబంధించి శాశ్వత నివారణ చర్యల కోసం ముఖ్యమంత్రిగారు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని బాలాజీ రిజర్వాయర్‌ను తిరుపతిలో ఏర్పాటు చేయవలసన అవసరం వుందని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎం . వెంకటేశ్వరరావు: అధ్యక్షా, గౌరవ సభ్యులు కృష్ణమూర్తి గారు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకోవడం జరిగింది. దానిపై తగు చర్యలు తీసుకుంటామని తెలియజేస్తున్నాను.

కుమారి అరుణ తార (జుక్కల్) : అధ్యక్షా, ఈ విషయం సోషల్ వెల్ఫేర్ మినిస్టర్‌గారికి సంబంధించినది. నా నియోజకవర్గంలో 1997లో ఒక సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూలును మంజూరు చేయడం జరిగింది. అయితే సొంత భవనం లేక ఈ స్కూలు స్టార్ట్ కాలేదు. గత సంవత్సరం మార్కెట్ కమిటి వాళ్ల పర్మిషన్ తీసుకుని నేను స్టార్ట్ చేశాను. అక్కడ వుండే పిల్లలు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇంతవరకు సంబంధిత అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోలేదు. మేడమ్ గార్కి(మినిస్టర్ గార్కి) కూడా ఈ విషయాన్ని రెప్రజెంట్ చేశాను. అయినా ఇంతవరకు చర్యలు తీసుకోలేదు. అందుకే ఈ విషయాన్ని ఇప్పుడు జీరో అవర్‌లో చెప్పవలసి వచ్చింది. కావున ఈ విషయంపై వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీమతి కె.పుష్పలీల: అధ్యక్షా, ఈ విషయాన్ని పరిశీలించి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేస్తున్నాను.

మేడమ్ స్పీకర్: నొ పిటిషన్స్

## అర్జీల సమర్పణ

శ్రీ సున్నం రాజయ్య: అధ్యక్షా, నెల్లూరు పట్టణం, రెండవ వార్డు ప్రాంతంలో సత్యనారాయణపురం కేంద్రం వుంది. అక్కడ బ్రాందీ షాపు నెలకొల్పడానికి కొంతమంది ప్రయత్నం చేస్తున్నారు. ఈ విషయంపై అక్కడి ప్రజలు ఆందోళన చెందుతున్నారు. దేవాలయాలు, మసీదులు, చర్చీలు మొదలైనవి వున్న చోట ఈ వైన్ షాపులు పెట్టకూడదని ప్రభుత్వం చెబుతోంది. కావున ఈ విషయంపై తగు చర్యలు తీసుకోవలసిందిగా కోరుతూ ఈ పిటిషన్‌ను మీకు పంపిస్తున్నాను.

(పిటిషన్‌ను గౌరవ సభాపతికి సమర్పించారు.)

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, ఇది మొన్న విడుదల చేసిన డిఎస్‌సి కీ నోట్‌కు సంబంధించిన విషయం . ఈ డిఎస్‌సి పై ఎంతోమంది నిరుద్యోగ టీచర్ల భవిష్యత్తు ఆధారపడి వున్నది. వాళ్లు పెట్టుకున్న ఈ పిటిషన్‌ను మీకు పంపిస్తున్నాను, దీనిపై ప్రభుత్వం స్పందించి తగు చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

(పిటిషన్‌ను గౌరవ సభాపతికి సమర్పించారు.)

MADAM SPEAKER: Now short discussion on supply of drinking water in Twin Cities of Hyderabad and Secunderabad.

ఉ.10.50

## లఘు చర్చ

## హైదరాబాదు మరియు సికిందరాబాదు జంటనగరాలకు త్రాగునీటి సరఫరా గురించి

డా.కె.లక్ష్మణ్: మేడమ్ స్పీకర్ జంటనగరాలలో మంచినీటి సమస్య మీద షార్ట్ డిస్కషన్ పేరు మీద నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు .

శ్రీ ఎన్.ఇంద్రసేనారెడ్డి: అధ్యక్షా, హైద్రాబాదు మంచినీటి విషయంలో చాలా ముఖ్యమైన కృష్ణా వాటర్ లాస్ట్‌టైమ్ డిస్కస్ చేశాము. సభలో ముఖ్యమంత్రిగారు ఉంటే బాగుంటుంది. ఈ సమస్య మీద ముఖ్యమంత్రిగారు స్పందిస్తే బాగుంటుంది. కన్‌సర్న్డ్ మినిస్టరుగారు ఏమి డెసిషన్ తీసుకోలేరు కాబట్టి ముఖ్యమంత్రిగారు సమాధానం చెబితే బాగుంటుంది.

శ్రీ టి.దేవేందర్ గౌడ్: కన్‌సర్న్డ్ మినిస్టరుగారు ఉన్నారు. ముఖ్యమంత్రిగారు కూడా ఇక్కడే ఉన్నారు. డిబేటు కంటిన్యూ కానివ్వండి.

డా.కె.లక్ష్మణ్: మంత్రిగారు ఈ షార్ట్ డిస్కషన్ మీద ఒక నోట్ ఇచ్చారు. అది రొటీన్‌గా ఉన్నటువంటి నోట్ మాత్రమే. రోజురోజుకు రాష్ట్ర రాజధాని–హైద్రాబాదు మంచినీటి సమస్య జటిలం అవుతున్నది. హైద్రాబాదులో వేసవికాలంలో ఏ విధమైన పరిస్థితి ఉత్పన్నం అవుతుందో ఆ విధమైన పరిస్థితి ఇప్పుడు కొనసాగుతుంది. వర్షాభావం వల్ల నగరాలకు వచ్చే జలాశయాల నీటి మట్టం పూర్తిగా తగ్గిపోవడం వల్ల సమస్య తీవ్రంగా ఉంది. ముఖ్యంగా ఈ సమస్య వర్ణనాతీతంగా ఉంది. మహిళలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. సరైన సమయానికి నీళ్లు రాక రోజు విడిచి రోజు సరఫరా, సమయ పాలన లేకపోవడం, జలాశయాల్లో సరఫరా చేసే రిజర్వాయర్ల సామర్ధ్యం తగ్గిపోవడం వల్ల పరిస్థితి గంభీరంగా మారిపోయింది. ఈ రోజు హైదరాబాదు శివారు ప్రాంతాల జనాభా 60లక్షలు. ఈ అరవై లక్షల జనాభాకనుగుణంగా నీటి సరఫరాను మెరుగుపరచుకోకపోవడం వల్ల, దానికి

కావలసిన సామర్థ్యాన్ని పెంచుకోకపోవడం వల్ల ఈ సమస్య ఎక్కువైంది. ప్రభుత్వాలు మారుతున్నాయి, పాలకులు మారుతున్నారు. కాని హైదరాబాదు జంటనగరాల మంచినీటి సమస్యకు శాశ్వత పరిష్కారం కావాలంటే కృష్ణా జలాల తరలింపు మాత్రమే మెరుగని ఆనాడు ఎక్స్‌పర్ట్ కమిటీ స్పష్టం చేసినప్పటికీ, ఇప్పటివరకు అది కాగితాల వరకే పరిమితం అయింది.

గత అసెంబ్లీ సమావేశాల సందర్భంగా గౌరవ ముఖ్యమంత్రిగారు కృష్ణా జలాలకు సంబంధించి ఆల్టర్‌నేట్ ఇవ్వడమే కాకుండా గతంలో మాదిరిగా రు.3వేల కోట్ల ప్రాజెక్టుతో ప్రపంచబ్యాంకులు కాని ఇతర ఫైనాన్షియల్ ఆర్గనైజేషన్సు కాని ముందుకు రావడంలో వయబిలిటీ లేదు కాబట్టి దానిని కుదించి రు.680కోట్ల ప్రాజెక్టును మేము ప్రతిపాదిస్తున్నామని, అతి త్వరలో దానిని చేపట్టి మూడు సంవత్సరాలలో పూర్తి చేస్తామని స్పష్టమైన హామీని ఇవ్వడం జరిగింది. అంతేకాక దానికి లాంగ్‌టర్మ్ మెజర్‌గా కృష్ణాజలాల తరలింపు అయితే షార్ట్ టర్మ్ మెజర్‌గా సింగూరు జలాశయాల నుంచి థర్డ్ ఫేజ్ ఉన్న పైప్‌లైన్‌ను పూర్తిగా మార్చివేసి, మరమ్మత్తులు చేసి , లీకేజెస్‌ను రెక్టిఫై చేసి, ఆ సామర్థ్యాన్ని కనీసం 14 ఎమ్‌జిడి అదనంగా పెంచడానికి ప్రభుత్వం రు.150కోట్లతో ముందుకు వస్తుందని ఆనాడు స్పష్టమైన హామీ ఇవ్వడం జరిగింది. ఆ విధంగా మంజీరా ఫేజ్ 1 మరియు 2, సింగూరు ఫేజ్ 3 మరియు 4 లను పూర్తిగా హైదరాబాదుకు 145 మిలియన్ గ్యాలన్స్ సరఫరా సామర్థ్యాన్ని , దానితోపాటు అదనంగా 14 ఎమ్‌జిడిని పెంచుతామని చెప్పడం జరిగింది. వాస్తవంగా ఈనాడు జనాభాకు అనుగుణంగా చూసినట్లయితే మంత్రిగారు తన నోట్‌లో ప్రస్తుతం ఉన్న జనాభాకు అనుగుణంగా 2025 మిలియన్ గ్యాలన్స్ హైదరాబాదుకు, శివారు ప్రాంతాలకు అవసరమైతే కేవలం 145 ఎమ్‌జి మాత్రమే సరఫరా చేసే సామర్థ్యం ఉంది. సమ్మర్‌లో 128 ఎమ్‌జి మాత్రమే సరఫరా చేయగలుగుతామని , ఆ విధంగా రోజు విడిచి రోజు అని మరల అదే పరిస్థితి ఇప్పుడు ఏర్పడింది. 128 ఎమ్‌జి కంటే ఎక్కువగా సరఫరా చేయలేకపోతున్నాము. ఆనాడు ఉన్నటువంటి పరిస్థితికి అనుగుణంగా రోజురోజుకు ప్రజల అవసరాలు పెరుగుతున్నాయి, జనాభా పెరుగుతుంది. కాబట్టి దానికనుగుణంగా 2001 సంవత్సరానికి వచ్చేసరికి 30మిలియన్ గ్యాలన్స్ మాత్రమే తక్కువ పడుతుందని నోట్‌లో చెప్పడం జరిగింది. గత అసెంబ్లీ సమావేశాల సందర్భంగా ఇచ్చిన నోట్‌లో 2000 సంవత్సరంలోనే 30ఎమ్‌జి డెఫిసిట్ ఉంది, 2001 సంవత్సరం వచ్చేసరికి 60ఎమ్‌జి డెఫిసిట్ ఉంటుందని, దానికనుగుణంగా చర్యలు చేపడుతామని అన్నారు. 2004 సంవత్సరానికి వచ్చేసరికి 90 ఎమ్‌జి, 2006 సంవత్సరం వచ్చేసరికి 120ఎమ్‌జి డెఫిసిట్ ఉంటుందని విజన్ 2020 ప్రకారంగా చూస్తే 2021 సంవత్సరం వచ్చేసరికి 320 ఎమ్‌జి పైగా షార్టేజ్ ఉంటుందని స్పష్టంగా చెప్పడం జరిగింది. ఈ రోజు 2001 సంవత్సరానికి 30ఎమ్‌జి మాత్రమే డెఫిసిట్ ఉందని మంత్రిగారు చెబుతున్నారు. దానిని వారు ఏ విధంగా మెరుగుపరిచారు? వాస్తవంగా వర్షాభావం వల్ల అక్కడున్న సింగూరు , మిగతా ఇతర జలాశయాల్లో నీటి మట్టాలు తగ్గిపోతున్నాయి. 145ఎమ్‌జి నుంచి 128కి సరఫరా చేసే పరిస్థితి లేకుండా పోయింది. ఈ విధంగా గత అసెంబ్లీ సమావేశాలలో 60ఎమ్‌జి డెఫిసిట్ అని ఇచ్చి, ఈ రోజు 30 ఎమ్‌జి డెఫిసిట్ అని ఇవ్వడం సభను తప్పు దోవ పట్టించినట్లవుతుందని, మసి పూసి మారేడు కాయ చేయడానికే ఈ నోట్ కనపడుతుంది తప్ప వేరొకటి కాదు. ఏ మాత్రం నీటి సామర్థ్యాలను పెంచకుండా ఈ సమస్యను పరిష్కారం చేస్తామనేది, కాగితాల వరకే పరిమితమవుతుంది. వాస్తవంగా ముఖ్యమంత్రిగారు గత అసెంబ్లీ సమావేశాల సంధర్భంగా హామీ ఇచ్చారు. దానికనుగుణంగా తగు చర్యలు చేపట్టి వెంటనే ఈ సింగూరు మరమ్మత్తులు చేయించి నవంబరు లోపల 14ఎమ్‌జిడి సామర్థ్యం పెంచుతామని అధికారులు చెబుతున్నారు. నూతన పైప్‌లైన్ ఏర్పాటు చేయకుండా ఉన్న వాటినే రెక్టిఫై చేసి పైప్‌లైన్‌ను రీమోడల్ చేసి, సామర్థ్యం పెంచడం అనేది ఆచరణలో సాధ్యమయ్యే పని కాదు. ఎందుకంటే మంజీరా ఫేజ్1 మరియు 2, సింగూరు ఫేజ్ 3 మరియు 4 అన్ని పైప్‌లైన్స్ కలిపితే, సింగూరు నుంచి 60ఎమ్‌జి సరఫరా చేస్తున్నటువంటి మూడు పైప్‌లైన్స్ ద్వారా , ఫేజ్–3 గతంలో 20ఎమ్‌జి ఉంటే లీకేజెస్ వల్ల 12 ఎమ్‌జి మాత్రమే మేము సరఫరా చేయగలుగుతున్నాము కాబట్టి దాని సామర్థ్యాన్ని పెంచడానికి పైప్‌లైన్స్ మారుస్తామంటున్నారు. అదనంగా ఉన్న పైప్‌లైన్ ద్వారా 20 ఎమ్‌జి ఉంటే ఆ పైప్‌లైన్స్ ఈరోజు 28ఎమ్‌జి వాడుతున్నాము అంటున్నారు. పైప్‌లైన్ డయామీటర్, పైప్‌లైన్ కెపాసిటీ పెంచకుండా సరఫరా మెరుగుపరుస్తామంటే ఎంతవరకు సమంజసమని మంత్రిగారిని అడుగుతున్నాను.

ఉ. 11.00

మంజీరా ఫేజ్ వన్‌లో పైపులైను 40 సంవత్సంల క్రితం ఏర్పా టు చేయడం జరిగింది. పూర్తిగా ఈరోజు అది నిర్వీర్యంగా మారింది. అటువంటి దానిని మార్చకుండా అదనంగా కొత్త పైపులైన్ వేయకుండా ఈరోజు 1400 మిలియన్ గ్యాలన్లను తీసుకువస్తామంటున్నారు. 150 కోట్లు ఖర్చు చేసి 14 మిలియన్ గ్యాలన్లు ఇస్తున్నారు. సింగూరు జలాశాయంలో నీటిమట్టం తగ్గిపోయింది – పంపింగ్ చేస్తామని – నీటిసరఫరాను మెరుగు పరుస్తామని చెప్పుతున్నారు. ఇప్పటికే సెప్టెంబరు మాసం వచ్చేసింది. రోజువిడిచి రోజు అయినా హైదరాబాదులో నీరు ఇస్తున్నారు. హైదరాబాదు పరిస్థితి చాలా భయానకంగా మారుతున్నది. కనీసం ఒక గంట సమయం కూడా నీరు వదిలే పరిస్థితి లేదు. మెగాసిటి ఫండ్సు కింద 13 కోట్ల రూపాయలు ఖర్చు చేసి, శివారు ప్రాంతంలో రిజర్వాయర్లు నిర్మాణం చేసి, సిటి సెంటరులో కూడా రిజర్వాయర్లు నిర్మాణం చేసి పైపులైన్లు మార్చివేసి వాటి సామర్థ్యాన్ని పెంచుకోవాలి. ఆ విధంగా నీటిని సక్రమంగా సరఫరా చేయడానికి ఆలోచించాలి. నిర్మాణం అయిన రిజర్వాయ్లు ఏమాత్రం కమిషన్ ఏయకుండా వుండడం వల్ల నీటిసరఫరా లేకపోవడం వల్ల అవి క్రాక్స్ వస్తున్నాయి. యధాస్థితికి వచ్చే ప్రమాదం వుంది. కట్టిన రిజర్వాయర్లు నిరుపయోగంగా వుండడం జరుగుతున్నది. నీటిసామర్థ్యాన్ని పెంచుకోలేకపోతున్నాము. ప్రభుత్వం దీనిని తీవ్రంగా పరిగణించాలి. హైదరాబాదులో ఉదయం 6 గంటల నుంచి రాత్రివరకు మాకు ఉన్న సమస్య నీటిసమస్య ఒక్కటే. ప్రజలు మంచినీరు గురించి ప్రస్తావిస్తున్నారు. హైదరాబాదు ఎంఎల్ఏలకు నీటిసమస్య, డ్రైనేజి సమస్య ప్రజల నుంచి ఎదర్కోవలసి వస్తున్నది .అధికారులు నిస్సహాయతను వ్యక్తంచేస్తున్నారు. పైపులైన్లను మార్చి నీటిసామర్థ్యా న్ని పెంచకుండా మేము నీటి సరఫరా చేయలేమంటున్నారు. కేవలం ప్రయాస మిగుతుంది. కాబట్టి కృష్ణా జిలాలు, సింగూరు నుంచి అదనంగా రాకపోతే మేము ఏమి చేయలేమని అధికారులు చెప్పుతున్నారు. సమస్య గంభీరంగా మారుతున్నా కూడా ప్రభుత్వం ఎందుకు దీనికి సానుకూలంగా స్పంధంచడం లేదు. ఆరోజు కృష్ణా జలాల గురించి రు. 680 కోట్లు ప్లస్ 100 కోట్లు మొత్తం 800 కోట్లతో, 45 మిలియన్ గ్యాలన్లను మాధవరెడ్డి కెనాల్ నుంచి తీసుకువచ్చేవిధంగా, కాస్టు ఎఫెక్టివ్‌గా చేసి దానిని 2-3 సంవత్సరాలలో పూర్తిచేస్తామని ముఖ్యమంత్రిగారు స్పష్టంగా హామీ ఇచ్చారు. అయినప్పటికి కూడా ఈ రు . 680 కోట్ల ప్రాజెక్టు విషయంలో ఇప్పటివరకు దానికి ఏ ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూషన్స్ ముందుకు వస్తున్నాయో, స్పష్టం చేయలేదు. ఏ ఇన్‌స్టిట్యూషన్స్ ద్వారా ఆ డబ్బును తీసుకువచ్చి ఈ ప్రాజెక్టును చేపట్టి, ఎప్పటిలోగా పూర్తి చేస్తారో ఇంకా అయోమయంగా వుంది. రానున్న కాలంలో హైదరాబాదులో వారానికి రెండురోజులుకు ఒకసారి నీరు వచ్చే భయానక పరిస్థితి ఏర్పడబోతున్నది. దీనిని తీవ్రంగా పరిగణించాలి. ఏదో తాత్కాలిక ఉపశమనం పేరుమీద వేసవి కాలంలో కొద్దోగొప్పో ట్యాంకర్సు ద్వారా నీరు సప్లయి చేస్తామనుకుంటున్నారు. గ్రౌండు వాటర్‌ను మెరుగు పర్చలేకపోతున్నాము. డిమాండుకు సప్లయికి తేడా చాలా వుంది. ఇంకా 22 5 మిలియన్ గ్యాలన్లు అవసరం వుంది. అందులో కేవలం 128 మిలియన్ గ్యాలన్లు మాత్రమే సరఫరా చేస్తున్నాము. 90 మిలియన్లు తేడా వుంది. దానిని పూడ్చుడానికి ప్రత్యామ్నాయ చర్యలు ప్రభుత్వం ఏమాత్రం తీసుకోకపోవడం జరుగుతున్నది. సీరియస్‌గా పరిగణించకపోవడం వల్ల ఇబ్బంధులు వస్తున్నాయి. అనేక విధాలుగా వాగ్దానం చేశారు. శంకుస్థాపనలు చేశారు. అయినప్పటికీ కూడా కార్యరూపం దాల్చలేదు. ప్రజలు విశ్వాసంతో, నమ్మకంతో వున్నారు. హైదరాబాదు అన్నిరకాలుగా అభివృద్ధి చెందుతున్నది. ఇది హైటెక్ సిటీగా పేరుగాంచింది. మెడిసిటిగా , అన్నిరకాలుగా అభివృద్ధి
చెందుతున్నది. కాని, ఈ రాష్ట్ర రాజధాని ప్రజలకు కనీస అవసరం అయిన వాటర్ సమస్యను పరిష్కారం చేయలేకపోవడం వల్ల ప్రజలయొక్క విశ్వాసం కోల్పోయే ప్రమాదం వుంది. ప్రభుత్వం దీనిని గమునించాలి. ఈరోజు ఏది అయితే 145 మిలియన్ గ్యాలన్ల నీటిని సరఫరా చేస్తున్నారని చెపుతున్నారో అది కూడా సక్రమంగా జరగడం లేదు. హైదరాబాదు, సికిందరాబాదులో, నా డివిజన్‌లో సక్రమంగా సరఫరా చేయకపోవడం వల్ల ప్రజలు చాలా ఇబ్బంధులను ఎదుర్కొంటున్నారు. అధికారులు వారికి తోచినవిధంగా -- జిస్‌కీ లాఠీ ఉస్‌కీ భైంస్ – అన్నట్లుగా వారి వైపు నీరును

మళ్లించుకుంటున్నారు . డివిజన్ 5 – ముషీరాబాదు కాన్‌స్టిట్యూయెన్సి – హిమాయత్‌నగర్‌కు రావలసిన 15 మిలియన్ గ్యాలన్ల నీరు రోజు అవసరం కాగా 10 – 11 మిల్లియన్ గ్యాలన్ల నీరు రావడం వల్ల నా నియోజకవర్గంలో ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు . ఈరోజు అనేక రిజర్వాయర్లు నిర్మాణం అయి వున్నాయి . మేకల మండి, చిలుకలగూడ, అడిక్‌మెట్, నగరం నడిబొడ్డులో కూడా ఏర్పాటు చేసినప్పటికి కూడా అవి కమిషన్ కాకపోవడం వల్ల ఈ విధంగా పూర్తిగా నిరుపయోగంగా మారాయి . దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకుని సామర్థ్యాన్ని పెంచుకోవలసిన అవసరం వుంది . అధికారులను ఎప్పుడు అడిగినా కాని, ఇన్‌ఫ్లో సరిగా లేదు కాబట్టి, సర ఫరా చేయలేకపోతున్నామని అంటున్నారు . ఏ ప్రాంతానికి పోయినా ప్రజలు మంచినీటి సమస్యను ప్రస్తావిస్తున్నారు . ముఖ్యంగా మహిళలు బాధపడుతున్నారు . గతంలో వేసవి వాతావరణం, ఈరోజు మళ్లీ హైదరాబాదులో నెలకొని వుంది . నా కాన్‌స్టిట్యూయెన్సిలో రోజు అధికారులతో మాట్లాడుతున్నాను . వారు నిస్సహాయతను వ్యక్తంచేస్తున్నారు . నిర్దిష్టమైన ప్రణాళికలు లేకపోవడం వల్ల , పొలిటికల్ కమిట్‌మెంటు లేకపోవడం వల్ల ఇన్ని అనర్థాలకు దారి తీస్తున్నది . ముఖ్యమంత్రిగారు జోక్యం చేసుకుని, ఏ విధంగానైనా ఈ హైదరాబాదు ప్రజలను ఆదుకోవాల్సిన అవసరం వుంది . అన్ని జిల్లాలకు సంబంధించినవారు ఇక్కడ వున్నారు . ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన వారున్నారు . కాస్మోపాలిటన్ సిటీగా మిని ఇండియాగా వుంది . కమిట్‌మెంటు లేకుంటె, కృష్ణా జలాలు మిథ్యగా మారుతుంది . గత అసెంబ్లీలో కూడా దీనిని ప్రస్తావించాము – చర్చించాము . నిర్దిష్టమైన పథకాలకుగాని, అసెంబ్లీలో సమావేశ ంలో ప్రకటించారు . నిధులు సమకూర్చకపోవడం వల్ల కార్యరూపం దాల్చలేదు . ఎన్ని సంవత్సరాలు అని ఆలోచిస్తారు? సింగూరు నుంచి 14 మిల్లియన్ గ్యాలన్లు నవరంబరులో పూర్తి అయితే కొద్దిగొప్పొ మనకు ఉపయోగపడుతుంది . సింగూరులో పూర్తిగా నీటిమట్టం తగ్గడం వల్ల ప్రమాదం కనిపిస్తున్నది . ప్రత్యామ్నాయ మార్గాలు చూపకుండా ప్రభుత్వం ఎప్పటికప్పుడు ఉపశమనం కోసం తాత్కాలిక చర్యలు చేపట్టడం అపహాస్యం కాదాయని అడుగుతున్నాను .

ఉ.11.10

దయచేసి ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను. అదనపు నీటి సరఫరా కోసం కావలసిన జలాశయాలను కల్పించడానికి నూతనంగా చర్యలు తీసుకుంటే తప్ప, సాధ్యం కాదు. రోజు రోజుకూ జనాభా పెరుగుతోంది. శివారు ప్రాంతాలు పెరుగుతున్నాయి. శివారు ప్రాంతాలకు కూడా హైదరాబాదు నుంచి మంచినీరు సరఫరా చేయవలసిన పరిస్థితి ఉంది. శివారు ప్రాంతాలలో 9 మునిసిపాలిటీలకు 25 మిలియన్ గ్యాలన్స్ నీటిని సరఫరా చేసే అవసరం ఉండగా, కేవలం 15,16 మిలియన్ గ్యాలన్స్‌ను మాత్రమే సరఫరా చేస్తున్నారు. సిటీలో కానీ, శివారు ప్రాంతాలలో కానీ చేస్తున్న నీటి సరఫరా ఏ మాత్రం సరిపోదు. నీటి సరఫరా అవసరమయిన మేరకు లేకపోవడంతో అనర్థాలకు, ఇబ్బందులకు గురి కావడం జరుగుతోంది. సిటీ పెరుగుతోంది. 811 మురికి వాడలు ఉన్నాయి. హైదరాబాదు జనాభాలో 30 శాతం మురికి వాడలలోనే ఉంటున్నారు. అటువంటి ప్రాంతాలలో నీటి సరఫరా లేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. రోజు రోజు జనావాసం పెరుగుతోంది. సిటీ ఎక్స్‌ప్యాండ్ అవుతోంది. సమస్యను ప్రభుత్వం దాటవేయకుండా, నిర్దిష్టమైన ప్రణాళికతో ముందుకు రావాలి. శివారు ప్రాంతాలకు గాను రు. 150 కోట్లతో ప్రాజెక్ట్ చేపట్టి ఏ కార్యక్రమం అయితే మొదలు పెట్టారో, అది నవంబరు ఆఖరు నాటికయినా పూర్తి అవుతుందా, లేదా అనేది మంత్రిగారు స్పష్టంగా చెప్పాలి. లేనట్లయితే హైదరాబాదు నగరం పూర్తిగా ఎడారిగా మారే ప్రమాదం ఉంది. ముఖ్యంగా స్త్రీల బాధలు వర్ణనాతీతంగా ఉన్నాయి. ప్రభుత్వం ముందుకు రావాలి. స్పష్టంగా చెప్పాలి. ఉదయం కూడా ప్రస్తావించాము. ప్రత్యామ్నాయ మార్గాలు ఉన్నాయి. లేక కాదు. ఎందుకు జాప్యం చేస్తున్నారు? ప్రభుత్వం అలక్ష్యం, అధికారుల అవినీతి చర్యల వల్ల సమస్య పరిష్కారం చెయ్యలేకపోతున్నారు. అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయి. అన్ని రంగాలలో ముందుకు పోతున్నాము. కానీ కనీస సౌకర్యమైన మంచినీటి సరఫరా విషయంలో ఎందుకు దృష్టి సారించడం లేదు? ప్రత్యేక శ్రద్ధ ఎందుకు వహించడం లేదు? ఎందుకు ప్రభుత్వం ముందుకు రాలేకపోతున్నది? సింగూరు ప్రాజెక్ట్ విషయంలో గత సమావేశాలలో ప్రభుత్వం హామీ ఇచ్చింది. దానిని నిలబెట్టుకోవాలి. అదనపు పైప్‌లైన్స్ కోసం ప్రభుత్వం ఆలోచిస్తోందా? వెంటనే 50,60 మిలియన్ గ్యాలన్స్ నీటిని వెంటనే

సమకూర్చకపోతే పరిస్థితి భయంకరంగా మారే అవకాశం ఉంది. 90 మిలియన్ గ్యాలన్స్ డెఫిసిట్ ఉంది. దానిని పూడ్చడానికి ఏం చర్యలు తీసుకుంటారు? కృష్ణా జలాల తరలింపు పథకం ఈ రోజున మొలు పెడితే పూర్తి కావడానికి 4,5 సంవత్సరాల సమయం పడుతుంది. ముఖ్యమంత్రిగారు హామీ ఇచ్చారు. సిటీ ప్రజలకు 3 సంవత్సరాలలో నీరు అందిచేలా పూర్తి చేస్తామని, శివారు ప్రాంతాలకు మొదలు పెడతామని  అన్నారు. దానిని వెంటనే కార్యాచరణకు తెచ్చే బాధ్యత ప్రభుత్వానికి ఉంది. హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స్ సప్లయ్ బోర్డ్ ప్రైవెటైజ్ కాబోతోందనే అపోహలు వస్తున్నాయి. దాని వల్ల తిరిగి ధరలు పెరిగి, ప్రజల మీద ఆర్థిక భారం పడుతుందనే అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. సం స్కరణల పేరుతో, సామాన్యుడి మీద ఆర్థిక భారం పడకుండా, ప్రభుత్వం ముందుకు వచ్చి కృష్ణా జలాల తరలింపు కార్యక్రమం అమలు చేస్తుందా, లేదా అనే విషయం చెప్పాలని కోరుతున్నాను. ప్రస్తుతం రు. 3 చొప్పున యూనిట్‌కు బిల్లు వసూలు చేస్తున్నారు, అది భవిష్యత్తులో రు. 24 నుంచి రు. 35 వరకూ కూడా పెరుగుతుందనే భయం ఉంది. 6 వేల మంది సిబ్బంది వాటర్ బోర్డ్‌లో పని చేస్తున్నారు. వారు తమ భద్రత విషయంలో అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. 18 నెలలలో ప్రైవెటైజేషన్ మొదలవుతుందని తద్వారా వాటర్ వర్క్స్ డిపార్ట్‌మెంట్ మొతం ప్రైవేట్‌పరం అవుతుందనే వాతావరణంలో ఉన్నారు. నీటి సరఫరా మెరుగు పరచడం, ఆర్థిక భారం ఎక్కువ లేకుండా చూడడం అనే విషయంలో ప్రభుత్వం స్పష్టం చెయ్యాలి. వాటర్ వర్క్స్‌లో దాదాపుగా నెలకు రు. 10 కోట్లు రాబడి రావలసి ఉన్నా, అధికారుల సామర్థ్యం కారణంగా కానీ, ఏదయినా కానీ రు. 7 కోట్లు మాత్రమే రాబట్టగలుగుతున్నారు. 60 లక్షల కనెక్షన్స్‌కు గాను 10 లక్షల కనెక్షన్స్ మాత్రమే ఉన్నాయి. నామమాత్రంగా కనెక్షన్స్ ఉన్నందు వల్ల రావలసిన రాబడి  రాక అనర్థాలకు దారి తీస్తోంది. కనీస పనులు చెయ్యడానికి కూడా బోర్డులో డబ్బు లేక ఇబ్బంది పడుతున్నారు. పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం వెంటనే స్పందించి, శివారు పనులు వెంటనే పూర్తి చెయ్యాలి. కృష్ణా జలాల తరలింపు పథకం వెంటనే ఆచరణకు తెచ్చి, హైదరాబాద్ ప్రజలను ఆదుకోవలసిన బాధ్యత ఉంది. కృష్ణా జలాల తరలింపు కార్యక్రమ ఎప్పటికి పూర్తి చేస్తారు? సింగూరు ఫేజ్ –111 పైప్‌లైన్స్ పనులు ఎప్పటికి చేస్తారు? అదనంగా అవసరమైన నీరు తెచ్చే ప్రతిపాదన ఉందా?  60 మిలియన్ గ్యాలన్ల నుండి 90 మిలియన్ గ్యాలన్ల వరకూ సరఫరా చెయ్యకపోతే సమస్య సమస్యగానే మిగిలిపోతుంది. ప్రత్యామ్నాయ చర్యలను చేపట్టాలి. ముఖ్యమంత్రి గారు జోక్యం చేసుకుని, నిర్దిష్టమైన ఆలోచనతో, పొలిటికల్ కమిట్‌మెంట్‌తో ఆలోచిస్తే తప్పకుండా సమస్య తీరుతుంది. ప్రత్యామ్నాయ మార్గాలున్నాయి. లేవని కాదు. ఏ ఇబ్బందులు ఉన్నప్పటికీ ఏవయినా కొన్ని కఠిన నిర్ణయాలు తీసుకోకపోతే కష్టం. డ్రింకింగ్ వాటర్‌కు ప్రయారిటీ ఇవ్వాలి. నేచురల్ జస్టిస్ చెయ్యాలి. మంచినీటికి ప్రాధాన్యత ఇవ్వవలసిన అవసరం ఉంది. హైదరాబాదులో అన్ని జిల్లాల వారూ ఉన్నారు. కానీ ఏ జిల్లా కూడా నీరు ఇవ్వడానికి ముందుకు రావడం లేదు. హైదరాబాదులో భయానక పరిస్థితి రాబోతోంది. ఎడారిగా మారే పరిస్థితి రాబోతోంది. ముఖ్యమంత్రిగారు   కృష్ణా జలాల తరలింపులో వెంటనే నిర్ణయం తీసుకోకపోతే, గత ప్రభుత్వానలు చేసిన జాప్యం చేస్తే, ప్రజలు గుణపాఠం చెబుతారు. ఎటువంటి అనుమానాలకు ఆస్కారం లేకుండా, ప్రభుత్వం సానుకూలంగా వెంటనే స్పందించాలి. ఎప్పుడు పనులు పూర్తి చేస్తారు? ఎప్పటికి మంచి నీటి సమస్యను పరిష్కరిస్తారు అనేది చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ డి. నాగేందర్ః అధ్యక్షా, కృష్ణా జలాలను హైదరాబాద్ నగరానికి తరలించే విషయం ఎన్నో సార్లు మనం చర్చించాము. కానీ దురదృష్టం, చర్చలకే పరిమితం కావడం జరుగుతోంది. ప్రభుత్వం చాలా సందర్భాలలో హామీలు ఇచ్చింది. కొంత మంది మంత్రులు హామీలు ఇచ్చారు, కృష్ణా నదీ జలాల విషయంలో. 1963లో సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్యగారు హైదరాబాదు నగరంలో పైప్‌లైన్స్‌కు ప్లాన్ చేశారు. భారత దేశంలో ఎక్కడా అటువంటి పైప్‌లైన్ సిస్టమ్ లేని సందర్భంలో సిటీలో ఇది రావడం జరిగింది. తరువాత 1981లో కాంగ్రెస్‌పార్టీ ఉన్నప్పుడు పెరుగుతున్న జనాభాను దృష్టిలో పెట్టుకుని హైదరాబాదు నగరంలో గల వాటర్ పైప్‌లైన్స్‌ను, సువరేజ్ లైన్స్‌ను వేయడానికి కావలసిన నిధులను ప్రపంచ బ్యాంక్ ద్వారా తీసుకోవాలని, రు. 120 కోట్లు శాంక్షన్ చేయించుకోవడం జరిగింది. తరువాత కాంగ్రెస్ పార్టీ ఓడిపోయిన తరువాత  1983లో తెలుగుదేశం పార్టీ రాష్ట్రంలో అధికారానికి రావడం, మళ్లీ జంట నగరాల ప్రజల మంచి నీటి విషయంలో నిర్లక్ష్యానికి గురి కావడం ప్రారంభమయింది. 1983లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చినప్పుడు, కాంగ్రెస్ పార్టీ ఉండగా ప్రపంచ బ్యాంకు ద్వారా తెచ్చిన నిధులు సక్రమంగా

ఉపయోగించకుండా, మళ్లించడం జరిగింది. జంట నగరాల ప్రజలకు కృష్ణా జలాల తరలింపు విషయంలో ప్రభుత్వం యొక్క కమిట్‌మెంట్ ఏమిటి? స్పష్టంగా అడుగుతున్నాను. ప్రతి సందర్భంలోను ప్రభుత్వం స్పందిస్తోంది. ఎప్పుడు మేము మాట్లాడినా స్పందిస్తుంది. 3, 4 సంవత్సరాలలో జంట నగర ప్రజలకు మంచినీటి పథకం అందిస్తామని అందుకు కృష్ణా జలాలను తరలిస్తామని చెబుతున్నారు. కానీ ప్రాక్టికల్‌గా అటువంటి చర్యలేవీ ఇంతవరకూ తీసుకున్నది లేదు. 1994లో విజయభాస్కర రెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉండగా మెగాసిటీ కార్యక్రమం ఒకటి ప్రకటించారు. దాని ద్వారా కేంద్రం నుంచి రు. 12 వందల కోట్లు తీసుకురావాలని కార్యక్రమం పెట్టారు. ఆ రోజున మెగాసిటీ కార్యక్రమం ద్వారా జంట నగరాల ప్రజలకు నగరాన్ని నందనవనంగా తీర్చి దిద్దాలని కమిటీమెంట్ ఇచ్చారు. తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో అటువంటి కమిట్‌మెంట్ ఎప్పుడూ మాకు కనిపించలేదు.

( శ్రీ ఎం .వి.కృష్ణారావు అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

ఉ11.20

ట్రాన్స్‌పరెంట్ గవర్నమెంట్‌లో వారు ఇప్పటికైనా స్పష్టంగా చెప్పి జంట నగరాలకు హామీ ఇవ్వవలసినబాధ్యత ప్రభుత్వం మీద ఉంది. మాకు అర్థం కావడం లేదు. కృష్ణానదీ జలాల విషయంలో ప్రభుత్వం మీద ఏదైనా రాజకీయ వత్తిడి ఉన్నదా అనే అనుమానం మాకు కలుగుతున్నది. రీజియన్ వారీగా ముఖ్యమంత్రి గారి మీద వత్తిడులు ఉన్నాయా? ఎందుకంటే కృష్ణానదీ జలాల విషయంలో అన్ని కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి ప్రారంభం చేసిన తరువాత ఇంతవరకు ఆ కార్యక్రమంలో పూర్తిగా తీసుకు రావడంలో ఇంత నిర్లక్ష్యం చేస్తున్నారు అంటే తప్పకుండా దీనికి కారణం ఉండి ఉంటుంది. జంటనగరాలకు కృష్ణా నదీ జలాలను తేవడంలో ప్రభుత్వం మీద వత్తిడులు ఉన్నాయి అన్న విషయం స్పష్టం అవుతున్నది. గౌరవ ముఖ్యమంత్రి గారు ఒకసారి ఇదే సభలో వారు ఇచ్చిన ప్రసంగంలో చెప్పడం జరిగింది. హడ్కో ద్వారా సుమారు రు.150 కోట్లు తీసుకు వస్తున్నాము. దీనకి మెట్రో వాటర్ వర్క్స్ బోర్డు మ్యాచింగ్ గ్రాంట్‌గా సుమారు రు.30 కోట్లు ఇస్తున్నది అన్న పరిస్థితి వారు చెప్పడం జరిగింది. త్వరలో ఆ కార్యక్రమం తీసుకుంటున్నాము అని దానికి శ్రీకారం చుట్టారు. హడ్కో ద్వారా ఎంత డబ్బు వచ్చింది? రు.150 కోట్లు కేంద్ర ప్రభుత్వం హడ్కో ద్వారా ఇస్తున్నదీ అని చెప్పిన దానిలో ఇంకో రు. 30 కోట్లు వాటర్ బోర్డు ఇస్తున్నది అని చెప్పారు. వాటర్ బోర్డ్ ఇచ్చే పరిస్థితిలో ఉన్నదా? ఇచ్చినట్లయితే ఆ డబ్బు ఎక్కడకు పోయింది? ఈ రోజు మనం చూసినట్లయితే ఈ ప్రభుత్వం మళ్లీ దురాలోచనలో ఉంది. ఈ మధ్య కాలంలో మనం చూశాము. ఎ.పి ట్రాన్స్‌కో ప్రైవేటైజేషన్ అయిన తరువాత రాష్ట్రంలో ఉన్న ప్రజలు ఏ రకమైన ఆందోళనకు గురయ్యారు, ఏ రకమైన ఇబ్బందులకు గురయ్యారు అన్న విషయం మనకు తెలియనిది కాదు. రాష్ట్ర ప్రభుత్వం సంస్కరణల ద్వారా ఎ.పి ట్రాన్స్‌కోలో పెట్టిన ఆలోచన ఒకసారి చూసినట్లయితే మళ్లీ ఇప్పుడు అదే ప్రమాదం జరగబోతున్నది. ఈ రాష్ట్రంలో జంట నగరాల ప్రజలకు ఈ ప్రమాదం ఉందీ అన్న అనుమానం కలుగుతోంది. నేను తమరి ద్వారా ముఖ్యమంత్రి గారిని, మంత్రి గారిని కోరుతున్నాను. జంట నగరాలకు కృష్ణా నదీ జలాలను తీసుకురావడంలో మీ ఆలోచనా విధానం ఏమిటి? ఈ మధ్య కాలంలో మనం చూశాము. రిజర్వాయర్స్ పెట్టారు. వాటిలో ఎన్ని రిజర్వాయర్స్ కమిషన్ అయ్యాయి. దీనిలో ఉన్నటువంటి పరిస్థితి ఏమిటి? కృష్ణా నదీ జలాల విషయంలో ప్రభుత్వం ఏ రకంగా ఉందంటే వర్షా కాలం వస్తే వర్షాల గురించి నిరీక్షిస్తున్నాము. కేవలం మనం దేవుడి దయాదాక్షిణ్యాల మీద ఆధారపడి హైదరాబాద్ సిటీ ప్రజలు నీరు తాగుతున్నారు. ఒక నిర్దుష్టమైన ఆలోచనా విధానం లేకుండా జంట నగరాల ప్రజలకు శాశ్వతమైన మంచి నీరు ఇచ్చే ఆలోచన లేకుండా చేస్తున్నారు. నిన్నా, మొన్నా హైదరాబాదు సిటీలో వర్షాలు పడ్డాయి. వర్షాలు పడితే హైదరాబాదు సిటీలో మంచినీళ్లు వస్తాయి అనుకుంటే కేవలం భ్రమ. క్యాచ్‌మెంట్ ఏరియాలో వర్షాలు పడాలి. అప్పుడు జంట నగరాలకు మంచి నీరు వచ్చే అవకాశం ఉంది. ఉస్మాన్ సాగర్, హిమాయత్‌సాగర్, మంజీరా లలొ వాటర్ లెవల్ క్రిందకు పడిపోయింది. మీరు ఇచ్చిన స్టేట్‌మెంట్ చూస్తే వాస్తవాలకు, దీనికీ చాలా వ్యత్యాసం ఉంటుంది. మీరు ఇచ్చే స్టేట్‌మెంట్ రొటీన్‌గా ఉంటుంది. 4 సంవత్సరాల నుంచీ చూస్తున్నాము. అదే స్టేట్‌మెంట్. అందుకని చెప్పదలచుకోలేదు. మీరు ఇచ్చిన స్టాటిస్టిక్స్ గమనిస్తే దీని వల్ల ప్రజలకు

వచ్చేది ఏమీ లేదు. మాకు ప్రాక్టికల్‌గా కావలసింది మంచినీళ్లు. వాటర్ డిమాండ్ ఒకసారి చూసినట్లయితే 2001 కి 200 ఎమ్‌జిడి ఇచ్చారు. అదే విధంగా 2004 కి 260 ఎమ్‌జిడి, 2006 కి 290 ఎమ్‌జిడి ఇచ్చారు. దానిలో ప్రెజెంట్ ఎవైలబుల్‌గా ఉన్న నార్మల్ సిస్టం ఏదైతే 170 ఎమ్‌జీడి 2006 వరకు రిక్వైర్‌మెంట్ ఉన్న పరిస్థితి చెబుతున్నారు. ఈ స్టాటిస్టిక్స్ వల్ల జంట నగరాల ప్రజలకు మంచినీళ్లు వస్తాయా? పాలధర కన్నా మంచినీళ్ల ధర ఎక్కువగా ఉంది. ఈ రకమైన వాతావరణం జంటనగరాలలో ఉంది. కృషి బ్యాంక్ ఛైర్మన్ మినరల్ వాటర్‌తో స్నానం చేసేవాడని చెబుతున్నారు. ఆ రకమైన పరిస్థితి జంటనగరాలలో ఉంది. మినరల్ బాటిల్ ధర రు.15, 20 లు ఉంది. మినరల్ వాటర్ కంపెనీలు వీధి వీధికి పెట్టారు. దీని మీద ఏమి చర్య తీసుకుంటున్నారు? టోటల్‌గా ప్యూరిఫై అయిన వాటర్ వస్తున్నదా? మినరల్ వాటర్ సరిగా పంపిణీ చేస్తున్నారా, లేదా అన్నది చూడడం లేదు. జంట నగరాల ప్రజలు అన్ని రకాలుగా వ్యాధులకు గురవుతున్నారు. కలుషిత నీరు తాగడం వల్ల అనారోగ్యం పాలవుతున్నారు. దానికి ప్రభుత్వం బాధ్యత వహించాలి.

ఈ యొక్క మాన్సూన్ విషయంలో పూర్తిగా వర్షాల మీద డిపెండ్ అవుతున్నారు. ఈ రకమైన ఆలోచన మంచిది కాదు. స్ట్రెయిట్‌గా మంత్రి గారిని ఒక్క విషయం అడుగుతున్నాను. ఈ రోజు 18 వ తేదీ. ఇప్పటి వరకు వాటర్ బోర్డు వారు బిల్స్ పంపలేదు. దీనికి కూడా చాలా ప్రధానమైన కారణం ఉంది. వాటర్ బోర్డ్ బ్యాంక్‌రప్ట్ లోకి రావడానికి కారణం బోర్డు అధికారులు, ఈ ప్రభుత్వమే అని మనవి చేస్తున్నాను. ఇందులో అవకతవకల విషయం చెబుతున్నాను. వాటర్ బిల్స్ గుడివాడలో ప్రింట్ అయి రావాలి. హైదరాబాద్ హైటెక్ సిటీ. దీనికి బిల్స్ గుడివాడ నుంచీ వస్తాయి. వీటికి నెలకు రు.40 లక్షలు చెల్లిస్తున్నారు. చెప్పండి ఇది ఎంతవరకు సమంజసం? 3.50, 4.00 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి మీరు కంప్యూటర్స్ కొన్నారు. వాటిలో ఎన్ని ఫంక్షన్ చేస్తున్నాయి? ఈ రాష్ట్ర ప్రజల డబ్బు దుర్వినియోగం చేస్తున్నారు. మీరు చేసే తప్పుడు విధానాల వల్ల జంట నగరాల ప్రజల మీద ఆర్థిక భారం పడుతున్నది. ఈ రకమైన వాతావరణం బోర్డులో ఉంది. ఆ గుడివాడకు చెందిద వ్యక్తి ఎవరో ఇప్పటివరకు అర్థం కావడం లేదు. నేను ఫ్యాక్ట్స్ చెబుతున్నాను. బోర్డు అధికారికి అతను చాలా దగ్గర బంధువు. ఇప్పటి వరకు బిల్స్ రాకపోవడానికి కారణం ఏమిటి? ఎవరైతే బిల్స్ కరక్టుగా కడతారో వారికి టైమ్‌లో బిల్స్ పంపించండి. రెవిన్యూ రికవరీ చేయండి. కట్టని వారు ఎలాగూ కట్టరు. టైమ్‌కి కట్టే వారితో కట్టించుకుని బోర్డు సక్రమంగా నడిచే ఆలోచన చేయండి. లేకపోతే ఈ భారం అల్టిమేట్‌గా ప్రజల మీద పడుతుంది.

ఈ మధ్య కాలంలో సింగపూర్ నుంచి కోట్ల రూపాయలు ఖర్చు చేసి మీటర్స్ పర్చేజ్ చేశారు. ఎన్ని ఫంక్షన్ చేస్తున్నాయి? ఈ యొక్క బల్క్ ఫ్లో గురించి వాటర్ మీటర్స్ పెట్టారు. దీని ఖర్చు చూసినట్లయితే రు. 6.00 కోట్లు. దీనిలో మంజీరా, సింగూరు అదే విధంగా ఇతరత్రా సంబంధించి మనకు సిటీ సరౌండింగ్స్‌లో ట్రంక్ మేనేజర్స్ ఉన్నారు. ఈ రు. 6 కోట్లు ఎందుకు ఖర్చు పెట్టారు అంటే స్టాఫ్ ట్రైనింగ్ గురించి అట. నేషనల్ బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్ కంపెనీ ఉంది. దానిలో పెట్టవచ్చు. లేకపోతే చెన్నారెడ్డి ఇన్‌స్టిట్యూట్‌లో ట్రైనింగ్ ఇవ్వండి ఇంకా ఇతర సంస్థలు ఉన్నాయి. అందులో ఇవ్వండి. ట్రైనింగ్ గురించి రు.6.00 కోట్లు అంటే ఎవరు మింగారు? ఎంతమందికి ట్రైనింగ్ ఇచ్చారు? మన దగ్గర ఇంజినీరింగ్ స్టాఫ్ లేరా? కేవలం ట్రైనింగ్ గురించి రు.6.00 కోట్లు ఖర్చు పెట్టే ఆలోచన ఉంటే ఏ రకంగా ఈ సంస్థ నడుస్తుంది? గౌరవ మంత్రి గారు ఒక సందర్భంలో చెప్పడం జరిగింది. జంట నగరాలలో ఈ మధ్య కాలంలో బిల్స్ వస్తున్నాయి. ఎక్కడ చూసినా వాటర్ సప్లయ్ లేదు. ఎక్కడ చూసినా లీకేజీలు వస్తున్నాయి. గ్రూప్ హౌసింగ్ స్కీమ్ గురించి కేవలం లక్ష రూపాయలు ఖర్చు పెట్టి వాటర్ లైన్ ఇవ్వమంటే మాకు కెపాసిటీ లేదు శాంక్షన్ చేయలేము అని డివిజినల్ మేనేజర్ చెబుతున్నారు.

ఉ. 11.30

ప్రజలకు కావలసిన సౌకర్యాలు కల్పించే విషయంలో రాష్ట్ర ప్రభుత్వానికి బాధ్యత లేదా అని అడుగుతున్నాను. ఎన్ని సందర్భాలలో మేము అడిగినప్పటికీ, జంటనగరాల ప్రజల విషయంలో ఈ ప్రభుత్వం సవతి తల్లి ప్రేమ చూపిస్తున్నది. ప్రభుత్వ

విధానం ఏమిటో స్పష్టం చేయవలసిన అవసరం వుంది. ఎంతమంది మంత్రులు హామీలు యిచ్చినప్పటికీ ఆ హామీలు నీరుకారి పోయి హామీలుగానే మిగిలిపోతున్నాయి. ఈ నీటి కొరతను నివారించడానికి ఎంత సమయం తీసుకుంటారు? మనకు కావలసిన జియండి వాటర్ సప్లయ్ చేసే విషయంలో ఏమి చర్యలు తీసుకుంటున్నారు? మనకు ప్రస్తుతం రోజుకు 195 జియండి వాటర్ అవసరం గాకా అంతమేరకు సరఫరా కావడం లేదు. అందుకు ఎన్నో కారణాలు చెబుతున్నారు. మీ ప్రభుత్వ అధికారుల అవినీతికి, సక్రమంగా నీటి సరఫరా కాకపోవడానికి మీరే బాధ్యతవహించవలసి వుంటుంది. కృష్ణానదీ జలాలను జంటనగరాలకు తీసుకువచ్చే విషయంలో వైట్ పేపర్ యిస్యూ చేయవలసిందిగా కోరుతున్నాను. మీరు నీటికి సంబంధించి నిర్దిష్ట కార్యక్రమాలు చేపట్టకపోతే రాబోయే పరిణామాలు చాలా ఘోరంగా వుంటాయి. వాటర్ బోర్డ్‌లో యూనియన్ వారు ధర్నా చేశారు. బోర్డ్‌ను ప్రైవెటైజ్ చేస్తే రాబోయే పరిణామాలు దారుణంగా వుంటాయని వారు హెచ్చరించారు. బోర్డ్ రిఫార్మ్స్ పేరుతో ప్రైవెటైజ్ చేస్తున్నారు. నిజాం కాలంలో కొన్ని కండిషన్స్, గైడ్‌లైన్స్ పెట్టి బోర్డును ప్రభుత్వానికి అప్పగించడం జరిగింది. బోర్డును ఎట్టి పరిస్థితిల్లోను ప్రైవెటైజ్ చేయకూడదని చెప్పడం జరిగింది. జంటనగరాల ప్రజలను దృష్టిలో పెట్టుకొని ఉస్మాన్‌సాగర్, హిమాయత్ సాగర్ ఆనాడు యివ్వడం జరిగింది. ముఖ్యమంత్రిగారు మంచి నీటి విషయంలో ఎన్నో చెబుతూ వుంటారు. ప్రభుత్వం కమిట్‌మెంట్‌తో పనిచేస్తుందని చెప్పారు. ప్రొహిబిషన్ విషయంలో కూడా ఎట్టి పరిస్థితుల్లోనయినా టోటల్ ప్రొహిబిషన్ ప్రవేశ పెడతామన్నారు. స్వర్గీయ యన్. టి. రామారావుగారి ఆదేశాలకు అనుగుణంగా నడుచుకుంటామని అన్నారు. దాని విషయంలో ఏమి జరిగిందో తెలియంది కాదు. మంచినీటి కంటే స్పీడ్‌గా మద్యం ప్రవహిస్తోంది. ఈనాడు ఆ రకమైన వాతావరణాన్ని సృష్టించారు. ఇప్పటికైనా మీరు రు. 620 కోట్ల ఖర్చుతో జంటనగరాలకు మంచినీటిని తెచ్చే కార్యక్రమానికి సంబంధించి ఏమి చేయబోతున్నారు, ఇప్పటివరకు ఎంత డబ్బు కలెక్ట్ చేశారు? స్టేట్‌మెంట్‌లో ప్రజల కంట్రిబ్యూషన్ అవసరమని చెప్పడం జరిగింది. మీరు ఏమి సౌకర్యాలు యిస్తున్నారు? బేసిక్ ఎమినిటీస్‌ను మీరు ప్రొవైడ్ చేయనప్పుడు ప్రజల కంట్రిబ్యూషన్ ఎలా ఎక్స్‌పెక్ట్ చేస్తున్నారు ? వారికి బేసిక్ ఎమినీటీస్ ప్రొవైడ్ చేయండి, మేము ప్రజల సహకారం కోరతాము. ఫలానా ఫెసిలిటీస్ వస్తున్నాయని చెప్పి ప్రజల నుండి డబ్బు దండుకోవడమే ప్రభుత్వం కార్యక్రమంగా పెట్టుకుంది. ప్రజల సౌకర్యాల విషయంలో టోటల్‌గా నిర్లక్ష్యం చేస్తున్నారని మనవిచేస్తున్నాను. ప్రజల విషయం ఆలోచించండి. సామాన్య ప్రజల ఆవేదనను అర్థం చేసుకోండి. నేను నిన్న రైల్వే క్వార్టర్స్‌కు పోయాను. అక్కడి వారు కిలోమీటర్ దూరం నుండి నీరు మోసుకొని తెచ్చుకుంటున్నారు. '' జన్మభూమి '' '' ప్రజలవద్దకు పాలన'' సందర్భంగా రిప్రజెంటేషన్స్ రావడం లేదా అని అడుగుతున్నాను. మీ ప్రభుత్వం ఏమి చేస్తోందని అడుగుతున్నాను. జన్మభూమి సందర్భంగా మునిసిపల్ మంత్రిగారు సర్‌ప్రైజ్ విజిట్స్ చేశారు. ముఖ్యమంత్రి సర్‌ప్రైజ్ విజిట్స్ చేశారు. ప్రజల ద్వారా వినతిపత్రాలు వచ్చాయా, లేదా అని అడుగుతున్నాను. ప్రజలు ఎన్నో వినతిపత్రాలు యిస్తున్నారు. మంత్రివర్యులు విజయరామారావు గారు యిప్పుడు సభలో లేరు. ఆయన నా నియోజకవర్గంలోని ఒక కాలనీకి వచ్చినప్పుడు 24 గంటల్లో పైప్‌లైన్ వేయిస్తామని అన్నారు. 24 గంటలు కాదు కదా, 24 రోజులు కూడా గడచిపోయి చాలా రోజులైంది. ఇంతవరకు పైప్‌లైన్ రాలేదు. దయచేసి ఆత్మ పరిశీలన చేసుకోవలసిందిగా కోరుతున్నాను. ఫాల్స్ ప్రామిస్‌లు చేయడం సమంజసమా? బాధ్యతగల మంత్రులు బాధ్యతారహితంగా ప్రవర్తించడం సమంజసమా? ప్రభుత్వం ప్రజలకు ఏరకంగా జవాబుదారీగా వుంటుంది? వాటర్ బోర్డ్‌లో సిస్టం పూర్తిగా ఫెయిల్ అయిందని మనవిచేస్తున్నాను. జంటనగరాల ప్రజల మంచినీటి అవసరాల విషయం యిప్పటికైనా ఆలోచించండి. రాజకీయంగా మిమ్మల్ని మేము విమర్శించాలనేది మా వుద్దేశం కాదు. వాటర్‌ఫెసిలిటీస్ లేని చోట్ల ఆ ఫెసిలిటీస్ కల్పించడం కోసం ప్రభుత్వం మంచి వుద్దేశంతో ముందుకు రావలసిన అవసరం వుంది. మీరు గత నాలుగు సంవత్సరాలుగా యిస్తున్న స్టాటిస్టిక్స్ ఒకటిగానే వుంది. మార్పులు ఏమీ లేవు? మీ ప్రభుత్వం గత నాలుగు సంవత్సరాలుగా ఏమీ చేయలేదని, అల్టిమేట్‌గా ఫెయిల్ అయిందని మీరే ఒప్పుకుంటున్నారు. ప్రభుత్వం ఫెయిల్ అయిందని, వారి అసమర్థత యిందులో కనబడుతోందని మనవి చేస్తున్నాను. ఇది అసమర్థ ప్రభుత్వమని మనవి చేస్తున్నాను. ఉదార హృదయంతో ముందుకు రావలసిన బాధ్యత ప్రభుత్వం పైన వుంది. బేసిక్ ఎమినిటీస్ లేనందున ప్రొవైడ్ చేయవలసిందిగా అడుగుతున్నాను. నేను స్టాటిస్టిక్స్‌లోకి టోటల్‌గా పోలేదు. నేను సామాన్య ప్రజల ఆవేదనను మాత్రమే తెలియజేస్తున్నాను. నిన్న వెంకటేశ్వరరావు గారు మాట్లాడుతూ ఒక విషయం చెప్పారు. మంజీరా నుండి నీరు తెస్తే నిజామాబాద్, ఆ సరౌండింగ్స్ వారు

గగ్గోలు పెట్టారు. హైదరాబాదులో వుంటూ నీరు త్రాగుతారు. మంజీరా నుండి, సింగూరు నుండి జంటనగరాలకు నీరు రావద్దని గగ్గోలు పెడతారు. దానికి సంబంధించి మంత్రిగారు ఆమరణ నిరాహారదీక్ష చేశారు.

డాక్టర్ కె. లక్ష్మణ్: విచిత్రం ఏమంటే , రాజకీయాలకు అతీతంగా హైదరాబాదుకు నీరు తీసుకురావడానికి కాంగ్రెస్ పార్టీ సహకరిస్తే నీరు వచ్చేది. హైదరాబాదుకు ప్రాతినిధ్యం వహించే నాయకులు సింగూరు వద్దకుపోయి ధర్నాలు చేశారు. అక్కడ నుండి పైప్‌లైన్ వేయవద్దని, హైదరాబాదుకు చుక్క నీరు యివ్వవద్దని అక్కడకు పోయి ధర్నాలు చేస్తారు. హైదరాబాదుకు నీరు యివ్వవద్దంటారు. కాంగ్రెస్ ఈ రకంగా ద్వంద్వ వైఖరిని అవలంబించడం మంచిది కాదు. నీటికొరకు రాజకీయాలు చేయవద్దు. అక్కడ ఒక మాట, యిక్కడ ఒకమాట మాట్లాడడం మంచిది కాదు. సింగూరు దగ్గర ఫోటోలు దిగి, ధర్నాలు చేసి, ఇక్కడకు వచ్చి నీరు కావాలంటారు. కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధితో వ్యవహరిస్తే తప్పకుండా ఈ సమస్య పరిష్కారమవుతుందని తెలియజేస్తున్నాను.

డాక్టర్ పి. శంకరరావు : అధ్యక్షా, లక్ష్మణ్ గారు చాలా అపోహతో వున్నారు. కాంగ్రెస్ పార్టీ హయాంలో భవనం వెంకట్రామ్ గారు ముఖ్యమంత్రిగా వుండగా వాటర్ బోర్డ్ వేశారు. నాన్ అఫిషియల్ మెంబర్‌గా నేను కూడా ఆ కమిటీ లో వున్నాను. నాళం కృష్ణారావు గారు చైర్మన్‌గా వున్నారు. మేము చేసిన ప్లాన్స్‌ను ఈ ప్రభుత్వం అమలు చేసి వుంటే, యిప్పుడు ఈ పరిస్థితి వచ్చి వుండేది కాదు. 1983లో స్వర్గీయ యన్.టి. రామారావు గారు వాటర్ బోర్డ్‌ను డిజాల్వ్ చేశారు.

శ్రీ డి. నాగేందర్: అధ్యక్షా, నాకు ఒక విషయం అర్థం కావడం లేదు. లక్ష్మణ్ గారు ట్రెజరీ బెంచెస్‌కు చెందిన వారా లేక వేరే పార్టీకి చెందిన వారా? మెదక్, నిజామాబాద్ వాసులు జంటనగరాలకు త్రాగునీటిని తీసుకురావడం విషయంలో ఎప్పుడూ వ్యతిరేకించలేదు. నేను చాలా స్పష్టంగా , కేటగారికల్‌గా చెబుతున్నాను.
ఉ.11.40

జంటనగరాలకు మంచినీరు కావాలనే మా డిమాండ్, ఇంతకు ముందు ఉంది, ఇప్పుడూ ఉంది, ఎప్పుడూ ఉంటుంది. మా కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ అదే చెపుతున్నది. కాని అక్కడ ఉన్నటువంటి ఆ జిల్లాకు సంబంధించిన శాసనసభ్యులు తమకు ఇరిగేషన్ కు వాటర్ కావాలని, జంటనగరాలకు మంచి నీరు వద్దంటూ మండవ వేంకటేశ్వరరావులాంటి వాళ్లు ఆనాడు ఆమరణ నిరాహార దీక్ష చేసిన విషయం మీకు తెలియచేసుకుంటున్నాను. అయ్యా, మీ డిస్ట్రిక్ట్ మాత్రం సస్యశ్యామలంగా ఉండాలా? ఆంధ్ర రాష్ట్రం మొత్తం సస్యశ్యామలంగా ఉండాలని కోరుకునే వాళ్లల్లో మేము ముందు ఉంటాం . అన్నపూర్ణగా పేరొందిన ఆంధ్రప్రదేశ్‌లో అన్నమో రామచంద్రా అన్న గతి పట్టడానికి కారణం మీరు కాదా? మీ పుణ్యమే ఇది..........

(అంతరాయం)

ఆంధ్రప్రదేశ్‌కు రైతులే వెన్నముక అని చెప్పుకునే ఈ ప్రభుత్వాలు రైతులకిచ్చే సబ్సిడీలను ఎత్తివేస్తుంటే ఇంకా ఏమి చెప్పాలి అధ్యక్షా?

శ్రీ ఎం . వేంకటేశ్వరరావు : అధ్యక్షా, మంచి నీళ్లకు ప్రయార్టీ ఇవ్వవలసిందే. దానిని కాంట్రవర్సీ చేయడం కరెక్టు కాదు. కాని అదే సందర్భంగా శంకర్‌రావుగారు చెప్పిన దానికి కొంచెం సప్లిమెంట్ చేస్తాను. జంటనగరాలకు మంచి నీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలంటే, కేవలం మంజీరా నీరే కాదు, కృష్ణా, గోదావరి నదుల జలాలే శరణ్యం తప్ప నిజాం సాగర్ వల్ల సాధ్యం కాదనేది మా ఉద్దేశ్యం . కరంజా పేరు మీద కాని ఇతరత్రా కాని హైదరాబాద్‌కు మొత్తం 28 టి.ఎం .సి.ల నీరు హైదరాబాద్‌కు వస్తున్న సందర్భంలో 20 టి.ఎం .సి.ల నీరు నదిలోకి పోతున్నది, కాబట్టి శాశ్వత పరిష్కార చర్యగా, కృష్ణా, గోదావరి

నదుల నీరే గత్యంతరం అని చెప్పడం జరిగింది. ఇప్పటికే డెడ్ స్టోరేజ్ స్థాయికి చేరుకున్న నిజాంసాగర్ నుండి మళ్లీ మరొక పైపులైన్ వేసి నీటిని డైవర్ట్ చేస్తే, నిజాంసాగర్ క్రింద ఉన్న ప్రాంతాలన్నీ ఎడారులైపోతాయి అప్పుడు అనుకున్నాం, ఇప్పుడూ అనుకొంటున్నాం . రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాలకు కాని, హైదరాబాద్ జంటనగరాలకు కాని అదనంగా మరో అయిదు, పది టి.ఎం .సి.ల నీరు తేదలచుకొన్నప్పుడు కృష్ణా జలాలే శరణ్యం అనుకున్నాం . కాబట్టి మళ్లీ ఈ ఇష్యూ గురించి అనవసరంగా డిస్కస్ చేసి మాట్లాడటం భావ్యం కాదు. వాస్తవాలు ఆలోచించుకోవాలి. అందరం కలసి కృష్ణా జలాలను హైదరాబాద్‌కు ఎలా తీసుకొని రావాలో వర్కవుట్ చేద్దాం . అంతే తప్ప, మీరెంత, మేమెంత అనుకొంటే పనులు జరగవు. శంకర్‌రావుగారు మాట్లాడుతూ, 1983లోనే ఎన్.టి.రామారావుగారు వాటర్‌వర్క్స్ బోర్డును తీసివేశారని అన్నారు. మీకు జ్ఞాపకం ఉండే ఉంటుంది. 1976లోనే కర్ణాటక, ఆంధ్ర రాష్ట్రాలనుకొన్నాయి 20 టి.ఎం .సి.లు మాత్రమే డైవర్ట్ చేసుకోవాలి, అంతకంటే ఎక్కువ డైవర్ట్ చేస్తే నది ఎండిపోతుందని......

డా. పి. శంకర్‌రావు : భవనం వెంకట్రామ్‌గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే బోర్డును పెట్టారు. ...

శ్రీ పి. గోవర్ధన్‌రెడ్డి (మునుగోడ్) : దయచేసి ఒక్క నిమిషం ఇవ్వండి ....

ఛైర్మన్ : ప్లీజ్ టేక్ యువర్ సీట్ ...

డా.పి. శంకర్‌రావు : సార్, వారు నా పేరు తీశారు. నాకు అవకాశం ఇవ్వండి....

శ్రీ పి.వేణుగోపాల్‌రెడ్డి (రాయదుర్గ్) : సార్, నాకు అవకాశం ఇవ్వండి, నేను మంచి సలహా ఇస్తాను.

CHAIRMAN : Please cooperate with the Chair. మీరు కూర్చోండి. మీకు ఇస్తాను.

శ్రీ పి.వేణుగోపాల్‌రెడ్డి : అధ్యక్షా, మంచి సలహా ఇస్తాను. నేను 1983 నుండి శాసనసభ్యుడిగా ఉన్నాను. అప్పటి నుండి కూడ హైదరాబాద్ జంటనగరాలకు మంచి నీటి సరఫరా గురించి ఈ అసెంబ్లీలో డిస్కషన్ జరుగుతూనే ఉంది. దయచేసి ఒకసారి ఆలోచన చేయమని కోరుతున్నాను. కృష్ణా నదిలో ఇప్పటికే వాటర్ లేదు. అయితే గోదావరిలో ఉంది. కృష్ణా నది నుండి తీసుకొని వస్తే, గోదావరి కంటె 20,25 శాతం ఖర్చు ఎక్కువవుతుందని సర్వే రిపోర్టులు కూడ ఉన్నాయి. దయచేసి కృష్ణా నదిని వదిలిపెట్టి, గోదావరి నుండి తీసుకొని వస్తే, అది పర్మినెంట్ సొల్యూషన్ అవుతుంది.

శ్రీ పి. గోవర్ధన్‌రెడ్డి : అధ్యక్షా, ఇక్కడ ఒక ఇంపార్టెంట్ ఫ్యాక్ట్ ఉంది. దానిని ఆలోచించాలి. ఇప్పటికే నిజాంసాగర్ ప్రాజెక్టు క్రింద దాదాపు 50 శాతం ఆయకట్టు గోవిందా అయింది. ఆ తరువాత సింగూర్ డ్యామ్ కట్టడం వల్ల నిజాంసాగర్ క్రింద ఉన్న మిగిలిన ఆయకట్టు అంతా పోయింది. తరువాత మెదక్ జిల్లాలో 50 వేల ఎకరాలకు నీరు ఇస్తామన్నారు, ఇవ్వలేదు, అది కూడ పోయింది. ఆ రోజున ఏమి చెప్పారు--మంజీరా నుండి కేవలం ఒక పైప్ మాత్రమే వేసి జంటనగరాలకు త్రాగునీటిని అందిస్తామన్నారు. ఆ తరువాత నాలుగు పైపులు వేసి నీటిని సప్లయ్ చేస్తున్నారు. ఇప్పుడు ఇంకొక పైప్ వేస్తామంటున్నారు. దాని మీదే మా అబ్జెక్షన్ అంతా. కృష్ణా నదిలో నీరు ఉంది. 400 టి.ఎం .సి.ల డెడ్ స్టోరేజ్ నుండి కూడ తీసుకోవడానికి అవకాశం ఉంది. తెలంగాణా జిల్లాలకు నష్టం చేసి, హైదరాబాద్ సిటీకి నీళ్లు ఇస్తామని చెప్పడం అంత ధర్మం కాదు.

శ్రీ ఎం. వేంకటేశ్వరరావు : అధ్యక్షా, ఈ ఇష్యూ గురించి ఇంకా ఎక్కువగా చర్చించడం అంత భావ్యం కాదు. వేణుగోపాలరెడ్డిగారు చెప్పినట్లుగా కృష్ణా జలాలా, గోదావరి జలాలా అని చర్చించడం జరిగింది. చెన్నారెడ్డిగారు విజయభాస్కరరెడ్డిగార్లు ముఖ్యమంత్రులుగా ఉన్నప్పుడు కృష్ణా నదీ జలాలనే తీసుకొని రావాలని చెప్పి అక్కడ పునాదులు కూడ వేయడం జరిగింది. కాబట్టి ఇక ఈ ఇష్యూ పైన అనవసరంగా చర్చించడం అంత భావ్యం కాదు. నిజాంసాగర్ డెడ్ స్టోరేజ్ నుండి కూడ వాటర్‌ను తీసుకొని హైదరాబాద్‌కు తీసుకొని వచ్చే విషయంలో కంట్రవర్సీ చేయడం మంచిది కాదు. ఇంతకన్నా ఫీజిబుల్‌గా ఉండే స్కీమ్స్ గురించి మాట్లాడితే బాగుంటుంది. గతంలోనే అసెంబ్లీలో అందరూ యునానిమస్‌గా తీర్మానం పాస్ చేసుకొన్న దాంట్లో కాంట్రవర్సీగా మాట్లాడటం మంచిది కాదు. .....

శ్రీ డి. నాగేందర్ : సార్ , ఇది చాల దురదృష్టకరం . జంటనగరాల ప్రజల సమస్య చర్చకు వచ్చినపుడు ప్రతి వారు తమ ఆందోళనను వ్యక్తం చేస్తున్నారు , శాశ్వత పరిష్కారం కావాలంటున్నారు. కాని ఎటువంటి చర్య తీసుకోవడం లేదు. క్లారిఫికేషన్స్‌తోనే మన టైమ్ అంతా అయిపోతున్నది. 1996--97 వరకు .......

శ్రీ ఎన్.ఇంద్రసేనారెడ్డి : అధ్యక్షా, నాకు ఒక్క నిమిషం టైమ్ ఇవ్వండి. ..

శ్రీ డి. నాగేందర్ : ఇదేమిటి అధ్యక్షా?

ఛైర్మన్ : వారు ఫ్లోర్ లీడర్. మాట్లాడనీయండి.

శ్రీ ఎన్.ఇంద్రసేనారెడ్డి : అధ్యక్షా , హైదరాబాద్‌కు మంచి నీళ్లు ఇచ్చే విషయంలో కృష్ణా నీళ్లా, గోదావరి నీళ్లా అంటూ కాంగ్రెస్ పార్టీ మొదటి నుండి పేచీ పెడుతూనే ఉంది. ఒకసారి గోదావరి అంటారు, ఇంకొకసారి కృష్ణా అంటారు. ఇప్పుడు కూడ వేణుగోపాలరెడ్డిగారు కృష్ణా అని, కాదు గోదావరి అని గోవర్ధన్‌రెడ్డిగారు అంటున్నారు. ఈ విషయంలో వాళ్లకు వేరే అభిప్రాయాలుంటే, బయట సెటిల్ చేసుకొని వచ్చి మాట్లాడితే బాగుంటుంది. అసలు హైదరాబాద్ సిటీ గురించి వారికి ఎటువంటి అవగాహన లేదు. ఎప్పటికపుడు పేచే పెడుతూ ఉంటారు. ఎప్పటికీ ఈ సమస్య సెటిల్ అవుతుంది? కాబట్టి వెంటనే సబ్జెక్టును చేపట్టి హైదరాబాద్ సిటీకి ఎట్లా నీళ్లు తీసుకొని రావాలో చూడండి. మేము టేయిల్ ఎండ్‌లో ఉన్నాం . రోజూ మా దృష్టికి మంచి నీటి గురించి అనేక ఫిర్యాదులు వస్తున్నాయి.

ఉ.11.50

శ్రీ డి. నాగేందర్ :- అధ్యక్షా, ఇది దురదృష్టకరమైన విషయం. ఆనాడు ఎన్‌టి రామారావు గారు మమ్మల్ని కన్‌ఫ్యూజన్‌లో పడేశారు. కృష్ణా నది వద్ద, గోదావరి వద్ద కూడా ఫౌండేషను స్టోన్సు వేశారు. అప్పటి నుంచి మేము కొట్టుకుని కొట్టుకుని చస్తున్నాం.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :- గోదావరిలో ఎక్కడ వేశారు? You cannot mislead the House.

శ్రీ గద్దె బాబూరావు (చీపురుపల్లి) :- రెండు చోట్ల వేయలేదు. అవాస్తవాలు చెబుతున్నారు. వాళ్లే మోసాలు చేశారు.

శ్రీ డి. నాగేందర్ :- 1996-97 వరకూ బోర్డు లాభాలలో ఉంది. ఈ రోజు బోర్డులో లాభాలు రాకపోవడానికి కారణం ఎవరు? సుమారు రూ.11 కోట్లు ప్రతి సంవత్సరం బోర్డుకు ఆదాయం వచ్చేది 1997 వరకూ. మరి ఈ 3 సంవత్సరాలలో

ఎందుకు రావడం లేదు? దీనికి కారణం ఎవరు? నేను కోరేది, కన్‌ఫ్యూజన్ క్రియేట్ చేయవద్దు. జిల్లాలలోఉన్న వారికి ఇరిగేషను అవసరాలున్నాయి. సస్యశ్యామలంగా ఉన్న ఆంధ్రరాష్ట్రాన్ని మనం ఎడారిగా మార్చాం. అదీ మీ పుణ్యమా అని మీరు అధికారంలోకి వచ్చాక జరిగింది. నిన్ననే డ్రౌట్ గురించి కూడా చర్చించాం. ఇప్పటికైనా వైట్ పేపర్‌ను టేబిల్ మీద ప్లేస్ చేయండి. కృష్ణా నదీ జలాలు తెస్తామని కేటగారికల్‌గా ఎష్యూరెన్సు ఇవ్వవలసిన బాధ్యత ఈ ప్రభుత్వం మీద ఉంది. లేని పక్షంలో రేపు హైదరాబాదు సిటీలో తీవ్రంగా జరగబోయే నిరశనలను మీరు ఎదుర్కోవాలి. కాబట్టి కళ్లు తెరవండి. దయచేసి ఆలోచించండి. బోర్డులో అవినీతి మీ దృష్టికి తెచ్చాను. బోర్డులో కోట్లాది రూపాయలు మిస్యూజ్ అవుతోంది.

CHAIRMAN: Don't deviate from the subject, Mr.Nagender.

SRI D. NAGENDER: I am talking about Water Supply Board only. I am not deviating from the subject. నేను తమరి ద్వారా కోరేది, సి.జి.ఎం. జి.కె. రావు ఉన్నారు. వారి పరిస్థితి ఏమిటి?

CHAIRMAN: Why are you raising some complaint against some officers? We are least concerned about them.

SRI D.NAGENDER: They cannot misuse the funds. Being a responsible legislator, I got every right to raise it. నేను చెప్పేది ఫైనాన్సులో నాగేశ్వరరావు గారి బంధువు గుడివాడలో ఉన్నారు. రూ.3 కోట్లతో కంప్యూటర్సు కొన్నారు. వాటిని కూడా ఐడిల్‌గా పెట్టారు. ఐడిల్‌గా ఎందుకు పెట్టారు?

CHAIRMAN: Yesterday you wasted time. Today also you are wasting time. Are you given opportunity only to waste time of the House?

SRI D.NAGENDER: Sir, this is an important issue. రూ.3 కోట్లతో కంప్యూటర్సు కొన్నారు. ఎందుకు వాటిని ఐడిల్‌గా పెట్టారు? ఫైనాన్సు మినిస్టరు గారున్నారిక్కడ. ఇది వాస్తవం కాదా? బోర్డు వాళ్లను అడగండి. ఐడిల్‌గా ఎందుకు పెట్టారు? దయచేసి ఇప్పటికైనా ఆలోచించి బోర్డులో ఉన్న ఫండ్సు ఎందుకు మిస్యూజ్ అవుతున్నాయో, ఎందుకు దుర్వినియోగం అవుతున్నాయో తెలుసుకుని, వాటికి బాధ్యులైన అధికారులపై యాక్షను తీసుకోండి.

( గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

మేడమ్ స్పీకర్ ః– మీరు వన్ అవర్ మాట్లాడతారా? How much time do you want to speak? దివాకరరెడ్డి గారూ మీరు చెప్పండి. డిస్‌కషన్ పూర్తి చేద్దామా వద్దా?

శ్రీ జె.సి. దివాకరరెడ్డి ః– చేద్దామండి. ఇంపార్టెంటు ఇష్యూ .

మేడమ్ స్పీకర్ ః– టైమ్ లిమిట్ లేదా? సభ్యులు ఎవరు కావాలంటే వారు మైక్ తీసేసుకోవడమేనా? మీరంతా కోఆపరేట్ చేయకపోతే ఎట్లా? How can he complete?

శ్రీ డి. నాగేందర్ః– మేడమ్ స్పీకర్, లాభాలలో ఉండేది బోర్డు.

మేడమ్ స్పీకర్ః– 1.30 గంటలకి డిస్కషన్ పూర్తి చేసుకుని, రిప్లయి వచ్చేక హౌస్ ఎడ్జర్న్ చేయాలి. ఇట్లా ఎంత సేపు?

శ్రీ డి. నాగేందర్ ః– మేడం, మీరంటే నాకు చాలా గౌరవం. కూర్చోమంటే కూర్చుంటాను. ఫరదర్‌గా ఏం మాట్లాడను. హైదరాబాదు సిటీ ప్రజల రెస్క్యూకి మీరు రావాలి. ఈ బోర్డు 1996–97 వరకూ లాభాలలో ఉండేది. రూ.11 కోట్ల లాభాలలో ఉన్న ఈ బోర్డు ఈ దీన పరిస్థితికి రావడానికి కారణం ఎవరు? కృష్ణా నదీ జలాల విషయంలో ప్రభుత్వానికి ఎన్నోసార్లు చెప్పాము. బోర్డులో అధికారులకు కార్లు ఇచ్చారు, సెల్‌ఫోన్లు ఇచ్చారు.

మేడమ్ స్పీకర్ ః– నాగేందర్ గారూ.

శ్రీ డి. నాగేందర్ ః– మేడమ్, మీరు కూర్చోమంటే కూర్చుంటాను.

MADAM SPEAKER: Yes, thank you very much.

మ. 12.00

SRI ASADUDDIN OWAISI (Charminar) : Thank you very much, Madam. At last my chance has come. Madam Speaker, I think in my 6 1/2 years of tenure of being a member of this august House for the first time we have now a discussison on city drinking water problem in a monsoon session. Otherwise it has become a habit that whenever we had a Budget session in the mid summer we always have a discussion on this. It becomes a customary thing. Now we have discussion in this session.

Madam, in the last thirty years various Governments have slept over this issue. They have not taken a decision in the last 30 years. Thirteen to fourteen years were wasted by the Telugu Desam Government and about 16 years by Congress Government. I would like to know from this Government whether they want to equal the Congress record of 16 years or before 16 years they want to solve the problem of Hyderabad City. In 1972, the then Chief Minister, Mr.P.V.Narasimha Rao constituted an expert committee under the Chairmanship of Sri K.V.Srinivasa Rao to consider and recommend alternative sources for augmenting the water supply for the twin cities. At that time, the Central Government wanted to locate an atomic power plant at Nagarjuna Sagar. The Government sought to explore various possibilities of drawing water from River Godavari as an alternative source. In the meanwhile, alternative sites were also identified at Somasila, Srisailam Dam site, Nagarjuna Sagar dam site on Krishna River, Sriramsagar Project, Ellampet Barrage and Lower Maner Dam on Godavari River. Again in 1983 when Sri N.T.Rama Rao was the Chief Minister he constituted an expert committee. The Committee submitted its report in 1987 and then the Chief Minister approved the scheme for drawal of 6.5 tmc of water in three phases from Nagarjuna Sagar. A foundation stone was laid in November,1988 for the first phase of lifting 5.5 tmc and Rs.200 crores were given. Then the Congress had come back to power. The then Chief Minister sought to reopen the issue by appointing a water and power consultancy services limited as an expert committee to study the dependability of both the sources, i.e., Krishna and Godavari. The report was given in March,1990. Before the scheme could see the light of the day it was decided to formulate independent proposals for drawing water from the Nagarjuna Sagar. In August,1994, the Chief Minister, Mr.Vijaya Bhaskara Reddy laid a foundation stone. Once again Telugu Desam came back to power. They played spoil-sport with Build, Own, Operate and Transport system. In 1996, Sri Chanbdrababu Naidu again placed the issue before World Bank and so far no action was taken on this. Despite numerous discussions taken place in this august House nothing concrete has been done.

Madam, today's statement given by the Minister for Municipal Administration talks about the Government funding to bring water from Singoor and Manjeera, i.e., 14 mgd of water. I would like to point out through you to the Minister that in the last year when discussion took place on the same issue a note was circulated to the Hon'ble Members which says that in the year 2001 deficit will be 60 mgd. But in today's note the Governmet says that the deficit is only 30 mgd. Why do you want to falsify the figures? Let us accept the reality that there is a severe problem of scarcity of drinking water. People are worried about the issue. Trying to give false figures will not solve the problem. Another important problem I would like to point out to the Government is that unless and until this project is taken up in the public sector and included as a State Plan the problem will not be solved. I am not worried about bringing 14 mgd of water from Singoor or Manjira. That is not a problem. Even if you are able to get it there will still be a shortfall in this year or next year. There will still be a shortfall of 75 mgd to 80 mgd of water. Madam Speaker, Rs.120 crores was given to Janmabhoomi. We know the results. Their own party men are against this programme during the review meetings. They have told the Hon'ble Chief Minister that it has not done wonders for them. In fact it has gone against them. The same amount of money of Rs.120 crores could have been allocated in the State Plan for solving the drinking water problem of Hyderabad City which is the capital of A.P.

Another important point in this note is that last time six months ago the cost of getting drinking water from Krishna was shown as Rs.680 crores. Now overnight within six months the cost of project increased to Rs.875 crores. I would like to know from the Hon'ble Minister how serious the administration is on solving the problem. It is very easy for all these Ministers to stand up and say that money is not a problem and getting power is not a problem. If money is not a problem for the Ministers why they took six months? Moreover, I am really surprised that at page 2 of annexure-1, the note says that financial institutions such as HUDCO, ICICI and UTI Bank expressed their willingness to fund the project on consortium basis. HUDCO and ICICI-- No problem. The whole country knows in what state the UTI is now. This is a clear reflection of reckless attitude of Government towards solving the serious and burning problem of drinking water. Unless and until the Government understands that access to water is a basic human right and that it cannot be denied and it is an asset which belongs to citizens, it cannot take sincere steps. In this note Madam Speaker at page 2(c) of annexure-1 it is said, "Government may take a decison regarding water tariff enhancement. Action: The proposals submitted for Water Works are under consideration". On page-3 they talk about sewerage cess enhancement for meeting O&M costs and debt servicing will also be worked out by the Board. Are you going towards privatisation? I would like to know from the Minister. The results are there for the Government to see. They have one puiblic utility privatised already. People are suffering in Andhra Pradesh. What are the results? The results are zero. I am talking about privatisation of electricity. The Government has gone on the path of privatisation of Hyderabd Metro Water Supply and Sewerage Board. As MLAs and elected representatives of the people of this august House we should know. We should be given information. The Government should confer with us. Let a meeting be called. We can give our opinion. How can you go overnight for privatisation? It is a basic right of the citizens. Moreover, wherever water is privatised, the results are there to see. For example take Philippines who are master-minded privatisation of water. That was completely a failure in Philippines. When you talk about subsidy, USA gives 10% subsidy on water. What will the cost of water when you are going to get if you get 45 mgd of water from Krishna? It will be Rs.24 for kilolitre. As of now the rate is Rs.2.67 for kilolitre. How will the people bear the cost? As of now by 10th of every month people are getting hard tax. They get electricity bill. Tomorrow we are going to get water bill. I request the Government through you that instead of going through all the financial institutions get a grant from DFID if possible because the common man of Hyderabad cannot bear the cost of Rs.24/- per kilolitre. Moreover, the Government is not understanding the severity of the scarcity of water. You talk about transparent administration. You talk about Government at the doorstep of the people. At 2.00 a.m. 50% area of Hyderabad and Secunderabad get water for 45 minutes or half an hour.

Madam, I am really surprised to read in this note that even raw water of the sources of drinking water was got tested and the test results showed that the raw water quality was safe and it was fit for

drinking purposes after necessary treatment. With the present water that is being supplied, people are falling sick. There are numerous reported cases of gastro enteritis. At 2.00 a.m. we get water, that too for half an our. If tomorrow there are going to be any riots, it is only on water. When there is alternative water supply why is that Water Works discontinued supply of water through water tanker system? It should continue the water tanker system because you do not have funds to lay down lines in the areas in which no water pipe line is there. If you want to discontinue water tanker system, there are more than 500 slums where there is no water. Overnight it was discontinued. I request the Hon'ble Minister once again to start the provision of water through water tankers. Regarding privatisation I want to know from the Minister what exactly is the policy of the Government towards privatisation. Are they really to go in for privatiation of the Board? You cannot give liquid assets into the hands of privatisation. There is no concrete policy towards solving the problem. Our party feels that getting water from Godavari river from Ellamapet may be looked into. The Hon'ble Member from Musheerabad pointed out that you talk about Vision -2020. In your own document mentions water requirement only for Hyderabad not for surrounding municipalities. Hon'ble Home Minister is an MLA from Medchal. People get continuous water supply in Hon'ble Home Minister's Constituency. This is very wrong. For the last five years I have been pointing out. Here we get only half an hour water supply. But there is 3 to 4 hours of water supply. This can be corroborated by Hon'ble MLA from Malakpet. We have been requesting for supply of water for more number of hours.

SRI T.DEVENDER GOUD: Madam Speaker, this is unfair on the part of Sri Asaduddin Owaisi to speak like this. You can verify how many hours we are getting water. In my constituency I am having most polluted area. There people are getting water in some areas once in 3 to 4 days, sometimes. That is the problem.

మ.12.10

శ్రీ ఎన్.ఇంద్రసేనా రెడ్డి ః అధ్యక్షా, హైదరాబాదు సిటీలో వున్న వారి కంటె పెరిఫరల్ ఏరియాలలో వున్న వారు బిల్స్ పే చేస్తున్నారు. ఒవైసీగారు చెప్పినట్లుగా దయచేసి హోమ్ మినిస్టర్‌గారి కాన్స్టిట్యుయెన్సీలో వున్న సిస్టమ్‌ను ఇంప్లిమెంట్ చేసి మమ్మల్ని ఫర్దర్‌గా ఇబ్బంది పెట్టకండి. 4 రోజులకు ఒకసారి కొన్ని ప్లేసెస్‌లో వాటర్ వస్తోంది. మా దగ్గర ఆ సిస్టమ్‌ను పెట్టి, వున్న సిస్టమ్‌ను డిస్టర్బ్ చేయవద్దని కోరుతున్నాను.

SRI ASADUDDIN OWAISI : Sir, anyhow the Hon'ble Home Minister had accepted the reality. He has in a way accepted that that the people of twin cities are not getting water supply properly.

I request the Government to kindly elaborate a point which was mentioned in the note. The word " privatisation " was used. I want to know as to what exactly meant by that ? What exactly the meaning that the Government want to convey to us. Secondly, Sir, there are unserved areas in Hyderabad and Secunderabad, such as, Aghapura, Subhanpura etc. I would request the Hon'ble Minister to kindly accompany me. There are areas, in which pipelines were laid and surprisingly, overnight they were being taken away. This happened in Subhanpura. Yesterday, I was there. Overnight , the pipelines which were laid there were being taken away by the officials. I do not know the reasons for that.

Madam Speaker, people in many areas of the city would get water in the middle of the night, that too for half-an-hour duration. In order to make the matters further worse, the people residing in slums are getting dirty water to drink. For that also they have to wait in queues. Sir, next, I want to say something about the word "low pressure." Whenever, we would lodge a complaint with the Board officials (Water Works) with regard to low pressure, the usual answer given to us is that the people are using motors, with the result the pressure is not building up. Sir, the people would use motors, when the presssure is low. If the water pressure is sufficient, no body would resort to motors. Therefore, it

is no dobut that the problem lies with the Department but not with the people. I would request the Government to kindly look into this thing.

Madam Speaker, last time when the Hon'ble Chief Minister visited the Old City, the people there had requested for a water line to be laid from Bahadurpura Cross Roads to Kishanbagh. The Hon'ble Chief Minister, being the king of Andhra Pradesh had categorically assured them that he would definitely give instructions to take up that work. But Madam Speaker, so far, not even a single work was taken up with regard to the same. Therefore, I would request the Honble Chief Minister and also the Minister for Municipal Administration, who is present here, to pass on necessary instructions to the officials concerned, to take up the above said pipeline work, as early as possible. Madam Speaker, money is not a problem for the above work, because the MCH had already given five crores of rupees. I, therefore, request the Hon'ble Minister to kindly convene a meeting with city MLAs and also with the MLAs representing Ranga Reddy District, in which the water problem may be discussed at length, and in which Members are able to offer their suggestions.

Sir, there is every need to streamline the water timings. People would generally prefer morning timings. But they do not want water to be supplied for a mere half-an-hour. It should be for a minimum of period of one hour. They do not mind, if water is supplied for one hour in alternate days. Madam, through you, I would request the Government to take necessary steps to draw water from Yellampalli Barrage.

Madam, we are against privatisation. We are also against effecting any increase in water tariff, because it will not do any good to the people of Hyderabad.

Madam, lastly, I would like to say that both the Congress and TDP have failed to solve the water problem of twin cities. I, therefore, like to assure the people of Hyderabad that in the coming Municipal Elections, we will have our own Mayor, who will solve this problem permanently. I would also like to assure that the Metro Water Works is going to be under the control of Municipal Corporation of Hyderabad, after Municipal Elections.

SRI N. INDRASENA REDDY : Madam Speaker, my good friend Sri Asaduddin Owaisi, had forgotten one thing. The Metro Water Works would never function as part of Municipal Corporation of Hyderabad. The first thing is, his Party could not get an opportunity to have Mayorship. That opportunity would be left to BJP.

(Laughter in the House)

SRI ASADUDDIN OWAISI : Madam Speaker, I do not question the integrity of my Hon'ble friend. He is an Hon'ble man. But what I am trying to say is, we have got a manifesto to put forward to the people of Hyderabad. But contrary to that, his Party is unable to put forward their manifesto, because they are not having their own manifesto . They wil have to accept Telugu Desam Party's manife sto.

(Laughter in the House)

శ్రీ డి.నాగేందర్ : మేడమ్ స్పీకర్, వీరిద్దరూ పగటి కలలు కంటున్నారు. హైదరాబాదు సిటీ ప్రజలు అలసిపోయారు. ఎంతోమంది వీళ్ల మాటలు నమ్మి బలైపోయారు. అల్టిమేట్‌గా వచ్చేది కాంగ్రెస్ పార్టీయే.

శ్రీ టి.దేవేందర్ గౌడ్ : మేడమ్ స్పీకర్, అసదుద్దీన్ ఒవైసీగారు , వారు మేయర్‌గా వస్తే వాటర్ తెస్తామని చెబుతున్నారు. He is totally incorrect. వారు వచ్చే ప్రసక్తే లేదు, తెచ్చే ప్రసక్తే లేదు. మేము, బి.జె..పి. వారు ఎట్లా అయినా సరే సాధిస్తాము. వారు ఖచ్చితంగా మాకు సపోర్ట్ చేస్తారు కాబట్టి కాంగ్రెస్ వచ్చే ప్రసక్తే లేదు. This Government is the only Government which can bring Krishna water to Hyderabad. మీరే చూస్తారు, ఎట్టి పరిస్థితులలోనూ మా మేయర్ వస్తారు. we will definitely bring Krishna Water to Hyderabad.

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, హైదరాబాదుకు సంబంధించిన మంచినీటి విషయంలో మన సభ్యులు మాట్లాడుతున్నది ఎట్లా వుందంటే, ఎల్లయ్యకు ఎడ్లు లేవు, మల్లయ్యకు బండ్లు లేవు, ఇద్దరూ బండి కట్టుకుని పోతాము అన్నట్లుగా, వీరిద్దరూ మేము తెస్తాము, మేము తెస్తామని అంటున్నారు. కాని స్పెసిఫిక్‌గా నేను చెప్పదలచుకున్నది ఏమిటంటే, హైదరాబాదుకు సంబంధించి మీరిద్దరూ పరిపాలన చేసారు. చెయ్యని వారు చెబితే నమ్ముతారు.

జనాభాకు సంబంధించి, హైదరాబాదు నగరంలో 1991 జనాభా లెక్కల ప్రకారం 43.00 లక్షలమంది వున్నారు. ఏటా 2.2 శాతం పెరుగుతూనే వుంది. ప్రతి సంవత్సరం 362 ఎం.జి.డి.ల నీరు వుంటేనే సరిపోతుంది కాని ఇప్పుడు మనం ఇస్తున్నది 206 ఎం.జి.డి.లు మాత్రమే. నికరంగా 40 శాతం మంచినీరు లోటుగా వుంది. ప్రత్యేకించి ట్రీట్‌మెంట్ విషయంలో కాని, పంపిణీ విషయంలో కాని, 50 శాతం నీరు వృధాగా పోతోంది. ఆ విషయం మంత్రిగారి దృష్టికి వచ్చి, ఏమైనా చర్యలు తీసుకున్నారా అంటే, ఎప్పుడూ లేకుండానే వుంటుంది.

పరిశ్రమలకు, వ్యాపార వర్గాల పెద్దలకు, పూర్తి స్థాయిలో నీరు వస్తోంది. పేదలకు అరగంట సేపు, గంటసేపు వస్తోంది. ఎప్పుడు వస్తాయో, ఎప్పుడు పోతాయో తెలియదు. అటువంటి పరిస్థితి వుంది. ప్రొటెక్టెడ్ వాటర్‌కు సంబంధించి 67 శాతం మాత్రమే ట్విన్ సిటీస్‌లో ఇస్తున్నారు. శివారు గ్రామాలలో 28 శాతం మాత్రమే ఇస్తున్న పరిస్థితి వుంది. ఇప్పుడు ఇబ్బందికరమైన పరిస్థితి వుంది, ప్రభుత్వం కూడా దీని గురించి ఆలోచించాలి. మీరు ఉవ్విళ్లూరినా, పగటి కలలు కంటూ ఇబ్బంది పెట్టకుండా సమస్యను చక్కదిద్దేలా చూడండి. సమ్మర్ వస్తే, హైదరాబాదుకు ఎప్పుడూ ఇబ్బంది వస్తూనే వుంది.

మ.12.20

సంవత్సరం పొడుగునా హైదరాబాద్‌కు ఉంది. ఒకవైపు హైదరాబాదు, సికిందరాబాదు కాకుండా ఇంకొకబాద్ సైబరాబాద్ అంటున్నాము. మరి సైబరాబాద్‌అంటే అయిపోతుందా. మంచినీటి సౌకర్యం ఏర్పాటుచేయని దయనీయస్థితిలో ఉన్నామనేది ఆలోచించవలసిన అవసరం ఉంది. అందుకు ప్రభుత్వం శ్రద్ధ చూపడం లేదు. ప్రభుత్వం ఇంతకుముందు అన్ని పక్షాలను పిలిపించి ముఖ్యమంత్రి ఆలోచించి ఒక ఖచ్చితమయిన ప్రోగ్రామ్‌ని తీసుకుంటామని చెప్పారు. కృష్ణా వాటర్‌కి సంబంధించి ఇప్పుడు అక్కంపల్లి రిజర్వాయరు నుండి వాటర్ తీసుకురావడానికి సోర్స్ ఉందని అప్పుడు విజయభాస్కరరెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు దీనికి ఒక ప్రయత్నం చేశారు. మేము వచ్చి మేము ప్రయత్నం చేస్తున్నామని అంటారు. పైప్‌లైన్స్ కోసం ల్యాండ్ అక్వైర్ అయింది. ఎందుకు పని ఆగిపోతుందో ఎవరూ చెప్పరు. ప్రజలను మభ్యపెడుతున్నారు. ఎలా ఉందంటే, బెల్లం లేకుండా బూరెలు చేసి ఇస్తారా ప్రజలకు అన్నట్లు ఉంది. వారు మభ్యపెడితే ప్రజలు ఎంత కాలం మభ్యపడతారుఅనేది ఆలోచించవలసిన అవసరం ఉంది. ఇంకా కొన్ని విషయాలు ప్రభుత్వం క్లారిఫై చేయాలి.

18 మాసాల్లో హైదరాబాద్ వాటర్‌వర్క్స్‌ని ప్రైవెటైజ్ చేయబోతున్నారు. ఇది అవునా, కాదా? ఒక్కసారి ఆలోచించమనండి.ఇది ఇప్పుడు రాలేదు. 1997లోనే హైదరాబాద్ నీరు మీద ప్రపంచబ్యాంక్‌కు సంబంధించిన పెద్దలు ఏరియాల్‌దీనార్, మరియాదాలేజ్ ఈ ఇద్దరు పరిశోధకులు మొత్తం అధ్యయనం చేసి ఒక పెద్ద పుస్తకం ఇచ్చారు. దీనికి సంబంధించి Urban trust water supply augmentation under pricing a case study of Hyderabad city of India మొట్టమొదట హైదరాబాద్ నీటిని అమ్ముకున్నారు. డాక్యుమెంట్‌గా తయారుచేశారు. ఇది అవునా, కాదా? తమరు ఒక్కసారి సెలవివ్వాలని కోరుతున్నాను. ప్రత్యేకంగా ఇప్పటికి అనేక విషయాలు చెబుతున్నారు. ఒక మాట చెప్పాలంటే ఇక్కడున్న కాంగ్రెస్ పెద్దలు ఎంత చెప్పినా, రంగయ్యనాయుడుగారు ఉన్న కాలంలో మంచి నీటికి సంబంధించి ప్రైవెటైజేషన్ కోసం పెద్ద ఎత్తున పథకం తయారయింది. ఇప్పుడు వారు 18 నెలల్లో ప్రపంచబ్యాంక్ ఆధీనంలో తయారుచేయడానికి సిద్ధంగా ఉన్నారు. నేను వాటి గురించి అడగడం లేదు. నాకు ఏమి అనిపిస్తుందంటే, ఇటువైపు వారు తప్పు చేసినా, అటువైపువారు తప్పు చేయాలనే ప్రయత్నం చేసినా, వాటిని సరిచేసుకోమని మన ప్రజలను ఆఖరికి నవాబు కాలంలో ఇచ్చిన మంచినీరు కూడా ఇవ్వని నిస్సహాయ స్థితిలో ఉన్నాము. ఇంకా హైదరాబాదు పొరుగున కూడా ఆలోచించవలసిన అవసరం ఉందా, లేదా? ఎందుకు ఆలోచించడం లేదు. కాంగ్రెస్‌వారు, తెలుగుదేశంవారుఅని అనడం కాదు. ప్రైవెటైజ్ చేయవద్దని, ఆలోచించమని కోరుతున్నాను.

గౌరవ మంత్రి విజయవాడ నుండి ఎలక్ట్రానిక్ మీడియాలో మాట్లాడినప్పుడు నేను చూశాను. విజయవాడ వాటర్ సప్లయికి సంబంధించి రు.5 కోట్లు పెట్టుబడి పెడితే రు.3 కోట్లు వచ్చింది, అమ్ముకుంటే ఏమి చేస్తారని మాట్లాడారు. అది వారి సొంత స్టేట్‌మెంట్. పక్కనే కృష్ణానది ఉన్నా అమ్మాలని ప్రయత్నం చేసినవారు కృష్ణానీటిని తేవడానికి ఉన్నారా? కాదు, ఇంకా పెద్ద ప్లాన్ తయారుచేస్తున్నారు. ఈ నీటికి సంబంధించిన టారిఫ్‌ను బాగా పెంచి దీనిని ప్రైవెటైజ్ చేసిన తరువాత వారి పుణ్యమాఅని కొద్దికొద్దిగా తగ్గించుకుంటూ పోతారా? ప్రైవేట్‌వారు గొప్పవారనిచెపేప ఒక కొత్త పద్ధతిని తయారుచేస్తున్నారు. అటువంటి మార్గాన్ని విడనాడకపోతే ప్రజలు వీరిని హైదరాబాదు నుండే కాదు, భారతదేశం నుండి తరిమివేసే కాలం వస్తుంది.

ఇవన్నీ గమనించాలని కోరుతున్నాను. దయచేసి వారు ప్రజలలో ఉండదలచుకుంటే ప్రజల కోసం పని చేయాలనుకుంటే మంచిగా చేయమనండి. ఒకవైపు నుండి విద్యుత్ ప్రైవెటైజేషన్, ఇంకోవైపు నుండి మంచినీరును 18 నెలల్లో ప్రైవెటైజ్ చేస్తారంట, పబ్లిక్ ఆఫీసెస్ ప్రైవేట్‌కు ఇద్దామని అంటే అది మంచిగా ఉండదు. ఇవన్నీ ప్రైవేట్‌కి ఇస్తే ఈ ఒక్క రాష్ట్ర ప్రభుత్వం మనకెందుకు, దానిని కూడా ప్రపంచబ్యాంక్‌కి లీజుకి ఇవ్వమనండి. చివరకు మనం చేసేదేమంటే, మనం ఖచ్చితంగా మంచినీరు ఇచ్చే విషయంలో నిస్సహాయులం అవుతాము. ఇంత పెద్ద సుందర నగరానికి ఒక వైపు ఉన్న నా నియోజకవర్గంలో ఫ్లోరిన్ నీటితో జనాలు చనిపోతున్నారు. హైకోర్ట్ చివాట్లు పెట్టినా తోయలేదు. కనీసం హైదరాబాదుకన్నా నీరు ఇవ్వడానికి చిత్తశుద్ధితో పని చేయమని తమద్వారా మనవిచేస్తూ, ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ ముగిస్తున్నాను.

శ్రీ ఎన్.ఎమ్.డి. ఫరూక్: అధ్యక్షా, గౌరవనీయులు డా.లక్ష్మణ్‌గారు, నాగేంద్రగారు, అసదుద్దీన్ ఒవైసీగారు, నర్సింహయ్యగారు ఈ రోజు జంటనగరాలకు మరియు రంగారెడ్డి జిల్లాలో 10 మున్సిపాలిటీలకు మంచినీరు విషయంలో ఈ రోజు గౌరవసభ్యులందరూ సలహాలు, సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ రోజు నేను ఇచ్చిన పాంప్లెట్‌లో అన్ని వివరాలు వివరంగా అందచేయడం జరిగింది. జంటనగరాలకు ఈ రోజు హైదరాబాదు, సికింద్రాబాదే కాకుండా ఎల్.బినగర్, గడ్డిఅన్నారం, కుత్బుల్లాపూర్, కుకట్‌పల్లి మునిసిపాలిటీలకు నీరు పంపింగ్ ద్వారా ఇవ్వడం జరుగుతోంది. మల్కాజ్‌గిరి, కాప్రా, ఆల్వాల్, రాజేంద్రనగర్, షేర్‌లింగంపల్లి, ఉప్పల్ మున్సిపాలిటీలకు అధిక ప్రమాణంలో నీటిని సరఫరా చేయడం జరుగుతోంది.

అక్కడ స్థానికంగా ఉండే పురపాలక సంఘం టారిఫ్ రేటు ఒక్కసారి చూసినట్లయితే, రు.80 నుండి రు.100 వరకూ వారు చెల్లించడం, అదే విధంగా కమర్షియల్, ఇండస్ట్రీస్‌వారు అధికంగా చెల్లించడం ద్వారా మున్సిపాలిటీలకు ఆదాయం పెరిగింది. ఒక్కసారి హైదరాబాదు కార్పొరేషన్ చూసినట్లయితే, అక్కడ టారిఫ్ రేటు రు.50 నుండి రు.55 వరకూ కూడా ఇవ్వడం జరగడం లేదు. అదే విధంగా ఇండస్ట్రీస్‌కానీ, కమర్షియల్‌కానీ చూసినట్లయితే రేటు చాలా తక్కువగా ఉందని చెబుతున్నాను. గతంలో ఒకసారి చూసినట్లయితే కమర్షియల్ రేటు ఆలోచించవలసిన అవసరం ఉంది. ఈనాడు డొమెస్టిక్ రేటు గురించి చెప్పడం లేదు. ఆ విషయం మాట్లాడడం లేదు. వరల్డ్ బ్యాంక్ నుండి కృష్ణా నీటిని హైదరాబాదుకు మళ్లింపుకు కోరాము. ముఖ్యమంత్రిగారు చేస్తామని చెప్పడం జరిగింది. మూడు సంవత్సరాల్లో హైదరాబాద్‌కి నీటిని మళ్లించడం జరుగుతుందని ముఖ్యమంత్రి చెప్పడం జరిగింది.

( అంతరాయం )

గతంలో ఇదే అసెంబ్లీ సమావేశాల్లో హైదరాబాద్ ఎం.ఎల్.ఏలందరితో ముఖ్యమంత్రిగారు సమావేశం ఏర్పాటు చేసి వారి ముందు ముఖ్యమంత్రిగారు చెప్పడం జరిగింది. ఈ శాసనసభలో వారు హామీ ఇచ్చిన సంగతి అందరికి తెలిసిన విషయమే. దానికి రు.620 కోట్ల పైచిలుకు ఖర్చు అవుతుంది. దానికిగాను ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూట్స్ ఉన్నాయి. హడ్‌కో మొదలైన ఇతర సంస్థలు మేము ఇచ్చే డబ్బు ఏ విధంగా తిరిగి ఇస్తారని అడగడం జరిగింది. హైదరాబాదులో ఇండస్ట్రీస్, కమర్షియల్‌కి సంబంధించి టారిఫ్ రేటు తక్కువగా ఉంది.

( శ్రీ యం .వి. కృష్ణారావు అధ్యక్షస్థానం వహించారు )

ఈనాడు విశాఖపట్టణం చూసినట్లయితే దాదాపు ఒక లీటరు రు.24 లకు ఇండస్ట్రీస్‌కి వసూలు చేయడం జరుగుతోంది. ఇక్కడయితే నాలుగైదు రూపాయలు. బిస్లరీ బాటిల్ కొన్నట్లయితే రు.12 వసూలు చేస్తున్నారు. 1000 లీటర్లు నెలకు ఇస్తే ఇండస్ట్రీస్ వద్ద నాలుగు రూపాయలు కూడా వసూలు చేయని పరిస్థితి ఉంది. కాబట్టి కృష్ణా జలాలను మళ్లింపు చేయవలసిన అవసరం ఎంతయినా ఉంది. ఈనాడు ప్రకృతి సహకరించనందువల్ల నీటి ఎద్దడి రాష్ట్ర వ్యాప్తంగా ఉంది. రుతుపవనాలు సహకరించలేదు. ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్లలో, మంజీర, సింగూరులో నీరు బాగా తగ్గిపోయింది. గత సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరం వర్షాలు తక్కువ. భవిష్యత్తులో 9 నెలలూ హైదరాబాద్ పరిసర ప్రాంతాలకు నీరు అవసరం ఉంది. దాని గురించి సుదీర్ఘంగా ఆలోచన చేయవలసిన అవసరం ఉంది.

పరిస్థితులు ఇదే విధంగా ఉంటే రాబోయే 9 నెలల్లో హైదరాబాద్ పరిసర ప్రాంతాలకు ఏ విధంగా నీరు ఇవ్వాలి. ఇప్పుడు ఆల్టర్‌నేట్‌గా దాదాపు 145 యంజిడి నీరు ఇస్తున్నాము. అండర్‌గ్రౌండ్ ద్వారా 25 యంజిడి ఇస్తున్నాము. దాదాపు సోదరులు నర్సింహయ్యగారు చెప్పినట్లు 32 శాతం లీకేజ్, ట్రాన్స్‌పోర్ట్ చేసేటప్పుడు పైప్‌లైన్స్ ద్వారా నష్టం జరుగుతోంది. దీనివల్ల భవిష్యత్తులో ఇబ్బంది. సమర్ధవంతంగా చేసుకోకపోతే కష్టమని గత సంవత్సరం ముఖ్యమంత్రి అందరి ఆమోదంతో ఈ సభలో దాదాపు రు.150 కోట్లు హడ్కో ద్వారా లోన్ ఇప్పిస్తామన్నారు. రు.120 కోట్లు హడ్‌కోకి ప్రభుత్వం గ్యారెంటి ఇచ్చింది. ఇప్పుడు ఏడున్నరకోట్లు ప్రభుత్వ పరంగా ఖర్చుపెట్టడం జరిగిందని తమద్వారా గౌరవసభ్యులకు తెలియచేస్తున్నాను.
మ. 12.30

కృష్ణా జలాలు రావాల్సిన అవసరం ఉంది. హైదరాబాద్‌కే కాకుండా దాని చుట్టు ప్రక్కల ఉన్న ప్రాంతాల వారి దాహాన్ని తీర్చాల్సిన అవసరం ప్రభుత్వంపై ఉంది. ప్రభుత్వం చిత్త శుద్ధితో ఉంది. వచ్చే మూడు సంవత్సరాల్లో ఈ కార్యక్రమాన్ని ప్రజలకు

అందించడం జరుగుతుంది. మీ అందరి సహాయ సహకారాలు ఉంటేనే ఇది చేయగల్గుతామని తెలియజేస్తున్నాను. హోమ్ శాఖ మంత్రి గారు రంగారెడ్డి జిల్లా మంచి నీరు మూడు రోజులకొకమారు వస్తున్నాయన్న విషయం గురించి చెప్పారు. ఇప్పుడే ఇటువంటి పరిస్థితి ఉంటే రాబోయే రోజుల్లో ఎట్లా ఉంటుందో అర్థం చేసుకోవాలి. మంచి నీటి విషయమై కూలం కషంగా ఆలోచించాలి. మీరు ఏమైనా సలహాలు, సూచనలు ఉంటే చేయండి. ప్రాజక్టు రిపోర్టు ఉంది. ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూషన్స్ ముందుకు రావడం లేదు. మేము ' హడ్కో ' వారితో మాట్లాడాము. వారు కిలో లీటరుకి నాలుగు రూపాయల చొప్పున కూడా వసూలు చేయకుండా తీసుకొన్న రుణాన్ని ఎట్లా రీ పేమెంట్ చేస్తారని ప్రశ్నించారు. దీని విషయంలో మీరు సలహాలు ఇవ్వండి. నర్శింహయ్య గారు మాట్లాడుతూ, బోర్డు ని ప్రయివెటైజ్ చేస్తున్నామని అన్నారు. నేను ప్రైవేటైజ్ చేస్తామని ఎక్కడా స్టేట్‌మెంట్ ఇవ్వలేదు. మేము ఫీజిబిలిటీ రిపోర్టు మాత్రమే అడిగాము. నాగేందర్‌గారు తదితర హైదరాబాద్ శాసనసభ్యులు వచ్చి పైప్‌లైన్స్ మరియు డిస్ట్రిబ్యూషన్ నిమిత్తం 40,50 లక్షల రూపాయలు మంజూరు చేయమంటే నియోజకవర్గం వారీగా చేశాను. వాటర్ వేస్టేజీని మనం అరికట్టాలి. రోజుకి మూడు నుంచి నాలుగు కోట్ల రూపాయల నష్టము వస్తోంది. ఈ నష్టాన్ని భరిస్తూ ప్రభుత్వం మంచినీటిని సరఫరా చేస్తోంది. నాగేందర్ గారు బేస్‌లెస్‌గా కొన్ని ఎలిగేషన్స్ చేశారు. అలా ఎలిగేషన్స్ చేసినప్పుడు ఆలోచించాల్సిన అవసరం ఉంది.

శ్రీ డి.నాగేందర్ :- నా దగ్గర అథెంటిక్ ఇన్ఫర్మేషన్ ఉంది.

(అంతరాయం)

శ్రీ ఎన్.ఎమ్.డి. ఫరూఖ్ :- నవంబరు నాటికి 8ఎమ్.జి.డి. నీటి సరఫరా జరుగుతోందని ఆశిస్తున్నాను. మార్చి 2000 నాటికి అదనంగా 60 ఎమ్.జీ.డి. తీసుకోవాలని అనుకొన్నాము. ఇప్పుడున్న పరిస్థితుల వల్ల కొంతవరకు ఇబ్బందికరంగా ఉంటుందని అనుకొంటున్నాము. సింగూరులో వాటర్ టేబుల్ తగ్గిపోవడం వల్ల ఇబ్బందులు ఉన్నాయి. ఇల్లీగల్ ట్యాపింగ్ జరుగుతోంది. దీనిని అరికట్టక పోతే భవిష్యత్తు ఇబ్బంది కరంగా ఉంటుంది. పైప్ లైన్స్ వీక్‌గా ఉన్నాయి. అసదుద్దీన్ గారు ఆగాపుర, చార్‌కమాన్‌లో పైప్‌లైన్‌లో లీకేజీలు ఉన్నాయని చెప్పారు. వీటి లీకేజీల్ని అరికట్టడానికి కృషి చేస్తామని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. పబ్లిక్ ట్యాప్ వల్ల నష్టము జరుగుతోంది. 6,600 పబ్లిక్ ట్యాప్స్ ఉన్నాయి వీటి వల్ల వేస్టేజీ జరుగుతోంది. ఇలా ఇల్లీగల్‌గా, అనాథరైజ్డ్ అకౌంట్‌లో వాటర్ పోవడం వల్ల ఇబ్బందులు వస్తున్నాయి. దీనిని సాధ్యమైనంత వరకు అరికట్టాలని ఆదేశాలు ఇవ్వడం జరిగింది. కల్వకూరు – రాజంపేట ఫిల్టర్ బెడ్స్ గురించి సభ్యులు చెప్పారు. ఉస్మాన్ సాగర్‌లో నుంచి వచ్చే నీరు గతంలో పైప్ లైన్స్ లేనందువల్ల 50 సంవత్సరాల నుండి కాలువల ద్వారా నీరు ఆసిఫ్‌నగర్‌కి మీరాలం ట్యాంకు ద్వారా వస్తోంది. తద్వారా నీటి వేస్టేజీ జరుగుతోంది. దీనిని పైప్‌లైన్స్ ద్వారా తీసుకోవాలని సమగ్రమైన రిపోర్టు ఇవ్వడం జరిగింది. గౌరవ సభ్యులు చెప్పిన విషయాలను దృష్టిలో పెట్టుకోవడం జరిగింది. బహద్దూరుపుర నుంచి కిషన్ బాగ్ కోసం ప్రత్యేకంగా ముర్గీ కాల్వ ఏదైతే ఉందో దానిని ఎన్.హెచ్.డి.పి. లో తీసుకోవడం జరిగింది. ఎమ్.సి.హెచ్. నుండి వచ్చే డబ్బుని, బోర్డుకి డైవర్ట్ చేసే విధంగా అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. అది ఇమ్మీడియట్‌గా టేకప్ చేయడం జరుగుతుంది.

(అంతరాయం)

శ్రీ ఎన్.ఇంద్రసేనారెడ్డి :- మునిసిపల్ కార్పోరేషన్ గురించి కూడా మాట్లాడ వచ్చా.

శ్రీ ఎన్.ఎమ్.డి. ఫరూఖ్ :- వారు డ్రైనేజీ విషయం గురించి ప్రస్తావించారు. అందుకే అది చెప్పాను. గౌరవ సభ్యులు చేసిన సూచనలను పరిగణలోకి తీసుకొని హైదరాబాద్ నగరానికి కృష్ణా జలాలు మళ్లించడం కోసం ప్రపంచ బ్యాంకు, హడ్కో

తదితర ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూషన్స్ తో సంప్రదిస్తాము. ట్యారిఫ్ రేటు మనం చెల్లిస్తే, తప్పకుండా వారు ముందుకు రావడం జరుగుతుందని తెలియజేస్తున్నాను.

جناب پریم سنگھ راٹھوڑ - لوکھیکشا مھا دیو میں آپ کی دوارا منتری جی سی یہ پوچھنا چاہتا ہوں کہ آپ جو نوٹ دیے ہیں اسمیں پانی کے تعلق سے 2001 سے 2006 تک حساب کتاب بتائے ھیں - موجودہ حالات میں نارمل پانی کی سپلائی 145 mgd بتلائے ہیں - ground water 125mgd بتلائے ھیں - 170 mgd , 170 پانی 2006 تک بتلائے ہیں آپ نے اپنے نوٹ میں یہ بات بھی کہی ھے کہ ستمبر کے مہینہ میں 14mgd بڑھ جائیگا - انسان کے شریر کے اندر 70 فیصد پانی رہتا ھے - عثمان ساگر اور حمایت ساگر تالابوں کے catchment area کے اندر اینٹوں کی بھٹیاں لگائی جارہی ھیں - اس کو کیوں روکا نہیں جارہا ہے - پچھلے دو سال سے بھی اس سال ریزروائر میں پانی اچھا ہے - آپ صرف پینے کیلئے پانی ایک گھنٹہ سپلائی کر رہے ہیں - اس گھنٹہ میں سے آدھا گھنٹہ صرف آلودہ پانی آتا ہے - اگر آلودہ پانی کو صاف کیا جائے تو ان لوگوں کو صاف پانی ایک گھنٹہ ملیگا اور وہ زیادہ پانی کو save کر سکتے ہیں - پانی زیادہ وقت تک سپلائی کرنا چاہئے کیونکہ پرانے پائپ کے اندر سے پانی leakage ہو رہا ہے حکومت ان پائپ لائن کو بنا بھی نہیں رہی ھے - page 3 میں یہ کہا جارہا ہے ھے کہ round clock complaint cell رکھیں ہیں - روزانہ 90 فیصد شکایتوں کو attend کیا جارہا ہے - پبلک کے اوشکتا کے حساب سے بلکل غلط ہے - آپ اس میں waiting لگائے کیونکہ بہت ساری شکایتیں ایسی ہیں جہاں پر پانی چار سال پانچ سال سے آلودہ آرہا ہے ان شکایتوں کو پورا نہیں کیا جارہا ہے - مہربانی فرما کر جو پہلے شکایت درج کرواتے ہیں اس کی شکایت کو پہلے دور کریں -

---

డా.కె.లక్ష్మణ్ :- అధ్యక్షా, హిందిలో మా పార్టీ శాసనసభ్యులు,సభలో మాట్లాడినప్పుడు రికార్డు చేయడానికి సంబంధిత హింది రిపోర్టురు లేకపోవడం వల్ల ఆయన చెప్పిన అంశాలు హిందిలో రికార్డు కావడం లేదు. దయచేసి హింది రిపోర్టర్ని ఏర్పాటు చేయండి.

CHAIRMAN: If he is not there, we will arrange for that. Don't make it an issue.

మ. 12.40

**جناب سید سجاد** – میرے اسمبلی حلقہ کاروان جوبلی ہلز کے بلکل بازو میں ہی ہے یہاں پر پینے کا پانی نہیں مل رہا ہے- لیکن جوبلی ہلز میں بڑے بڑے لوگوں کے بنگلے بنے ہوئے ہیں وہاں پر پانی کا اچھا انتظام ہے- ہمارے پارلیمنٹ کے رکن نے پانی کرشنا سے لانے کا مطالبہ کئی سال سے کر رہے ہیں- لیکن حکومت خاطر خواہ توجہ نہیں دے رہی ہے- میرے حلقہ میں کئی محلوں کے اندر پانی نہیں آرہا ہے جیسے حکیم پیٹھ، مغل کا نالا، مرادنگر، زیبا باغ، جھرہ اور نثراج نگر وغیرہ- یہاں پر لوگ واٹر ورکس ڈپارٹمنٹ والوں کو پانی کی لائن ڈالنے کیلئے اپنا ذاتی روپیہ دینے کیلئے تیار ہیں- لیکن واٹر ورکس والے پائپ لائن ڈالنے کیلئے تیار نہیں ہیں- 6.5 کروڑ روپئے میونسپل کارپوریشن کو آئے ہیں-میونسپل کارپوریشن اور واٹر ورکس کے عہدیدار اپنی اپنی پسند سے انہیں جہاں پسند ہے وہاں پر کام کروا رہے ہیں- وہ من مانی اور انہیں جہاں پر پسند ہے وہاں پر کام کرنے کی اجازت دے رہے ہیں- متعلقہ ایم ایلز جو عوام کے منتخبہ نمائندے ہوتے ہیں لیکن میونسپل کارپوریشن اور واٹر ورکس کے عہدیدار ہم سے کوئی مشورہ نہیں کر رہے ہیں- میرے حلقہ میں پانی کی بہت قلّت ہے- نثراج نگر، مرادنگر اور زیبا باغ میں آلودہ پانی سپلائی کیا جارہا ہے- پانی صرف پندرہ منٹ سپلائی کیا جارہا ہے- بعض مقامات پر صرف آدھا گھنٹہ پانی سپلائی کیا جارہا ہے- غریب لوگ دن بھر مزدوری کر کے گھر واپس آتے ہیں انہیں رات میں پانی سپلائی کیا جارہا ہے وہ غریب دن میں مزدوری کرنے کے بعد انہیں آرام کرنے کیلئے وقت ہی نہیں ملتا کیونکہ پانی کیلئے رات میں انتظار کرنا پڑتا ہے اس لیئے کہ انھیں رات کے وقت پانی سپلائی کیا جارہا ہے- اس مسئلہ پر حکومت کوئی سنجیدہ نہیں ہے- شہر حیدر آباد سے تعلق رکھنے والے دونوں منسٹرس ایوان میں موجود نہیں ہیں یہ دونوں بھی لاپتہ ہیں- مسٹر وجے را ماراؤ اور مسٹر کرشنا یادو غائب ہیں- تلگودیشم پارٹی یہ کہتی ہے کہ میئر ہمارا ہوگا - انہیں صرف شہر حیدر آباد کے عوام کے ووٹوں کی ضرورت ہے تلگودیشم پارٹی کے جو شہر حیدر آباد سے تعلق رکھنے والے کوئی ایم ایل اے اس ایوان میں موجود نہیں ہیں- دونوں منسٹرس مسٹر وجے راما راؤ اور مسٹر کرشنا یادو بھی اس ایوان میں موجود نہیں ہیں- حکومت صرف عوام کو دھوکا دے رہی ہے- عثمان ساگر اور حمایت ساگر تالابوں میں پانی بلکل کم ہوگیا ہے - میں حکومت سے یہ پوچھنا چاہتا ہوں کہ شہر حیدر آباد میں پانی لانے کے تعلق سے کوئی اچھا پلان بنائیں اوراس تعلق سے سنجیدگی سے غور کریں-

**جناب اکبرالدین اویسی** - مسٹر چیرمین صاحب میں پہلے آپ کا شکریہ ادا کرتا ہوں کیونکہ آپ نے مجھے کم سے کم Clarification پوچھنے کا موقع دیا- میں یہ کہنا چاہتا ہوں کہ اب تک جو کچھ بھی مباحث ہوئے اس کو میں نے سنا اور منسٹرس کے جوابات بھی سنا- ایک شاعر نے اس تعلق سے بہت اچھا کہا ہے -

تمناؤ ں میں الجھا یا گیا ہوں
کھلونے دے کر بھلایا گیا ہوں

یہاں پر منسٹرس بھی ہمیں جوابات دے کر بھلا دے رہے ہیں- میں یہ پوچھنا چاہتا ہوں کہ شہر حیدر آباد کے عوام کو پانی پلانے کیلئے کرشنا سے پانی کب لانے والے ہیں اس کا دن، تاریخ تعین کیجئے 10 سال 15 سال یا 30 سال میں پانی لانے والے ہیں اس کا اعلان کردیں- اس کے ساتھ ہی ساتھ اس سال کتنا بجٹ مختص کر رہے ہیں اس کا بھی اعلان کردیں-میں منسٹر صاحب سے درخواست کرتا ہوں کہ اس مباحث کا کوئی نتیجہ نکلنا چاہئے پانی کرشنا سے کب لانے والے ہیں اس کا اعلان کردیں- ساتھ ہی ساتھ یہ بھی اعلان کردیں کہ کونسے دن، کونسے سال یا کتنے برس کے

بعد پانی لانے والے ہیں- آج شہر حیدر آباد کی آبادی تقریباً 60 لاکھ سے بھی بڑھ چکی ہے- یہاں پر پانی کی سہولت نہیں ہے- جہاں پر پانی سپلائی نہیں کیا جارہا ہے وہاں پر حکومت کی ذمہ داری ہے کہ پانی پینے کیلئے کسی حالت میں بھی پہنچائیں- بڑی افسوس کی بات ہے کہ یہ حکومت کی ذمہ داری ہونے کے باوجود بھی پینے کا پانی سپلائی نہیں کیا جارہا ہے- واٹر ورکس ڈپارٹمنٹ کی طرف سے ایک نوٹ ہمیں دیا گیا اسمیں یہ کہا گیا ہے کہ

" The acceptable drinking water must be fairly clean, tasteless and must not be salty. It must also be free from disease causing organism and free from organic components because it will cause affect on the human life. "

لیکن آج کئی مقامات پر آلودہ پانی آرہا ہے اس آلودہ پانی کو صاف کرنے کیلئے حکومت کیا اقدا مات کررہی ہے- منسٹر صاحب سے یہ پوچھنا چاہتا ہوں کہ ایک زمانہ تھا....

I would like to know from the Hon'ble Minister as to what is the staff and how many people are working? Earlier, there were four permanent and fourteen daily wage employees. They used to collect samples from all the reservoirs and cheque the samples. How many people are there to cheque the samples and ensure that the water is pure and there is no pollution.

آج پانی کا مسئلہ پورے شہر کا مسئلہ بنا ہوا ہے شہر حیدر آباد میں پانی کی بہت قلت ہے-

(Interruptions)

Let him say. We hardly get chance to speak. Every time the senior Members are getting chance to speak..

گڑھے نہیں کھودنے کیلئے کہا جاتا ہے- لیکن شہر میں پانی لینے کیلئے گڑھے ہی گڑھے کھودے گئے ہیں - پرانے شہر میں جو میرا حلقہ ہے جسمیں حافظ بابا نگر (سی بلاک) ...

There is another note issued by the Water Works, which says that " don't create pit-taps and draw water. "

میرے حلقہ میں ایک ریزروائر بالا پور کے مقام پر کروڑہا روپے ء لگا کر بنایا گیا ہے اسمیں پانی نہیں ہونے کی وجہ سے ترک کیا گیا ہے- اسمیں فوری پانی چھوڑنے کی ضرورت ہے- حافظ بابا نگر، ریاست نگر، امان نگر کالونی میں آلودہ پانی آرہا ہے اس آلودہ پانی کو صاف نہیں کیا جارہا ہے- واٹر ورکس کو میں نے خود اپنے لیٹرس میں کئی مرتبہ لکھا کہ ان علاقوں کی جو پانی کی پائپ لائن ہیں وہ بہت ہی پرانی ہے اس کو فوری بدلا جائے لیکن واٹر ورکس والے کوئی توجہ نہیں دے رہے ہیں- اسی طریقہ سے بارکس میں پانی کی پائپ لائن ایک سو سالہ پرانی ہے اس کو بھی بدلنے کیلئے بارہا توجہ دلایا لیکن واٹر ورکس کوئی توجہ نہیں دے رہا ہے- میں حکومت سے پھر یہ سوا ل پوچھنا چاہتا ہوں کہ شہر حیدر آباد کو کرشنا سے پانی کب لانے والے ہیں اس کی تاریخ کیا ہوگی کیا دن ہوگا اور اس کیلئے کتنا بجٹ مختص کررہے ہیں اس کا جواب دیا جائے- آنے والے اکٹوبر اور نومبر کے مہینوں

..

میں گرمی کی شدت ہوتی ہے پانی کو محفوظ کیا جائے- آنیوالے گرما کے موسم میں گرمی کی شدت بڑھ جائیگی ہم کو پانی کے ایک ایک قطرہ کیلئے ترسنا پڑیگا- شہر حیدر آباد کے پینے کے پانی کے حل کیلئے کم سے کم 10 کروڑ روپے جاری کریں تاکہ مسائل حل ہو سکیں-

**جناب ممتاز احمد خاں** - پانی کا مسئلہ شہر حیدر آباد کا ایک اہم مسئلہ بنا ہوا ہے اس پر تفصیلی بحث کیلئے ہر ممبر کو وقت زیادہ سے زیادہ دینا چاہیے تھا لیکن ہمیں صرف Clarification کیلئے صرف پانچ منٹ کا وقت دیا جا رہا ہے- میرا اسمبلی حلقہ پرانے شہر کا ایک قدیم علاقہ ہے جو 400 سالہ پرانا علاقہ ہے جہاں پر بہت پرانی پانی کی پائپ ڈالی ہوئی ہے کئی مقامات پر پائپ میں leakage ہونے کی وجہ سے پانی بہہ رہا ہے- اس کی وجہ سے میرے حلقہ میں تقریباً 80فیصد آلودہ پانی آرہا ہے- یثرب نگر (بی بلاک)، شیخ فیض کی کمان، یاقوت پورہ سے لے کر یاقوت محل تھیٹر تک، تراب جنگ لین اور کوپال نگر وغیرہ میں آلودہ پانی آرہا ہے- اس تعلق سے میں کئی مرتبہ واٹر ورکس ڈپارٹمنٹ کے علم میں یہ بات لاتا رہا لیکن عہدیدار کچھ نہیں کئے- بعض بعض مقامات پر دو، دو سال سے پائپ لائن میں سے پانی بہہ رہا ہے اس پر عہدیدار کوئی توجہ نہیں دے رہے ہیں-پانی کی پائپ لائن کی درستگی نہیں کی جارہی ہے- جن مقامات پر پانی پائپ کے ذریعہ سپلائی نہیں کیا جارہا ہے ان مقامات پر کم سے کم ٹینکرس کے ذریعہ پانی سپلائی کیا جائے- میرے حلقہ میں بہت سارے مقامات پر آلودہ پانی آرہا ہے اس کو دور نہیں کیا جارہا ہے- بڑی افسوس کی بات ہے کہ Metro Consumer Care Centre میں 92فیصد شکایات کی اُسی دن یکسوئی کر دی جارہی ہے واٹر ورکس نے جو نوٹ ہمیں دیا ہے اسمیں یہ بات کہی گئی ہے- یہ بات **بلکل** غلط ہے- یثرب نگر، لکڑ کوٹ بی بلاک وغیرہ میں پانی مسلسل دو مہینے سے آلودہ آرہا ہے اس کی شکایت درج کروائی گئی تھی لیکن آج تک بھی اس کو حل نہیں کیا گیا- وہاں کے مقامی لوگ پانی کو ایک باٹل میں بھر کر واٹر ورکس کے آفس کو لے جا کے بتلائے ہیں میں نے بھی اس تعلق سے کئی بار A.E., A.D.E., and S.E., کو فون پر کہا کہ یہاں پر پانی دو مہینے سے آلودہ آرہا ہے اس کو دور کیا جائے لیکن عہدیدار کوئی توجہ نہیں دے رہے ہیں-سنتوش نگر میں بھی آلودہ پانی آرہا ہے- اس تعلق سے بھی شکایت درج کروائی گئی- لیکن عہدیدار کوئی کاروائی نہیں کر رہے ہیں- میرے حلقہ میں وا کنٹال کے مقام پر ایک ریزروائر بنا ہوا ہے اس میں پانی کی مقدار بہت ہی کم ہے جو اس ریزروائر کے اطراف و اکناف کے کالونیوں کیلئے بھی کافی نہیں ہوتا- اس ریزروائر کے قریب کئی نئی نئی کالونیاں بنتی جارہی ہیں- یہاں پر پانی کی بہت قلت ہورہی ہے- یہاں پر کم سے کم ٹینکرس کے ذریعہ پانی سپلائی کیا جانا چاہئے- ٹینکرس کی تعداد میں اضافہ کرنا ضروری ہے- مجلس اتحادالمسلمین پارٹی حکومت کے اس رویہ کے خلاف سخت احتجاج کرتی ہے -سیوریج بورڈ پانی کی قیمت میں اضافہ کرنے کے تعلق سے سوچ رہا ہے ہم اس کی سختی کے ساتھ مخالفت کرینگے- پانی صرف آدھا گھنٹہ سپلائی کیا جاتا ہے وہ پانی لوگوں کے استعمال کیلئے بس بھی نہیں ہوتا اور بعض مقامات پر پانی سپلائی ہی نہیں ہوتا لیکن واٹر ورکس والے انہیں ہر مہینہ بل لا کر دے رہے ہیں- وہ غریب لوگ جنہیں پانی تو نہیں مل رہا ہے لیکن وہ پانی کے بل برابر بھر رہے ہیں- یہہ غریب لوگوں کے ساتھ کہاں تک انصاف کیا جارہا ہے- یہ تو غریب لوگوں پر ظلم ہو رہا ہے- اس ناانصافیوں کے خلاف ہماری پارٹی سخت احتجاج کرے گی۔

శ్రీ డి.నాగేందర్: అధ్యక్షా, మంత్రిగారు నేను బేస్‌లెస్ ఎలిగేషన్స్ చేశానని చెప్పారు. నా దగ్గర సమాచారం ఉన్నది తమరి ద్వారా పంపిస్తాను. బల్క్‌ఫ్లో మీటర్సు పెట్టారు. ఎంత సెన్సిటివ్ అంటే ఒక ఆకువచ్చినా మీటర్సు ఫంక్షన్ చేసేటటువంటి పరిస్థితి లేదు. మనకు ఉన్నటువంట వెదర్‌కు సూట్ కాలేదు. ఇక్కడ ఇంజనీర్సు కూడా చెప్పారు. దీని మీద 6 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టారు. 6 కోట్లరూపాయలు ఎక్కడికి పోయిందని అడుగుతున్నాను. అదే విధంగా 3 కోట్ల రూపాయలు స్టాఫ్ ట్రైనింగ్ క్లాస్ గురించి ఇచ్చారు. వాళ్లకు కార్లు, సెల్‌ఫోన్‌లు అన్నీ ఫెసిలిటీస్ ఇచ్చారు. డ్రికింగ్ ఫెసిలిటీ లేదని మేము అడుగుతున్నాము. మూడు కోట్ల రూపాయలు మిస్‌యూజ్ చేశారు. ఇప్పటివరకు ఎంతమంది ఇంజనీర్సుని ట్రైనింగ్ చేసారు క్యాటగారికల్‌గా చెప్పండి. ముఖ్యమంత్రిగారు హౌస్‌లో వుంటే చాలా బాగుండేది. హడ్కో విషయంలో 150 కోట్ల రూపాయలు ఎప్పటినుంచో ప్రభుత్వం వారు చెబుతున్నారు. వారు ఇచ్చిన స్టేటుమెంటులోనే ఉన్నది. ఎప్పటి దాకా పరిశీలనలో ఉన్నదో చెప్పండి. మీరు ఏమి పైరవి చేశారు. ఎన్.డి.ఎ. ప్రభుత్వంలో మీరు భాగస్వాములుగా ఉన్నారు. మూడు సంత్సరాలు అని చెబుతున్నారు. స్పెసిఫిక్ డేట్ చెప్పండి . మూడు సంవత్సరాలు అనుకుంటే ఎప్పటి నుంచి అనుకోవాలి. గత 4, 5 సంవత్సరాల నుంచి మూడు సంవత్సరాలు అని చెబుతున్నారు. ఈ రోజు తారీఖ 18-9-2001 ఈ రోజు నుంచి మూడు సంవత్సరాలు లెక్కపెట్టుకోవాలా లేకపోతే మూడు సంవత్సరాల తరువాత మూడు సంవత్సరాలు లెక్కపెట్టుకోవాలా ఇప్పుడు వారిని చెప్పమనండి. ప్రయివేటైజేషన్ విషయంలో కాంగ్రేస్ పార్టీ పూర్తి వ్యతిరేకిస్తుంది. ఈ రిఫార్మ్స్ పేరు మీద ఈ హైద్రాబాదు సిటీలో ఉన్నటువంటి ప్రజల మీద ఆర్థిక భారం పడుతుంది. వాటర్ సప్లయి ప్రాపర్‌గా లేదు. ప్రభుత్వం వారు ఏమి చెబుతున్నారు అంటే డొమిస్టిక్ వారి మీద ఏమి భారం వేయడం లేదు క మర్షియల్ వారి మీద భారం వేస్తామని చెబుతున్నారు. గ్రౌండ్ వాటర్ విషయాన్ని మంత్రిగారి దృష్టికి ఎప్పుడో తీసుకొచ్చాను. గ్రౌండ్ వాటర్ విషయంలో ప్రయివేటు వాళ్లు బోర్‌వెల్ వేసుకొని మిస్‌యూజ్ చేస్తున్నారు. వారి మీద ఏమి యాక్షన్ తీసుకొన్నారు చెప్పండి. గ్రౌండ్ వాటర్‌ను కమర్షియల్‌గా అమ్ముకొంటున్నారు . మనం కూడా వాటర్ ట్యాంకర్సును పర్చేజ్ చేసుకొనే పరిస్థితి ఉన్నది. ఈ యొక్క వాటర్ బోర్డును ప్రయివేటు పరం చేయమని క్యాటగారికల్‌గా అస్యూరెన్సు ఇవ్వండి. అదే విధంగా మూడు సంవత్సరాలు ఎప్పుడో చెప్పండి అని చెప్పి మేము డిమాండ్ చేస్తున్నాము.

డా.పి.శంకర్‌రావు: అధ్యక్షా, హైద్రాబాదు నగరంలో వాటర్ క్రైసెస్ 1982-83 సంవత్సరంలో మొదలు అయినది. అంతకు ముందు 24 గంటలు నీరు ఇచ్చేవారు. ఆ తరువాత రోజుకు 3 గంటలు నీరు ఇచ్చేవారు. సిటీ అంతటా ఎక్కడ చూసినా ఇళ్లు కట్టడంవలన , రోడ్లు వేయడం వలన వర్షం పడితే రీఛార్జి కాని పరిస్థితి ఉన్నది. దానికి నేను కొన్ని సలహాలు ఇవ్వదల్చాను. మంత్రులు అందరు ఉన్నారు, ముఖ్యమంత్రిగారు టి.వి. చూస్తూ వుండవచ్చు. ఇల్లు కట్టుకొనేదానికి ఈ అసెంబ్లీలో ఒక చట్టాన్ని తీసుకొని రావాలి. ఇంటికి పర్మిషన్ ఇచ్చేటప్పుడు 10 శాతం ఫ్రీగా ఉంచి ఇంటిపైన పడిన వర్షం చూరు నుంచి వచ్చే నీరు పర్క్యులేషన్ అయ్యే విధంగా చర్యలు తీసుకోవడం . ప్రతి ఇంటిలో 6 చెట్లు పెంచే విధంగా చట్టం తీసుకొని రావాడం . దీని వల్ల గ్రీన్ బెల్టు కూడా పెరుగుతుంది. ఇది అమలు చేసే వాళ్లకి మున్సిపల్ ట్యాక్సిలో రిలీఫ్ ఇవ్వడం హైద్రాబాదు నగరంలో సుమారు 60,70 లక్షల పాపులేషన్ ఉన్నది. 600 స్లమ్సు ఉన్నాయి ఈ స్లమ్సులో డ్రింకింగ్ వాటర్ పరిస్థితి చాలా అధ్వాన్నంగా ఉన్నది. నల్లల ద్వారా నీరు త్రాగే యోగం లేదు. వారిని ఒకసారి ట్యాంకర్సు ద్వారా నీరు సరఫరా చేస్తున్నారు. ఆ నీటిని అమృతం లాగా తీర్థం లాగా త్రాగుతున్నారు. ఆల్టర్‌నేటివ్‌గా ట్యాంకర్ ద్వారా నీరు సరఫరా చేయడం గురించి ప్రత్యేక చర్యలు తీసుకొని , ఏమి చర్యలు తీసుకొంటారో మీ ద్వారా ప్రజలకు తెలియచేయాలని మనవిచేస్తున్నాను.

శ్రీ ఎన్.ఇంద్రసేనారెడ్డి: అధ్యక్షా, పోయిన సారి దీని మీద చర్చ జరిగింది . కొన్ని సలహాలు ఇచ్చాము . ప్రభుత్వం దాంట్లో ఏ ఒక్కటి కూడా ఇంప్లిమెంటు చేసినట్లుగా కనిపించడం లేదు. హైద్రాబాదు సిటీకి ఒకటి వర్తిస్తుంది . శివారు మున్సిపాలటీలకు ఒకటి వర్తిస్తుంది. హైద్రాబాదు సిటీలో డబ్బులు తక్కువ కడతారు, మెట్రో వాటర్ వర్క్సు వాళ్లు పైపులు ఖరీదు చేసి వాళ్లు వేస్తారు. బయట శివారు ప్రాంతాలలో మేమే పైపులు కొని తెచ్చుకుంటాము. 100 శాతం డబ్బులు కూడా మేమే కట్టుకుంటాము. వాటర్ చార్జీస్ కూడా ఎక్కువ మేమే కడతాము అయినా మాకు నీరు ఇవ్వడం లేదు. మధ్యలో ఉన్న వాళ్లు నీరు దొంగిలిస్తున్నారని ఇంతకు ముందే చెప్పాను. మా ఆటోనగర్‌కు ఎప్పుడూ ఫుల్‌గా నీరు ఇచ్చిన పాపాన పోలేదు. ఆటోనగర్, ఆస్మాన్‌గాడ్, చంచలగుడా ల్లో డిపార్టుమెంటు వాళ్లే నీటిని దొంగిలిస్తున్నారు. దానిని తగ్గించి మాకు నీరు ఇప్పించమని నేను కోరుతున్నాను. అయితే 100 శాతం వాళ్ల దగ్గర లేదని అంటారు. 100 శాతం మేము పే చేసినా మాకు పైపు లైను వేయడానికి ఇబ్బంది ఏమిటని నేను అడుగుతున్నాను.

మ.1.00

గతంలో కూడా నేను చెప్పాను. నా నియోజకవర్గంలో గుడిసెవాసులందరూ తీసుకోవటానికి రెడీగా ఉన్నారు. మీరు అక్కడ కౌంటర్స్ ఓపెన్ చేయండి. అప్లికేషన్స్ ఇస్తున్నారుగాని ప్రాసెస్ చేయటంలేదు. రూ.1250/ కడితే కనక్షన్ ఇస్తామని చెబుతున్నారు. వారు డబ్బులు కట్టటానికి, కనక్షన్ తీసుకోవటానికి సిద్ధంగా ఉన్నారు. అయితే మనవారు ఈ అప్లికేషన్స్‌ను ప్రాసెస్ చేయటంలేదు. ఒక ఏజన్సీని మీరు తీసుకురండి. కావాలంటే మేము అక్కడ ఉండి డబ్బు కట్టిస్తాము. అక్కడిక్కడే డబ్బు కట్టినవారికి కనక్షన్స్ ఇవ్వండి. పబ్లిక్ ట్యాప్స్ మాకు అక్కరలేదు, సొంతంగా నల్లాలు తీసుకుంటామని చెబుతున్నారు. కావాలంటే నావద్దనుండి స్టార్ట్ చేయండి, అందరకు ఇప్పిస్తానని ఇంతకుముందే చెప్పాను. అయినప్పటికీ ప్రభుత్వం కదలలేదు. ఉప్పల్‌లో, లింగంపల్లిలో పెద్ద పైప్‌లైన్స్ ఉన్నాయి. ఆ పైప్‌లైన్స్‌కు బొక్కలు పెట్టి నీరు దొంగతనంగా తీసుకెళ్లి అమ్ముకుంటున్నా కంట్రోల్ చేయలేకపోతున్నారు. దీనిని ప్రైవేటైజ్ చేయండి. మీకు నెలవారీ మీటర్ రీడింగ్ ప్రకారం కొంత డబ్బు అయినా రావటానికి అవకాశం ఉంటుంది. మావద్ద కొన్నిచోట్ల నీరు లేదు. సప్లై చేస్తామని మండల సమావేశంలో తీర్మానం చేసిన తరువాత కూడా వారు నీరు ఇవ్వటంలేదు. కృష్ణా వాటర్ నగరానికి తీసుకువస్తామని చెప్పారు. తీసుకురాలేకపోతే తన చెవి పట్టుకోమని ఒక మంత్రి చెప్పాడు. ఆయన గయబ్ అయ్యాడు. అసలు హైదరాబాద్‌కు కృష్ణా వాటర్ వస్తుందా, లేదా? ఈ విషయంలో మీకు చిత్తశుద్ధి ఉందా, లేదా? గత సంవత్సరం మాట్లాడినప్పటినుండి ఇప్పటికి 7, 8 నెలలు గడచిపోయాయి. కనీసం ఈ సంవత్సరమైనా డబ్బు కేటాయించండి, ప్రజల విశ్వాసాన్ని చూరగొనండి. రూ.680 కోట్లు మూడు సంవత్సరాల కాలవ్యవధిలో అవసరమవుతాయని అంటున్నారు. కనీసం వాటిలో రూ.200 కోట్లు ఈ సంవత్సరం కేటాయిస్తున్నామని చెప్పండి. నీరు-మీరు కార్యక్రమం క్రింద మనం అనేక కోట్ల రూపాయలు ఖర్చుచేస్తున్నాము. ఇంటర్నేషనల్ లెవెల్లో హైదరాబాద్‌కు ఒక ప్రత్యేక గుర్తింపు తీసుకురావాలనుకుంటున్నాము. మంచినీరు ఇవ్వకుండా ఏరకంగా ఇటువంటి గుర్తింపు తీసుకురాగలరు? రెండు రోజులకు ఒకసారి నీరు ఇస్తున్నాము. రాబోయే రోజుల్లో ఇంకా కష్టమౌతుంది. ఈరోజు ఇంత డబ్బు కేటాయిస్తున్నాము, ఇప్పటిలోపు పూర్తిచేస్తామని చెప్పండి. గోడ మీద లెక్కలాగా వ్రాసుకుని మూడు సంవత్సరాల్లో పూర్తవుతుందని చెప్పటం సరైనది కాదు. ఖచ్చితంగా, పక్కాగా నిర్ణయం తీసుకోవాలి. ఇంతకుముందు చెప్పిన వాటిపై ఎటువంటి యాక్షన్ తీసుకున్నారో చెప్పలేదు. ఆర్థిక సంబంధమైన అంశాలతో ముడిపడి ఉంది కాబట్టి ముఖ్యమంత్రిగారు దీనిపై సమాధానం చెబితే బాగుంటుంది. దేవేందర్‌గౌడ్‌గారు ముఖ్యమంత్రిగారు వస్తారని ప్రామిస్ చేశారు. వారిని పిలిపించి చెబితే బాగుంటుంది.

శ్రీ ఎన్.ఎమ్‌డి. ఫరూక్: గౌరవసభ్యులు రాథోడ్, అక్బరుద్దీన్, సజ్జాద్, ముంతాజ్ అహ్మద్‌ఖాన్, ఇంద్రసేనారెడ్డి, శంకరరావు, నాగేందర్ మొదలగువారు తమతమ నియోజకవర్గాలలోని వాటర్ లీకేజస్ గురించి, పైప్‌లైన్స్ ఛేంజ్ చేయటం గురించి చాలావరకు మాట్లాడటం జరిగింది.

శ్రీ ఆర్. పాపారావు (సిరిసిల్ల) : హైదరాబాద్ తెలంగాణాలో భాగం. అధ్యక్షా,...........

(అంతరాయం)

CHAIRMAN: You have nothing to inform us. Nothing will go on record, please resume your seat.

శ్రీ ఎన్.ఎమ్‌డి. ఫరూక్: గౌరవసభ్యులు నాగేందర్‌గారు మాట్లాడుతూ బల్క్ ఫ్లో మీటర్స్‌గురించి అడిగారు. బల్క్ ఫ్లో మీటర్స్ 54 కొనాలని అనుకుంటున్నాము. తద్వారా ఏయే ప్రాంతాల్లో, ఏయే డివిజన్లలో నీరు ఎంత ఖర్చవుతుందనేది తెలుస్తుంది. ఎకౌంటబిలిటీ పెంచటానికి అవకాశం ఉంటుంది. 6,000 త్రీఫోర్త్ జీఛిజ్ఛిట బల్క్‌ఫ్లో మీటర్స్ పర్చేజ్ చేయటం జరుగుతుందని గౌరవసభ్యులకు తెలియచేస్తున్నాను. ప్రైవేటైజేషన్‌గురించి ముందుగానే చెప్పటం జరిగింది. ప్రభుత్వం ఎక్కడా కమిట్ కాలేదని చెప్పాను. ఎక్కడా ప్రైవేటైజ్ చేస్తామని చెప్పలేదు. ఇంద్రసేనారెడ్డిగారు కొన్ని విషయాలు చెప్పారు. తాము డబ్బు కట్టటానికి సిద్ధంగా ఉన్నామని, హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స్‌వారికి చెప్పాలని అన్నారు. రావలసిన వాటర్ రావటంలేదని చెప్పారు. ఏయే పరిసర ప్రాంతాల్లో వాటర్ రావటంలేదో ఆయా ప్రాంతాల్లోని పైప్‌లైన్స్‌ను బాగుచేపించే చర్యలు తీసుకుంటామని గౌరవసభ్యులకు తెలియచేస్తున్నాను. ఉప్పల్ పరిసర ప్రాంతాలగురించి ప్రస్తావించారు, వాటిపై కూడా చర్యలు తీసుకుంటాము.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి: మంత్రిగారు మేము చెప్పింది వినరు, ఏదో చెబుతారు.

ఛైర్మన్: మీకు కావలసిన విధంగా ఆయన చెప్పలేదు.

శ్రీ డి. నాగేందర్: మాకు కాదు, ప్రజలకు కావలసిన విధంగా చెప్పాలి.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి: ఛైర్‌ను నేను కోరేదేమంటే మేము ఏదైతే అడిగామో దానికి అవునని కాని, కాదని కాని చెప్పాలి. గవర్నమెంట్‌కు ఏదైనా ఇబ్బంది ఉండి ఉంటే ఆ ఇబ్బందిని చెప్పమనండి. అడిగింది ఒకటైతే సమాధానం ఇంకొకదానికి చెప్పొద్దు. మేము అనేది ఏమంటే హైదరాబాద్ సిటీలో డిపార్ట్‌మెంట్ పైప్‌లైన్స్ వేసింది, మొత్తం డిపార్ట్‌మెంట్ ఖర్చుపెడుతుంది. నెలవారీ ఛార్జీలు కూడా తక్కువ వసూలు చేస్తున్నది. మేము అక్కడ 100% పైప్‌లైన్స్‌కు డబ్బులు ఇస్తున్నాము. లేయింగ్ ఛార్జెస్ మాత్రమే కాకుండా వాటర్ ఛార్జెస్ కూడా ఎక్కువగా ఇవ్వటానికి సిద్ధంగా ఉన్నాము. అయినప్పటికీ పైప్‌లైన్స్ రావటంలేదు, కనక్షన్స్ ఇవ్వటంలేదు, వాటర్ రావటంలేదు. అటువంటి ఏరియాస్‌లో ఇస్తే మీకు ఇబ్బంది ఉండదు. యుటిలిటీ కూడా ఉంటుందని చెబుతున్నాను.

శ్రీ ఎన్.ఎమ్‌డి. ఫరూక్: నేను చెప్పింది అర్థంచేసుకోవాలి. ఎమ్.డి. గారిని పిలిపించి మాట్లాడతానని చెప్పటం జరిగింది.

శ్రీ డి. నాగేందర్: సర్, మేము కోరుకున్న విధంగా సమాధానం రాదని మీరు చెప్పారు. మాకు కాదు, జంట నగరాల ప్రజలకు సమాధానం కావాలి. ప్రజలకు మీరు జవాబుదారీలుగా ఉండాలని నేను తమరిద్వారా కోరుతున్నాను. ప్రజలకు వాటర్ కావాలి కాబట్టి ఆ వాటర్ తీసుకురావటానికి ఏయే మార్గాలను మీరు ఎన్నుకుంటున్నారు? ఏ మార్గం ద్వారా వాటర్‌ను మీరు తీసుకురాదలచారు? ఈ విషయంలో ప్రజలకు కేటగారికల్‌గా ఎస్యూరెన్స్ ఇవ్వమని కోరుతున్నాను. We are not expecting any answer from you. ప్రజలకు ఆన్సర్ చెప్పండి.

శ్రీ ఎన్.ఎమ్‌డి. ఫరూక్: హైదరాబాద్ నగరానికి, పరిసర ప్రాంతాలకు కృష్ణా వాటర్ తీసుకురావటానికి చిత్తశుద్ధితో తీసకున్న కార్యక్రమాన్ని చేయటం జరుగుతోంది. ముఖ్యమంత్రిగారు కూడా చెప్పటం జరిగింది. మూడు సంవత్సరాల కాలంలో హైదరాబాద్ నగరానికి, పరిసర ప్రాంతాల్లోని మునిసిపాలిటీలకు తప్పకుండా ఫస్ట్ ఫేజ్‌లో 48 ఎమ్.జి.డి.లు, సెకండ్ ఫేజ్‌లో 48 ఎమ్.జి.డి.ల వాటర్ తీసుకురావటం జరుగుతుంది. గౌరవసభ్యులు అక్బరుద్దీన్‌గారు చాలా విషయాలు చెప్పారు. చాంద్రాయణగుట్ట రిజర్వాయర్ విషయం ప్రస్తావించారు. కృష్ణావాటర్ వస్తే తప్పకుండా ఆ రిజర్వాయర్‌కు నీరు రావటం జరుగుతుంది. గౌరవసభ్యులు ఇదివరలో ఏవిధంగా మాకు వ్రాతపూర్వకంగా ఇచ్చారో అదేవిధంగా వారివారి నియోజకవర్గాలలో ఇబ్బందులగురించి వ్రాసి ఇస్తే వాటిని పరిష్కరించటం జరుగుతుంది. రిజర్వాయర్స్, వాటర్ పైప్‌లైన్స్, లీకేజస్, డిస్ట్రిబ్యూషన్‌ల విషయంలో చాలామంది గౌరవసభ్యులు వారివారి నియోజకవర్గాలలో ఎదుర్కొంటున్న సమస్యలు ప్రస్తావించారు. ముంతాజ్‌ఖాన్‌గారు, సజ్జాద్‌గారు కూడా చాలా విషయాలు ప్రస్తావించారు. డీటెయిల్డ్‌గా వ్రాసి ఇస్తే వాటిని పరిష్కరించటం జరుగుతుది. గతంలో వారి నియోజకవర్గంలలో రూ.50 లక్షలు ఇవ్వటం జరిగింది. ఎక్కడైనా లీకేజస్ ఉన్నాయని వ్రాతపూర్వకంగా ఇస్తే తప్పకుండా చర్య తీసుకుంటామని తెలియచేస్తున్నాను.

(అంతరాయం)

మ.1.10

డా.కె.లక్ష్మణ్ః అధ్యక్షా, ఈ 14 ఎమ్.జి.డి. వాటర్ సింగూరు రిజర్వాయర్ లెవెల్‌ను ఈ మూడు సంవత్సరాలు ఏవిధంగా కాంపెన్సేట్ చేస్తారో మంత్రి గారు స్పష్టంగా చెప్పలేదు.ఈ రోజు నా కాన్స్టిట్యుయన్సీలో మినిమమ్ ఎమ్.జి.డి. ఫాలో కావడం లేదనే దానికి ఏవిధంగా మెయింటైన్ చేస్తారో కూడా చెప్పలేదు. క్రిష్ణా వాటర్‌కు అవకాశం లేదు కాబట్టి మంత్రి గారు స్పష్టంగా జవాబు చెప్పాలని కోరుతున్నాను.

جناب اکبر الدین اویسی–واٹر ورکس کیلئے فی الحال دس کروڑ روپے جاری کردیں تاکہ آبرسانی کے مسائل حل ہوسکیں–جب کبھی بھی ایم ڈی واٹر ورکس کو پانی سپلائی کرنے کے تعلق سے پوچھتے ہیں تو ہمیشہ ہمیں یہ جواب دیا جاتا ہے کہ ہمارے پاس بجٹ نہیں ہیں اسلئے ٹینکرس کی تعداد میں بھی اضافہ نہیں کیا جاسکتا–منسٹر صاحب اس کو جواب دیں– میں پھر حکومت سے درخواست کرتا ہوں کہ ٹینکرس میں اضافہ کیا جائے پانی کے اوقات میں بھی اضافہ کیا جائے اور جہاں پر پانی سپلائی نہیں کیا جارہا ہے وہاں پر پانی سپلائی کرنے کے اسباب پیدا کریں–

---

There are four permanent and fourteen daily wage trained sample takers engaged in the laboratory at Asifnagar filter beds. Two wards are entrusted to each of these sample takers to monitor 23 wards in Hyderabad and 12 wards in Secunderabad every day and submit a report.

శ్రీ ఆర్.సాపారావుః అధ్యక్షా, హైదరాబాదు నగరానికి మంచినీటి సరఫరా గురించి నాకు అవకాశం ఇవ్వడం లేదు. నాకు అవకాశం ఇవ్వండి అధ్యక్షా,

(ఈ దశలో శ్రీ ఆర్.సాపారావు గారు గౌ.సభాపతి స్థానం వద్దకు వెళ్లి రి.)

అధ్యక్షా, హైదరాబాదు నగరాన్ని మెగాసిటీ అని, హైటెక్ సిటీ అని చాలా సుందరమైన నగరమని గొప్పలు చెప్పడం తప్ప ఇక్కడ నివసించే 60లక్షల జనాభాకు త్రాగునీటిని అందించడానికి ప్రభుత్వాలు పట్టించుకోకుండా ఇక్కడి ప్రజల చెవుల్లో పూలు పెడుతూ క్రిష్ణా నది నుండి అనీ ఒకసారి, గోదావరి నది నుండి అని ఒకసారి ఇలా చెప్పుకుంటూ కాలం వెళ్లదీస్తున్నారు తప్ప వాస్తవంగాఒక నర్దిష్టమైన ప్లాన్ చేసి మంచి నీరు అందించడానికి ఒక ఫారిన్ కన్సల్టెన్సీతో పంపింగ్ సిస్టం ద్వారా చక్కగా నల్లాలకు నీరు వచ్చే విధంగా ప్లాన్ చేస్తే బాగుంటుంది కాని క్రిష్ణా నది నుండి తెస్తాము గోదావరి నది నుండి తెస్తాము అన్నటువంటి కప్పదాటు వ్యవహారంతో ఇంతవరకు ఎలక్షన్లలో గెలవడం తప్ప ఈ మూడు సంవత్సరాలలో చేసింది ఏమీ లేదు. అసలు ఈ నగరానికి మంచినీరు తెచ్చే ఉద్దేశం ఈ ప్రభుత్వానికి లేదు. కాబట్టి వచ్చే కార్పోరేషన్ ఎన్నికలలో ఈ ప్రభుత్వానికి తెలంగాణా ప్రజలు తప్పకుండా బుద్ధి చెబుతారు. టి.ఆర్.ఎస్. ద్వారానే ఈ హైదరాబాదు మహా నగరానికి మంచినీరు వచ్చే అవకాశముంది తప్ప వేరేవాళ్ల వల్ల అది సాధ్యంకాదు

CHAIRMAN: Papa Rao garu...... please take your seat......

## (గౌ.సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

డా.పి.శంకర రావుః అధ్యక్షా, ముఖ్యమంత్రి గారు కూడా ఇక్కడున్నారు కాబట్టి ముఖ్యమంత్రి గారు దయచేసి వినాలని మనవి చేస్తున్నాను. ఈ సభలో నేను ఇంతకుముందే ఒక సజెషన్ ఇవ్వడం జరిగింది. హైదరాబాదు నగరంలో...... హౌస్ కన్‌స్ట్రక్షన్‌కు సంబంధించి ఒక లెజిస్లేషన్ తీసుకురావలసిన అవసరముంది అధ్యక్షా. ఏమంటే హౌస్ కన్‌స్ట్రక్షన్‌కు పర్మిషన్ ఇచ్చేటప్పుడు హైదరాబాదు నగరమే కాదు రాష్ట్రం యొక్క వివిధ ప్రాంతాలన్నిటిలోనూ ఇంటి నిర్మాణానికి పర్మిషన్ ఇచ్చేటప్పుడే ఇంటి నిర్మాణ స్థలంలోని 10 శాతం ఓపెన్ స్పేస్‌గా ఉంచడం అంతేకాకుండా పెర్కొలేషన్ ట్యాంక్స్ నిర్మించడం వల్ల ఆ ప్రాంతంలో నీరు రీఛార్జ్ కావడానికి అవకాశముంటుంది. అంతే కాకుండా కనీసం అరడజను చెట్లు కూడా పెంచేవిధంగా ఒక లెజిస్లేషన్ తీసుకువస్తే రాబోయే కాలంలో రీఛార్జ్‌కు అవకాశముంటుంది. కాబట్టి ఈ విషయంలో ముఖ్యమంత్రి గారు చర్య తీసుకోవాలని కోరుతున్నాను. ఇది పాటించిన వారికి ట్యాక్స్ రిలీఫ్ ఇచ్చే విషయం కూడా పరిశీలించాలని కోరుతున్నాను. అదేవిధంగా హైదరాబాదు నగరానికి మంచినీరు అందించే విషయంలో ఒక టైమ్ బౌండ్ ప్రోగ్రామ్ పెట్టుకొని ఎప్పటిలోగా ఆ పనిని పూర్తి చేస్తారో చెప్పాలని కూడా కోరుతున్నాను.

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడుః అధ్యక్షా, జంటనగరాలకు త్రాగునీటి సరఫరా గురించి ఇటీవలే ఆల్ పార్టీ మీటింగ్‌లో ఒక నిర్ణయం తీసుకోవడం జరిగింది. షార్ట్ టర్మ్ క్రింద సింగూరు నుండి, మంజీరా నుండి వచ్చే పైప్‌లైన్లన్నీ లీకేజీలన్నీ అరికట్టేవిధంగా రిపేర్ చేయగలిగితే కొంతవరకు ఉపయోగపడుతుంది. దీనివల్ల 14 ఎమ్.జి.డి. అదనంగా వచ్చే అవకాశముంది. అందువల్ల పైప్‌లైన్లన్నీ రిపేర్లు చేయడానికి, లీకేజీలు లేకుండా టైటెనింగ్ చేయడానికి వందా యాభై కోట్ల రూపాయలు ఖర్చవుతుంది. ఇది చేయగలిగితే నవంబర్ లేదా డిసెంబర్ నాటికి ఈ 14 ఎమ్.జి.డి.ల నీరు ప్రస్తుతం మనకు వస్తున్న నీటికి అదనంగా యాడ్ అయ్యే అవకాశముంది. ఆ విధంగా రావడానికి పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి. ఇప్పటికే 120 కోట్ల రూపాయలను హడ్కో నుండి టైయప్ చేశాం. స్టేట్ గవర్నమెంటు నుండిఏడున్నర కోట్ల రూపాయల ఫస్ట్ ఇన్స్టాల్‌మెంట్ కూడా రిలీజ్ చేయడం జరిగింది. టైమ్ బౌండ్ ప్రకారం పనులు జరుగుతున్నాయి.ఇకపోతే జంట నగరాలకు క్రిష్ణా నీటిని తీసుకురావడానికి మొదట రు.2600 కోట్లు ఖర్చవుతుంది అని వర్కవుట్ చేసుకున్నాం.ఫైనల్‌గా అక్కంపల్లి నుండి మాధవరెడ్డి కెనాల్ నుండి తేవాలని కూడా అనుకున్నాం . దానికి రు.680 కోట్లు 200 సంవత్సరం ప్రైసెస్ ప్రకారం అవుతుందనుకున్నాం.తరువాత ప్రస్తుత నీటి కొరతను అధిగమించడానికి గాను ట్రీట్‌మెంట్ మాత్రమే చేసి 90 ఎమ్.జి.డి. తేవాలని ట్రీట్‌మెంట్ పంపింగ్ మాత్రం 45

ఎమ్.జి.డి. ఫస్ట్ ఫేజ్ క్రింద చేసుకుంటూ సెకండ్ ఫేజ్ క్రిందమళ్లీ అదనంగా మిగతా 45 ఎమ్.జి.డి. తీసుకుంటాము. డిటెయిల్స్ అన్నీ ఆవిధంగా వర్కవుట్ చేయడం జరిగింది. వీలైనంత త్వరలో ఫైనలైజ్ చేస్తాం .ఈ విషయంలో మేము చాలా క్లియర్‌గా ఉన్నాం.150 కోట్ల రూపాయలు టైయప్ చేశాము. ఎవరికీ ఏ విధమైన అనుమానం ఉండనవసరం లేదు.ఇక డబ్బు మొబిలైజ్ చేసుకోవాలి. ఏవిధంగా డబ్బు మొబిలైజ్ చేయాలో కూడా స్పష్టమైన ఆదేశాలిచ్చాం. ఆల్ పార్టీ మీటింగ్‌లో అపొజిషన్ లీడర్స్ అంతా ఒప్పుకున్నారు. వారు టోటల్‌గా కన్విన్స్ అయ్యారు. కాని ఇప్పుడు పబ్లిక్ కన్జంప్షన్ గురించి మాట్లాడుతున్నారు. ఇందులో ఎవరికీ ఏ అనుమానాలు అవసరం లేదు. హైదరాబాదుకు డ్రింకింగ్ వాటర్ గురించి అన్నీ ఫైనలైజ్ అయ్యాయి. పనులు కూడా ముమ్మరంగా టైమ్‌బౌండ్ ప్రకారం చేయించడం జరుగుతుంది. ఇక హైదరాబాదుకు డ్రింకింగ్ వాటర్ రావాలంటే క్రిష్ణా వాటర్ వస్తే తప్ప వేరే మార్గం లేదు. ఇందులో కన్‌ఫ్యూజన్ ఏమీ లేదు. మీరు కన్‌ఫ్యూజ్ కాకండి. దీనిని కూడా మీరు రాజకీయం చేయకండి. ఇందులో రాజకీయాలకు ఏ మాత్రం తావు లేదు. ఏ విధమైనటువంటి అనుమానాలు పెట్టుకోకుండా ఎవరూ రాజకీయాలు చేయకండి. హైదరాబాదు నగరానికి డ్రింకింగ్ వాటర్ సప్లై గురించిఅన్నీ వర్కవుట్ చేశాం. ఒక్క ఫైనాన్షియల్ టైయప్ తప్ప అన్నీ క్లియర్‌గా ఉన్నాం.ఫైనాన్షియల్ టైయప్ కూడా తొందరలో చేసి ఇమ్మీడియట్‌గా టైంబౌండ్ ప్రోగ్రామ్ ప్రకారం పనులు పూర్తి చేయడం జరుగుతుంది. ఇందులో ఎటువంటి అనుమానాలకు గాని, రాజకీయాలకు గాని తావివ్వకండి.

మ 1.20

శ్రీ డి. నాగేందర్: మేడమ్ స్పీకర్ , ఇంత ప్రధానమైన సమస్యను దృష్టిలో వుంచుకుని ముఖ్యమంత్రిగారు హౌసుకు వచ్చినందుకు ముందుగా వారికి నా ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. ఇది ఇంపార్టెంట్ ఇష్యూ. Everybody is aware of it. ముఖ్యమంత్రిగారు ఏమన్నారంటే, ఫండ్స్ తీసుకరావలసిన అవసరం వుందని అన్నారు. ఈ ఫండ్స్ ఎప్పటిలోగా తీసుకవస్తారనే విషయం స్పష్టంగా చెప్పవలసిన అవసరం వుంది అదేవిధంగా పైప్‌లైన్ల లీకేజీలను అరెస్ట్ చేయడం వల్ల 14 ఎంజిడి వాటర్ వస్తుందని చెప్పారు. This is also one of the important aspects of the problem. దీనికి సంబంధించి ఇమ్మీడియేట్‌గా చర్యలు తీసుకోండి. ఫైనల్‌గా కోరేదేమంటే ఈ వాటర్ బోర్డును ప్రైవేటైజ్ చేస్తామని ప్రభుత్వం యోచిస్తున్న విషయం పట్ల హైదరాబాదు సిటీ ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. దయచేసి ముఖ్యమంత్రిగారు ఈ విషయంలో కేటగారికల్‌గా ఒక ఎస్యూరెన్స్ ఇవ్వాలి. ఇంతకు ముందు ఈ వాటర్ సప్లైకు సంబందించి ముఖ్యమంత్రిగారి ఛేంబర్‌లో జరిగిన సమావేశంలో మేము వారు చెప్పిన విషయాలను ఒప్పుకున్నాం, వాస్తవమే. ఆరోజు ఫ్రూట్‌ఫుల్‌గా డిస్‌కషన్ జరిగింది కాబట్టి ఒప్పుకున్నాం, అదే విధంగా హైదరాబాదు నగర ప్రజలకు ఫ్రూట్‌ఫుల్‌గా ఆన్సర్ చేయండి, ఇప్పుడు కూడా ఒప్పుకుంటాం . హైదరాబాదు సిటీకి యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకుని కృష్ణా నది నీటిని తరలించాలని మా కాంగ్రెస్ పార్టీ తరపున కోరుతున్నాం .

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి: అధ్యక్షా, డ్రింకింగ్ వాటర్ త్వరగా రావడానికి పెద్ద ప్రాజెక్టును రెడ్యూస్ చేశామని,దానికి రూ.680కోట్ల కావాలని ముఖ్యమంత్రిగారు చెప్పారు. లీకేజీలను అరెస్ట్ చేయడం వల్ల 14ఎంజిడి ల నీరు వస్తుందని చెప్పారు. అల్టిమేట్‌గా 90 ఎంజిడిల నీరు సిటీకి రావాలి. సింగిల్ పైప్‌లైనుతో 45 ఎంజిడి సిటీకి రావాలి. మూడేళ్లలో 45 ఎంజిడి సిటీ కి రావడానికి యాక్షన్ ప్లాన్ తయారు చేస్తామని అంటున్నారు. ఈ మూడేళ్లకు సంబంధించి ఈ సంవత్సరం ఇమ్మీడియేట్‌గా పనులు మొదలు పెట్టడం కోసం మేము ఇంత డబ్బులు కేటాయిస్తున్నాం, ఈ ఈ స్టేజెస్‌లో ఈ విధంగా వర్క్ ప్రోగ్రెస్ చేస్తాం, నెక్స్ట్ బడ్జెట్ సెషన్ లోపల ఇంత ప్రోగ్రెస్ చేస్తాం, ఇంత డబ్బు ఖర్చు చేస్తాం అని చెబితే మనం ప్రజలను నమ్మించగలుగుతాం, ప్రజలకు విశ్వాసం కలుగుతుంది. ఈ విషయం గురించి బడ్జెట్ సెషన్ సమయంలో మాట్లాడాము. అప్పుడు ముఖ్యమంత్రిగారు చెప్పారు, ఇప్పటికే ఆరు మాసాలు అయిపోయింది. ఈ ఆరు మాసాల కాలంలో నాకు తెలిసినంత వరకు దీనికి సంబంధించి ఎటువంటి ప్రోగ్రెస్ లేదు. దేవేందర్ గౌడ్ గారు సింగూరు ప్రాజెక్టుకు సంబంధించిన రూ. 140 కోట్ల గురించి మాట్లాడుతున్నారు. అన్నీ తెలిసి ఆవిధంగా మాట్లాడితే ఎలా సార్? రూ.680కోట్లు కృష్ణా నుంచి నీళ్లు తేవడానికి

సంబంధించినది. ఆల్‌రెడీ మాధవ రెడ్డి కెనాల్‌లో పంపింగ్ సిస్టం స్టార్ట్ అయింది కాబట్టి ఒక ఫేజు తగ్గింది. ఖచ్చితంగా ఇంత డబ్బు కేటాస్తున్నాం, ఇమ్మీడియేట్ పనులు ప్రారంభం అవుతాయి, నెక్స్ట్ బడ్జెట్ లోపల ఇంత ఖర్చు పెట్టబోతున్నాం అని ముఖ్యమంత్రిగారు చెబితే ప్రజల్లో విశ్వాసం కలుగుతుంది. ముఖ్యమంత్రిగారు కట్ షార్ట్ పెట్టుకుంటారు, ఏఏ రోజుల్లో ఏఏ పనులు చేయాలి, మూడేళ్ల ప్రోగ్రెస్‌లో ఏ పనులు కావాలనే సమాచారం ముఖ్యమంత్రిగారి వద్ద వుంటుంది కాబట్టి, ఈరోజు ప్రజలలో విశ్వాసం కలిగించడానికి కొంత డబ్బు కమిట్ చేస్తే బాగుంటుందని కోరుతున్నాను.

SRI ASADUDDIN OWAISI: Madam Speaker, with regard to supply of drinking water to Hyderabad twin-cities, what I would like to know from the Hon'ble Chief Minister is that even after getting this 14 MGD from Singur reservoir by November, 2001, still there would be shortage of 90MGD and by the time Krishna water project is completed within next three years i.e. by 2006, we require at least additional 120 MGD. During the course of the last meeting held by the Hon'ble Chief Minister with all the political parties in the State, we were told that this project would cost about Rs. 680 crores and now he is telling that it would cost Rs. 875 crores. Let the government, in this regard, come out openly with all the relevant facts as to what would be the actual cost and how would they mobilise the financial resources and when would they complete this project? Further, what I would like to know from the Hon'ble Chief Minister is that whether the government incorporates this project in its state plan on the lines of Janma Bhoomi for which they had ear-marked Rs. 120 crores in the state plan. Will the Chief Minister kind enough once again to allocate the water tankers which were given during summer. There is severe scarcity of drinking water in so many areas of Hyderabad City. Will the Chief Minister immediately releases Rs. 5.00 crores to tide-over the water crisis in Hyderabad City? The people of Hyderabad are getting water only for fifteen minutes to half an hour at 2.00 p.m. on every alternate day. Only two utensils of water they are getting. Are you going to increase the water tariff? If so, at what rate? People are already over burdened with abnormal electricity tariff. I request the Hon'ble Chief Minister to kindly clarify all the points raised by me.

శ్రీ నోముల నర్సింహయ్యః అధ్యక్షా, ప్లాన్ టై అప్ చేశామని ముఖ్యమంత్రిగారు చెప్పారు. ఈ Urban thirst water supply agumentation and pricing policy ప్రకారంగా ఈ వాటర్ సప్లై బోర్డును 18 మాసాలలో ప్రైవేటైజ్ చేయబోతున్నారని అంటున్నారు, ఇది నిజమా? కాదా? ఎందుకంటే వాటర్ స్కేర్‌సిటీ నివారణ కోసం ఇది ఒక్కటే పరిష్కార మార్గమని ప్రభుత్వం భావిస్తోంది. ఈ రెండు విషయాలను ముఖ్యమంత్రిగారు కేటగారికల్‌గా చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడుః అధ్యక్షా, మీటింగులో కూర్చుని ఈ విషయం గురించి అందరితో స్పష్టంగా డిస్కస్ చేశాం . ఒర్జినల్ ప్రాజెక్టు ప్రకారం అయితే రూ.46.50పైసలు పర్ కిలో లీటర్ అవుతుంది. రివైజ్డ్ ప్రాజెక్టు ప్రకారం అయితే రూ. 24లు పర్ కిలో లీటర్ అవుతుంది. దీని టోటల్ కాస్ట్ రూ.680కోట్లు అవుతుంది, అది కూడా 2000 ఇయర్ ప్రైస్ ప్రకారం . మిగతా ఎక్స్‌పెండిచర్ తీసుకుంటే రూ.840 – 875కోట్లు దగ్గర దగ్గర అయ్యే అవకాశం వుంది. పని ఒకసారి చూస్తే, హడ్కో లోను తీసుకుని, గవర్నమెంటు డబ్బులు ఇచ్చి, రూ.150కోట్లు ఖర్చు చేసి, సింగూరు నుంచి వస్తున్న దాన్ని స్ట్రీమ్‌లైన్ చేయడం, లీకేజీలను అరెస్ట్‌చేయడం వల్ల 14ఎంజిడి ను నవంబర్‌నాటికల్లా ఎట్టి పరిస్థితుల్లోనూ తేవాలని టైమ్‌బౌండ్ పెట్టుకుని దాని ప్రకారం ముందుకు పోతున్నాం . రూ.875కోట్లు ఖర్చు చేసి మూడేళ్లలో హైదరాబాదుకు కృష్ణా వాటర్ తేవాలని అవుటర్ లిమిట్ పెట్టుకున్నాం, దాని ప్రకారం ముందుకు పోతున్నాం . వీలైతే ఇంకా ముందు తేవడానికి ప్రయత్నం చేస్తున్నాం . అవుటర్ లిమిట్ మూడేళ్లు పెట్టుకున్నాం . ఇప్పుడే ఓవైసీగారు చెప్పినట్లు ఇంతకుముందు హైదరాబాదు సిటీ లో డ్రింకింగ్ వాటర్‌కు డబ్బులు ఇచ్చాం . ఇంకా ప్రాబ్లమ్స్ వస్తున్నాయంటున్నారు కాబట్టి మరో రూ.5కోట్లు ఖర్చు చేస్తామని తెలియజేసుకుంటున్నాను.

ఇంద్రసేనారెడ్డి గారు మాట్లాడుతూ, టోటల్ ఎంత పెడతారో ఇప్పుడు చెప్పండని అన్నారు. ఒక ప్రక్క డ్రౌట్, మరొక ప్రక్క ఇది, ఎంత ఖర్చు చేస్తారో చెప్పమంటే, రెవన్యూ రిసీట్స్ తెలుసుకోకుండా చెప్పడం కరెక్టు కాదు. ఈ సంవత్సరమే వీలైనంత

త్వరగా పనులు ప్రారంభం చేస్తున్నాం . ఏవిధంగా పూర్తి చేయాలనే విషయంపై డిపార్టుమెంట్ వాళ్లతో మాట్లాడతాను . టెండర్స్ పిలిచి పనులు ప్రారంభించమని చెబుతున్నాం .. ఏవిధంగా రిసోర్సెస్ మొబలైజ్ చేయాలో, హడ్కో నుంచి తీసుకోవాలా, బాండ్స్ రెయిజ్ చేయాలా? డిపార్టుమెంటు ఎంత ఇవ్వాలనే విషయాలను వర్కవుట్ చేసి వీలైనంత త్వరగా నిర్ణయం తీసుకోవడమే కాకుండా టోటల్ ఫైనాన్సెస్‌ను టై అప్ చేసుకుని ముందుకు పోతున్నామని తెలియజేసుకుంటున్నాను. ఇక్కడికిక్కడ ఎనౌన్స్ చేయడం కరెక్ట్ కాదు. మనం ఇంప్లిమెంట్ చేస్తామనే సిన్సియారిటీ వుండాలే కాని ఏదో అయిదు, పది కోట్లు ఇస్తామని కాదు. రూ.875కోట్లు తొందరగా టై అప్ చేసి టెండర్లు పిలవమని చెబుతున్నాను. వర్క్స్ స్టార్ట్ చేస్తున్నామని తెలియజేసుకుంటున్నాను.

శ్రీ జె.సి. దివాకర్ రెడ్డి: అధ్యక్షా, మూడేళ్లలో సిటీకి కృష్ణా వాటర్ తీసుకువస్తామనే మాట ముఖ్యమంత్రిగారు చెబుతున్నారు. అయితే దాన్ని ఏరకంగా చేస్తారు, ఈ రూ.740కోట్లా లేక రూ.875కోట్లు ఏ రకంగా తెస్తారు, ఎవరి దగ్గర నుంచి వస్తుంది, ఏరకంగా వస్తుంది అనే మాట చెప్పకుండా మేము టెండర్లు పిలుస్తామని అని చెప్పి ప్రజలను మభ్య పెడుతున్నారు. అంతే గాకుండా ఈ వాటర్ బోర్డును ప్రైవేటైజ్ చేస్తున్నారా? లేదా ? అనే విషయం చెప్పాలని చాలా స్పష్టంగా మా సభ్యులు అడిగారు. ప్రైవేటైజ్ చేస్తే ప్రజల మీద చాలా భారం పడుతుందనే విషయం మనకు తెలియంది కాదు. దాని మీద ముఖ్యమంత్రిగారు స్పష్టమైన సమాధానం ఇవ్వలేదు. ప్రజలను మభ్యపెట్టడానికి, మోసం చేయడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. ఈ విషయంలో ప్రభుత్వానికి సిన్సియారిటీ లేదని మేము భావిస్తూ, మూడేళ్లలో ఏవిధంగా కంప్లీట్ చేస్తారు, ఎక్కడి నుంచి డబ్బులు తెస్తారు, బోర్డును ప్రైవేటైజ్ చేస్తున్నారా లేదా అనే విషయాలకు సంబంధించి ముఖ్యమంత్రిగారు స్పష్టమైన సమాధానం ఇవ్వనందుకు కాంగ్రెస్ పార్టీ తరపున నిరసన వ్యక్తం చేస్తూ ఈ సభ నుంచి వాకౌట్ చేస్తున్నాం .

(కాంగ్రెస్ పార్టీకి చెందిన సభ్యులు సభ నుంచి వాకౌట్ చేశారు.)

మ. 1.30

SRI ASADUDDIN OWAISI: Madam Speaker, the drinking water problem in Hyderabad has acquired an enormous proportion. I will only thank the Government when they finish all these projects because so many projects have been announced. Madam Speaker, people are getting drinking water for ten to fifteen minutes at 2.00 a.m. We do not know as to when they would bring Krishna Water to the twin cities. As of now, there is severity of this problem. As the Government is not responding to the occasion, our party is staging a walk out.

( Members belonging to MIM party staged a walk out.)

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా , ఆరు మాసాల క్రితం ఫ్లోర్ లీడర్స్‌తో మాట్లాడింది నిజమే. ఫిఫ్టీ పర్సెంట్ ఆఫ్ వాటర్ లీకేజ్ ఎంత మాత్రం కంట్రోల్ చేయగలిగిందో చూస్తే దీనిలో ఏమి లేదు. ప్రత్యేకించి హైదరాబాదు జంటనగరాల డ్రింకింగ్ వాటర్ విషయంలో, కృష్ణా పైప్‌లైన్ తేవడంలో కాని సప్లై చేయడంలో కాని ఎండమావులను చూపించి పట్టిస్తామని ముఖ్యమంత్రిగారు అంటున్నారు. ఈ రకంగా చేయడం వల్ల హైదరాబాదు ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీనికి నిరసనగా మేము వాకౌట్ చేస్తున్నాము.

(సిపిఐ(ఎమ్) సభ్యులు సభ నుండి వాకౌట్ చేశారు.)

శ్రీ గుమ్మడి నర్సయ్య (ఎల్లందు) : అధ్యక్షా, హైదరాబాదు మంచినీటి సమస్య చాలా జటిలమైనది. ఈ సమస్యకు ముఖ్యమంత్రిగారు ఇచ్చిన సమాధానం లోపభూయిష్టంగా ఉంది. కాబట్టి దీనికి నిరసనగా వాకౌట్ చేస్తున్నాను.

(సభ్యులు శ్రీ గుమ్మడి నర్సయ్య సభ నుండి వాకౌట్ చేశారు.)

శ్రీ ఎన్.ఇంద్రసేనారెడ్డి: అధ్యక్షా, మనం ఈ హైదరాబాదు సిటీ వాటర్ సప్లై గురించి చాలాసార్లు మాట్లాడాము. చాలా సజెషన్సు ఇచ్చాము. ఆల్ పార్టీ మీటింగ్‌లో చాలా సజెషన్సు వచ్చాయి. వాటిని ఇంప్లిమెంట్ చేస్తే బోర్డు ఇంప్రూవ్ అవుతుంది. వాటిని నోట్ చేసుకొని, ఎందుకు ఇంప్లిమెంట్ చేయలేదు. వాటిని ఇంప్లిమెంట్ చేసినట్లయితే చాలా రైట్ ట్రాక్‌లో పడతాయని ముఖ్యమంత్రిగారికి మనవి చేస్తున్నాను. ఇది చాలాసార్లు డిస్కస్ చేశాము. రాబోయే ఎలక్షన్లలో ఈ విషయం రాబోతుంది. టెండర్సు అంటున్నారు. ఈ కార్యక్రమం డేట్స్ చెప్పడానికి ఇబ్బంది అయితే కనీసం ఆచరణలో చూపిస్తారని ఆశిస్తున్నాము.

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు: నేను చాలా స్పష్టంగా చెప్పాను. ఇక్కడ రాజకీయం కోసం వాకౌట్ చేస్తున్నారు, తప్ప ఇంకొకటి కాదు. నేను చాలా విచారం వ్యక్తం చేస్తున్నాను. ఎందుకంటే సిటీ ఎమ్ఎల్ఎలను పిలిచి, వారితో మాట్లాడి రు.150కోట్లు ఖర్చు పెట్టి 14ఎమ్‌జిడి సింగూరు పైప్‌లైన్ లీకేజెస్‌ను అన్నీ చేశాము. అది నవంబర్‌కు ఇస్తున్నాము. మీరు ఊహించలేని విధంగా రు.10కోట్లు ఇచ్చాము. ఇప్పుడు రు.5కోట్లు ఇచ్చాము. 14ఎమ్‌జిడి నవంబర్ నాటికి రావాలని చెప్పి స్పష్టంగా ఆదేశాలు ఇచ్చి ఆ కార్యక్రమం చేశాము. అది చేస్తూనే కృష్ణా నది విషయంలో అనుమానాలు లేకుండా చేశాము. అది రు.2600కోట్లు ఉండేది. దానిని రు.680కోట్లకు తగ్గించాము. అన్ని ఖర్చులు కలిపితే రు.875కోట్లు అవుతుందని వాటిని ఏ విధంగా ఖర్చు పెట్టాలో, ఆ విధంగా ఖర్చు పెట్టి, ఇమ్మీడియట్‌గా టెండర్సు పిలిపించి, ఫైనాన్స్ టై అప్ చేసి, ఏ విధంగా చేయాలో వారితో కూర్చుని మొత్తం టై అప్ చేయమని చెప్పాను. త్వరలో ఆ వర్క్ కూడా జరుగుతుంది. త్వరలో నిర్ణయం తీసుకుంటాము. అంతేకాకుండా నిర్దిష్టమైన టైమ్ బౌండ్ ప్రోగ్రామ్ పెట్టుకొని నీళ్లు తెప్పిస్తామంటే, రాజకీయం చేస్తూ , కావాలని రాజకీయ లబ్ధి కోసం నీళ్లు వాకౌట్ చేస్తున్నారు తప్ప ఇంకొకటి కాదు. హైదరాబాదుకు మంచినీళ్లు కావాలనే ఉద్దేశ్యం ఉన్న వాళ్లు ఈ రోజు నన్ను అభినందించాలి. హైదరాబాదుకు తప్పకుండా వాటర్ వస్తుంది. వాకౌట్ చేయడం వల్ల మాత్రం కాదు. ఇది తెలుగుదేశం పార్టీ కమిట్‌మెంట్ వల్ల తప్పకుండా నీళ్లు తెచ్చి తీరుతాము. ఆ విధంగా చేసి నిరూపించుకుంటామని తెలియచేస్తుకుంటున్నాను.

MADAM SPEAKER: Now the House is adjourned to meet again at 8.30 a.m. tomorrow.

(Then the House adjourned at 1.35 p.m. to meet again at 8.30 a.m. on Wednesday, the 19th September, 2001.)

----